
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ



SINCE: 1984
చైతన్య కాలేజ్
Cell: 93908 22625
ONE SITTING (For Discontinued)
B.Tech, M.Tech, Diploma
M.B.A, M.C.A, M.Sc, M.A.
B.A, B.Com, B.Sc, B.B.A,
U.G.C. Recog. Universities
10th & Inter TOSS / APOSS / NIOS

డైరెక్టర్: బి.వి. త్రినాథ్ M.A, M.Ed, M.Phil, L.L.B



| విజయవాడ | సంపుటి : 25 | సంచిక : 110 | ది. 31-7-2026 | శుక్రవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 25 | Issue No : 110 | Date : 31-7-2026 | Friday | Pages : 8 | Rs.1/- |


# నాణ్యమైన విద్యను అందించే దీక్షబూనండి

- మండలం యూనిట్‌గా ప్రణాళికలు పంపండి..
- ప్రతి పిల్లవాడు ప్రభుత్వ పాఠశాలలో చేరేలా పని చేయాలి
- మీ పర్యటన అనుభవాలు విద్యార్థులకు మేలు చేయాలి
- విదేశీ విద్యకు ఏటా 10-15 మంది ఉపాధ్యాయుల ఎంపిక
- సమాజ మార్పునకే విద్యా శాఖ బాధ్యతలు
- ఉపాధ్యాయులతో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి




**హైదరాబాద్,జూలై 30 (వార్తాప్రభ) :** నాణ్యమైన విద్య రాష్ట్రానికి పునాది అయితే, నైపుణ్యాలు అంతస్తుల్లాంటివని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. రానున్న ఐదేళ్ల ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందిస్తామనే దీక్షను ఉపాధ్యాయులు తీసుకోవాలని సూచించారు. టీచర్ ఇంటర్నేషనల్ ఎక్స్‌పోజర్ విజిట్ అండ్ ఎడ్యుకేషనల్ ఎక్స్ఛేంజ్" కార్యక్రమంలో భాగంగా ఫిన్లాండ్, జర్మనీ దేశాల్లో పర్యటించి వచ్చిన ఉపాధ్యాయులు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డితో ఎంసీహెచ్ ఆర్డీలో గురువారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ఒక్కో విద్యార్థిపై సగటున రూ.1.08 లక్షలు వ్యయం చేస్తున్నామని, దానిని వారి అభివృద్ధికి పెట్టే పెట్టుబడిలా చూడాలన్నారు. అంత మొత్తం ఖర్చు చేస్తున్నా విద్యార్థులు ప్రైవేటు పాఠశాలలకు ఎందుకు వెళుతున్నారో ఆలోచించాలన్నారు. తెలంగాణలో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో కూడిన విద్యా వ్యవస్థ ఉండాలనే లక్ష్యంతోనే ఉపాధ్యాయులను విదేశీ పర్యటనలకు పంపుతున్నామని తెలిపారు. ఆయా దేశాల్లో పర్యటించి వచ్చిన ఉపాధ్యాయులు అక్కడి అనుభవాలను ఇక్కడ ఆచరణలో తీసుకురావాలని సూచించారు. వివిధ దేశాల పర్యటనతో ప్రపంచం ఎటు వెళుతుందో తెలుస్తుందని.. పర్యటనతో తెలుసుకున్న అంశాలను ఇక్కడ విద్యార్థులకు బోధించి వారిని ప్రపంచంతో పోటీ పడేలా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఆస్తులు లేకపోవడం వెనుకబాటుతనం కాదని, విద్య లేకపోవడమే వెనుకబాటుతనమని తాము నిర్వహించిన సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, కుల సర్వే తేల్చిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఎకరాల కొద్ది భూమి, ఇతర ఆస్తులు ఉన్నా సమాజం ఎటు వెళుతుందో తెలియక వెనుకబడి పోతున్నారని, ఏ ఆస్తులు లేకపోయినా చదువుకొని ఉద్యోగాలు సాధించిన వారు ప్రపంచంతో పోటీ పడుతున్నారని తెలిపారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతోనే బ్రేక్‌ఫాస్ట్ స్కీంకు రూపకల్పన చేశామన్నారు. తాము అధికారంలోకి వచ్చాక హాస్టల్ విద్యార్థులకు డైట్ ఛార్జీలు, కాస్మోటిక్ ఛార్జీలు పెంచామన్నారు. 55 రోజుల్లోనే 11 వేల ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టామని, ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లు ఇచ్చామని సీఎం గుర్తు చేశారు. ఐఏఎస్‌లు, ఐపీఎస్‌ల మాదిరే ప్రతి ఏటా 10 నుంచి 15 మంది ఉపాధ్యాయులను విదేశీ విద్యకు పంపిస్తామని సీఎం తెలిపారు. అక్కడ నేర్చుకున్న జ్ఞానాన్ని ఇక్కడ విద్యార్థులకు పంచాలని సూచించారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తాను పాటుపడతానని, ఉపాధ్యాయ సంఘాలు విద్యార్థుల సమస్యలపై తనతో కొట్లాడాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ఉపాధ్యాయులు ఏ మండలానికి ఆ మండలం యూనిట్‌గా తీసుకొని, వచ్చే విద్యా సంవత్సరానికి అవసరమైన ప్రణాళిక రూపొందించాలని సీఎం సూచించారు. ఆ మండలంలోని పాఠశాలల్లో ఏ వసతులు కావాలి, ఎంత మంది ఉపాధ్యాయులు కావాలి, మెరుగైన విద్యా బోధనకు తీసుకోవాల్సిన చర్యలు ఏమిటి? ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలు చేరేందుకు ఏం అవసరమనే అంశాలు ఆ ప్రణాళికలో ఉండాలని సూచించారు. డిసెంబరు నెలాఖరుకు ఆ ప్రణాళిక తమకు అందజేస్తే దానికి అనుగుణంగా తాము కార్యాచరణ రూపొందిస్తామని వెల్లడించారు. ఇందుకు సంబంధించి ప్రత్యేక వెబ్‌సైట్ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఆయా మండలాల నుంచి వచ్చే సూచనలు, సలహాలను ఆ వెబ్‌సైట్‌లో పొందుపర్చాలని సీఎం సూచించారు. వచ్చే అయిదేళ్ల వరకు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రతి ఉపాధ్యాయుడు దీక్షబూనాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

# ఇప్పుడు గ్లోబల్ ఇన్వెస్టర్ల ఎంపిక ఆంధ్రప్రదేశ్

- గత ప్రభుత్వ చర్యలతో పెట్టుబడిదారుల విశ్వాసం కోల్పోయింది
- త్వరలో ఆంధ్రప్రదేశ్ నుంచి విదేశాలకు క్లీన్ ఎనర్జీ ఎగుమతులు
- పరిశ్రమలు తేవడం మా బాధ్యత -- కష్టపడటం యువత బాధ్యత
- టాటా రెన్యువబుల్ ఎనర్జీ శంకుస్థాపన సభలో మంత్రి నారా లోకేష్




**పత్తికొండ,జూలై 30 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు గ్లోబల్ ఇన్వెస్టర్ల తొలి ఎంపిక అయ్యిందని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. బ్రూక్‌ఫీల్డ్, బ్లాక్‌స్టోన్, బ్లాక్‌రాక్, జూబు, TPG వంటి గ్లోబల్ ప్రైవేట్ ఈక్విటీ ఫండ్‌లు ఏపీలో పెట్టుబడులు పెడుతున్నాయని, టాటా పవర్, సుజ్లాన్, రెన్యూ, ప్రీమియర్ ఎనర్జీస్, ఆజాదీజు, వారీ వంటి ప్రముఖ భారతీయ కంపెనీలు ఇక్కడ విస్తరిస్తున్నాయని లోకేష్ వెల్లడించారు. పత్తికొండ సమీపంలోని హోసూరులో టాటా పవర్ రెన్యూవబుల్ ఎనర్జీ లిమిటెడ్ (TPREL) ఆధ్వర్యంలో రూ.5,350కోట్లతో అనంతపురం, కర్నూలు జిల్లాల్లో ఏర్పాటుచేయబోయే 800 మెగావాట్ల క్లీన్ ఎనర్జీ ప్రాజెక్టులకు గురువారం మంత్రి లోకేష్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో లోకేష్ మాట్లాడుతూ... గత ఏడాదితో పోలిస్తే, ఈ ఒక్క సంవత్సరంలోనే ఆంధ్రప్రదేశ్‌లో పునరుత్పాదక ఇంధన సామర్థ్యం 400% పెరిగిందని, ఇది రాష్ట్ర విశ్వసనీయతను పునరుద్ధరించడం వల్లే సాధ్యమైందన్నారు.

**పెట్టుబడిదారుల్లో నమ్మకం పెంపొందించాం..** రాష్ట్రంలో 2024 జూన్ లో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు, పునరుత్పాదక ఇంధన రంగం పూర్తిగా అస్తవ్యస్తంగా ఉండేది. అంతకుముందు ఐదేళ్లలో కనీసం ఒక్క మెగావాట్ సామర్థ్యం గల ప్రధాన రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్టు కూడా ప్రారంభించలేదు. విద్యుత్ కొనుగోలు ఒప్పందాలను ఏకపక్షంగా రద్దు చేశారు. పెట్టుబడిదారుల్లో విశ్వాసం దెబ్బతింది. ప్రపంచంలోని అనేక అతిపెద్ద ఇన్ఫ్రా, క్లైమెట్ ఫండ్స్ ఆంధ్రప్రదేశ్‌ను బ్లాక్‌లిస్ట్‌లో చేర్చాయి. ఒకసారి దెబ్బతిన్న విశ్వాసాన్ని పునరుద్ధరించడం రాత్రికి రాత్రే సాధ్యంకాదు. పెట్టుబడిదారుల్లో మళ్లీ నమ్మకాన్ని పెంపొందిస్తూ వచ్చాం.

**ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీతో తొలిఅడుగు..** ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ - 2024ను ప్రవేశపెట్టి విస్తృతమైన విజన్‌తో 160 గిగావాట్ల (GW) క్లీన్ ఎనర్జీ సామర్థ్యాన్ని సాధించాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నాం. సోలార్ మాడ్యూల్స్, సెల్స్ నుండి బ్యాటరీలు, గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా, ట్రాన్స్ మిషన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్, పోర్ట్స్, స్టోరేజీ సిస్టమ్స్... ప్రపంచ స్థాయి తయారీ వరకు - మొత్తం క్లీన్ ఎనర్జీ సప్లయ్ చైన్ ను ఆంధ్రప్రదేశ్ లో నిర్మించాలని అనుకున్నాం. ఆంధ్రప్రదేశ్ స్వచ్ఛ ఇంధనాన్ని వినియోగించుకోవడమే కాకుండా, క్లీన్ ఎనర్జీ టెక్నాలజీలకు గ్లోబల్ ప్రొడ్యూసర్ గా మారాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం.

**టాటా రెన్యువబుల్ ప్రాజెక్ట్.. మా విజన్ కు నిదర్శనం..** టాటా రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్ట్ ?5,750 కోట్ల పెట్టుబడితో, పత్తికొండలో 400 మెగావాట్ల సౌర విద్యుత్‌ను, అనంతపురం జిల్లా కనేకల్లులో 400 మెగావాట్ల పవన విద్యుత్‌తో కలిపి, 800 మెగావాట్ల హైబ్రిడ్ రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్టుగా అవతరించబోతోంది. ఈ ఒక్క ప్రాజెక్ట్ నిర్మాణ సమయంలో దాదాపు 4,000 ఉద్యోగాలను కల్పిస్తుంది. 3,400 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో గల ఈ ప్రాజెక్టు ద్వారా 1,100 పైగా రైతు కుటుంబాలకు దాదాపు మూడు దశాబ్దాల పాటు స్థిరమైన కౌలు ఆదాయాన్ని అందిస్తుంది. ఈ ప్రాజెక్ట్ ఆంధ్రప్రదేశ్‌పైనా, మా పరిపాలనపైనా విశ్వాసానికి ప్రతీక.

**టాటా గ్రూప్ తో మాకు ప్రత్యేకమైన అనుబంధం..** టాటా గ్రూప్‌తో మాకు దశాబ్దాల తరబడి అనుబంధం ఉంది. 1990లో నా తండ్రి చంద్రబాబు నాయుడు గారు హైదరాబాద్‌లో 'హైటెక్ సిటీ'ని నిర్మిస్తున్నప్పుడు, ఆయన దార్శనికతను నమ్మిన మొట్టమొదటి సంస్థలలో టిసిఎస్ ఒకటి. ఆ నమ్మకంతో కూడిన అనుబంధం నేటికీ కొనసాగుతోంది. 2024లో మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, నేను టాటా సన్స్ ఛైర్మన్ చంద్రశేఖరన్‌ను కలిసి ప్రపంచ స్థాయి పెట్టుబడులను ఆకర్షించడానికి ఆంధ్రప్రదేశ్ భిన్నంగా ఏమి చేయాలి అని అడిగాను. "వేగంపై దృష్టి పెట్టండి. పెట్టుబడిదారులకు ప్రోత్సాహకాల కంటే జాప్యం వల్ల కలిగే నష్టమే ఎక్కువ," అని ఆయన చెప్పారు.

# ఆధునిక సాంకేతిక నైపుణ్యాలతో విద్యార్థులు పోటీ పడాలి

–రీజనల్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ రామ్మోహన రెడ్డి




**ఇబ్రహీంపట్నం,జూలై 30 (వార్తాప్రభ) :** విద్యార్థులు ఆధునిక సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకుని ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని రీజినల్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ ఎన్.రామ్మోహన్ రెడ్డి అన్నారు. కేతనకొండలోని ఆర్కే కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ లో డిస్ట్రిక్ట్ ఎంప్లాయిమెంట్, రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్ డీసీ) సంయుక్త ఆధ్వర్యంలో గురువారం కెరీర్ అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రామకృష్ణయ్య మాట్లాడుతూ పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను మొదటి సంవత్సరం నుంచే విద్యార్థులకు అందిస్తున్నామని చెప్పారు. ఇలాంటి కార్యక్రమాలు ఉద్యోగ మార్కెట్ పై విద్యార్థులకు స్పష్టమైన అవగాహన కల్పిస్తాయని తెలిపారు. శిక్షణ, ప్లేస్ మెంట్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి బీటెక్ చివరి సంవత్సరం విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ చల్లా మధుభూషణరావు, డిస్ట్రిక్ట్ స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ సీపాన శ్రీనివాసరావు, కెరీర్ అవేర్నెస్ ట్రైనర్లు శివ కృష్ణరాజు, పవన్, కో - ఆర్డినేటర్ కిషోర్ ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు, పోటీపరీక్షల ప్రిపరేషన్, అవసరమైన స్కిల్స్, కెరీర్ ప్రణాళికపై విద్యార్థులకు మార్గ నిర్దేశం చేశారు.

# ప్రజల వద్దకే పాలన తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి

---ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో పాల్గొన్న జంపాల సీతారామయ్య



**ఇబ్రహీంపట్నం,జూలై 30 (వార్తాప్రభ) :** సంక్షేమం, అభివృద్ధి సమానంగా పాటిస్తూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళుతున్న ఘనత కూటమి ప్రభుత్వందని, ప్రజల వద్దకే పాలన తీసుకొచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దేశంలోని ఆదర్శంగా నిలిచాలని తెలిపారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జంపాల సీతారామయ్య. గురువారం కేతనకొండ గ్రామ పార్టీ అధ్యక్షులు గోపాల్ రావు ఆధ్వర్యంలో ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని ఆయన అట్టాసంగా ప్రారంభించారు. స్వయంగా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. సంక్షేమ ఫలాలు అందుతున్నాయా..?, ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా..? అని అడిగి తెలుసుకుని సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు సంవత్సరాల కాలంలో చేపట్టిన ప్రభుత్వం సంక్షేమ అభివృద్ధి లో దూసుకెళుతుందని తెలిపారు. ఈ మాజీ సర్పంచ్ లేపాక్షి రావు, తెలుగుదేశం పార్టీ నాయకులు చలపతిరావు, మరియు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇసుక తవ్వకాలతో లంక భూములకు ప్రమాదం

---ఫెర్రీ మహిళా సొసైటీ సంఘాలు



**ఇబ్రహీంపట్నం,జూలై 30 (వార్తాప్రభ) :** స్థానిక ఫెర్రీ లో ఇసుక తవ్వకాల వలన లంక భూములకు ప్రమాదం పొంచి ఉందని, వాటికి కల్పించి న్యాయం చేయాలని కోరుతూ మహిళా సంఘాల సొసైటీ సభ్యులు గురువారం బైఠాయించి ఇసుక లారీలను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా మాజీ వైస్ ఎంపీపీ, వైసీపీ నాయకుడు లంకే అంకమోహన రావు మాట్లాడుతూ పవిత్ర సంగమం వద్ద కృష్ణా నదిలో 30 నుంచి 40 అడుగుల లోతులో డ్రెడ్జింగ్ చేసి ఇసుక తవ్వడం వల్ల గుంతలు ఏర్పడి ఫెర్రీ మహిళా సంఘాల సొసైటీ లంక భూముల గట్లు విరిగి తగ్గిపోయే ప్రమాదం ఉందన్నారు. లంక భూములపై ఆధారపడిన ఎన్నో రైతు కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. ఫెర్రీ కృష్ణానదిలో ఇసుక రవాణాను గతంలో కోర్టుల ఆదేశాలతో నిలిపివేశారని, ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇష్ట రాజ్యాంగ అక్రమ రవాణా జరుగుతుందని దీనిని వెంటనే ఆపకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.

# ఏపీఎంపీఏ ప్రకాశం జిల్లా కన్వీనర్‌గా ఆనంద మోహన్



**ఒంగోలు, జూలై 30 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఏపీ ఎంపీఏ) జిల్లా కన్వీనర్‌గా యర్రంశెట్టి ఆనందమోహన్ నియమితులు అయ్యారు. ఈ మేరకు గురువారం నగరంలోని ఓ హోటల్ లో జరిగిన జిల్లా సమావేశానికి ముఖ్య అథిదిగా ఏపీ ఎంపీఏ రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరామ్ యాదవ్ పాల్గొని కన్వీనర్‌గా ఆనంద మోహన్ ని ప్రకటించారు. ఈ సందర్భంగా వీర్ల శ్రీరామ్ యాదవ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమానికి ఏపీ ఎంపీఏ చిత్తశుద్ధితో కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఇప్పటికే పలు జర్నలిస్టుల సమస్యలపై రాష్ట్ర మంత్రులను, అధికారులను కలిసి పరిష్కారానికి కృషి చేస్తామని స్పష్టం చేశారు. భవిష్యత్తులో జర్నలిస్టుల సంక్షేమానికి, వారి సమస్యలపై రాజీలేని పోరాటాలు చేసేందుకు ఏపీ ఎంపీఏ సిద్దంగా స్పష్టం చేశారు. జిల్లా కన్వీనర్‌గా నియమితులైన యర్రంశెట్టి ఆనందమోహన్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని జర్నలిస్టుల సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్న ఏపీ ఎంపీఏలో తనను భాగస్వామ్యం చేసినందుకు రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరామ్ యాదవ్ కు ధన్యవాదాలు తెలిపారు. త్వరలో ప్రకాశం జిల్లాలో పూర్తి స్థాయిలో కమిటీ ఏర్పాటు చేసి, రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు జిల్లాలో అసోసియేషన్ బలోపేతం చేయడంతో పాటు.. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంపీఏ రాష్ట్ర కార్యదర్శి షేక్ గౌస్ బాషా, అసోసియేషన్ నాయకులు నక్కా శ్రీనివాసులు, పల్లపోతు నరసింహ, షేక్ మౌలాలి, పసుపులేటి పృధ్వీ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నిమ్రా ఇంజనీరింగ్ కళాశాలలో కెరీర్ గైడెన్స్ పై అవగాహన సదస్సు



**ఇబ్రహీంపట్నం,జూలై 30 (వార్తాప్రభ) :** రీజినల్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ ఎన్.రామ్మోహన్ రెడ్డి ముఖ్య వ్యాఖ్యాతగా స్థానిక నిమ్రా ఇంజనీరింగ్ కళాశాలలో డిస్ట్రిక్ట్ ఎంప్లాయిమెంట్, రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్ డీసీ) సంయుక్త ఆధ్వర్యంలో గురువారం కెరీర్ అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డాక్టర్ అక్బర్ ఖాన్ మాట్లాడుతూ పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను మొదటి సంవత్సరం నుంచే విద్యార్థులకు అందిస్తున్నామని చెప్పారు. ఇలాంటి కార్యక్రమాలు ఉద్యోగ మార్కెట్ పై విద్యార్థులకు స్పష్టమైన అవగాహన కల్పిస్తాయని తెలిపారు. శిక్షణ, ప్లేస్ మెంట్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి బీటెక్ చివరి సంవత్సరం విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ చల్లా మధుభూషణరావు, డిస్ట్రిక్ట్ స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ సీపాన శ్రీనివాసరావు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# వాయుగుండం కారణంగా ఉత్తర తెలంగాణలో కుండపోత వర్షాలు

**హైదరాబాద్,జూలై 30 (వార్తాప్రభ) :** బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ముఖ్యంగా, ఉత్తర తెలంగాణను కుండపోత వర్షాలు ముంచెత్తుతున్నాయి. గత 48 గంటలుగా వీడని వానలతో వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహిస్తుండటంతో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. పలు గ్రామాలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోవడంతో ప్రజల సాధారణ జనజీవనం పూర్తిగా స్తంభించిపోయింది.

# ఉచిత పంట బీమాను పునరుద్ధరించాలి

- కౌలు రైతులకు కూడా 'అన్నదాత సుఖీభవ' వర్తింపజేయాలి.---వైసిపి నేత తన్నీరు..



**పెనుగంచిప్రోలు, జూలై 30 (వార్తాప్రభ) :** జగన్ ప్రభుత్వ తరహాలోనే ఉచిత పంట బీమా అమలు చేయాలి అన్ని వై సి పి నేత తన్నీరు నాగేశ్వరరావు పేర్కొన్నారు,రాష్ట్ర ప్రభుత్వం రైతులపై అదనపు ఆర్థిక భారం మోపకుండా గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో అమలు చేసిన విధంగానే ఉచిత పంట బీమా పథకాన్ని పునరుద్ధరించాలని, అలాగే కౌలు రైతులకు కూడా'అన్నదాత సుఖీభవ' పథకాన్ని వర్తింపజేయాలని జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు ప్రభుత్వ నీ డిమాండ్ చేశారు. పెనుగంచిప్రోలు మండలంలోని పత్తి పంట పొలాలను పరిశీలించిన అనంతరం ఆయన మాటాడుతూ, గతంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రైతుల తరఫున పంట బీమా ప్రీమియాన్ని ప్రభుత్వమే చెల్లించి, ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టపోయిన రైతులకు అదే సీజన్‌లో పరిహారం నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేసేదని గుర్తు చేశారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం రైతులే పంట బీమా ప్రీమియం చెల్లించాలని నిర్ణయించడం వల్ల చిన్న, సన్నకారు రైతులపై తీవ్ర ఆర్థిక భారం పడుతోందని విమర్శించారు. ఇప్పటికే వర్షాభావ పరిస్థితులు, సాగు ఖర్చుల పెరుగుదల, ఎరువుల కొరత వంటి సమస్యలతో రైతులు ఇబ్బందులు పడుతున్న సమయంలో బీమా ప్రీమియం కూడా రైతులే భరించాలనడం అన్యాయమన్నారు. పంట నష్టపోతే తగిన పరిహారం అందుతుందనే నమ్మకం కూడా రైతుల్లో లేకపోవడం ఆందోళనకరమని ఆయన పేర్కొన్నారు. రైతులకు అండగా నిలవాల్సిన ప్రభుత్వం వారిపై అదనపు భారం మోపడం సరికాదన్నారు.అలాగే, భూమి కౌలుకు తీసుకుని సాగు చేస్తున్న కౌలు రైతులను కూడా 'అన్నదాత సుఖీభవ' పథకంలో చేర్చి ప్రభుత్వ సహాయాన్ని అందిం చాలని ఆయన డిమాండ్ చేశారు. అన్నదాతలందరికీ సమాన న్యాయం జరిగేలా ప్రభుత్వం తక్షణమే నిర్ణయం తీసుకోవాలని కోరారు.గతంలో జగన్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ ఉచిత పంట బీమా, సకాలంలో పరిహారం వంటి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసిందని, అదే విధానాన్ని తిరిగి అమలు చేయాలని తన్నీరు నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మార్క పూడి గాంధి, రాష్ట్ర ఎస్ సి సెల్ ప్రధాన కార్యదర్శి కన్నమాల శామ్యూల్, నియోజకవర్గం వై సి పి నాయకులు ఊట్ల నాగేశ్వర రావు, రాష్ట్ర మైనింగ్ మాజీ డైరెక్టర్ బత్తుల రామారావు, పెనుగంచిప్రోలు మండల వై సి పి పార్టీ అధ్యక్షులు పొన్నం కోటేశ్వరరావు, గ్రామ వై సి పి పార్టీ అధ్యక్షులు గుడిమెట్ల శంకర్ చేని కుమారి,డెరంగుల శ్రీనివాసరావు, కొత్త పల్లి పెంటయ్య స్థానిక వైఎస్ఆర్ సీపీ నాయకులు, రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎరువులు కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

**● ఎరువులు దుకాణాలు, చెక్‌పోస్టులపై కలెక్టర్ లక్ష్మీ షా ఆకస్మిక తనిఖీలు ● పంటలకు బీమా చేయించుకోవాలని రైతులకు సూచన:**



**తిరువూరు,జూలై 30 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా తిరువూరులో జిల్లా కలెక్టర్ లక్ష్మీ షా గురువారం ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎరువుల నిల్వలు, విక్రయాలు, స్టాక్ రిజిస్టర్లు, రైతులకు సరఫరా విధానాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం జిల్లా సరిహద్దు చెక్‌పోస్టులను తనిఖీ చేసి ఎరువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు అప్రమత్తంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ, రైతులకు యూరియా కొరత సృష్టించడం, నిల్వ చేసి కృత్రిమ కొరత కల్పించడం లేదా అధిక ధరలకు విక్రయించడం వంటి చర్యలకు పాల్పడితే సంబంధిత డీలర్లపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో ఆశించిన స్థాయిలో వర్షపాతం నమోదు కాకపోవడంతో రైతులు తక్కువ నీటితో సాగు చేయగల ఆరుతడి పంటలను సాగు చేయాలని సూచించారు. అలాగే, ప్రకృతి వైపరీత్యాల వల్ల కలిగే నష్టాల నుంచి రక్షణ పొందేందుకు రైతులు తమ పంటలకు తప్పనిసరిగా బీమా చేయించుకోవాలని కలెక్టర్ లక్ష్మీ షా సూచించారు.

# ఎన్నికలు ఎప్పుడు జరిగినా తొలి గెలుపు వార్డు ఎనీ టైం టిడిపిదే

–రాష్ట్ర నాయకులు నెక్కలపు వెంకటేశ్వరరావు



**విస్సన్నపేట,జూలై 30 (వార్తాప్రభ) :** విస్సన్నపేట గ్రామపంచాయతీ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి పెట్టని కోటగా శత్రు దుర్భ ధ్యం గా టిడిపి పార్టీ ఆవిర్భావం నుండి అత్యధిక మెజార్టీతో గెలుస్తున్న వార్డు కమ్మటూరు ఒకటవ వార్డు అని కౌంటింగ్ సెంటర్ లో తొలి గెలుపు అనౌన్స్మెంట్ ఎప్పుడు ఎన్నికలు జరిగినా టిడిపి పేరు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో గంట కొట్టిన సమయంలో ఘంటారావం వలె వినిపిస్తుందని రాష్ట్ర నాయకులు నెక్కలపు వెంకటేశ్వరరావు అలియాస్ బద్దె అన్నారు. ఇంటింటా తెలుగుదేశం కార్యక్రమంలో ఆయన పాల్గొన్న సమయంలో మీడియాతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ నెక్కలపు శ్రీనివాసరావు (దాబా శ్రీను ), ఎన్టీఆర్ జిల్లా టిడిపి ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆకుల రాధ, తెలుగు మహిళ జిల్లా కార్యనిర్వాహక సెక్రటరీ నాదెళ్ల నాగమణి, గ్రామ పార్టీ అధ్యక్షులు కొంగల శ్రీనివాసరావు, తిరువూరు ఏఎంసి డైరెక్టర్ పల్లెపాం రాంబాబు, లలితా సూపర్ బజార్ పార్ట్నర్ కె రామకృష్ణ, నెక్కలపు మహేంద్ర, కెపి రెడ్డయ్య, మాజీ వార్డ్ మెంబర్ వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# సనాతన ధర్మమే ఆచరణీయం... వి హెచ్ పి



**పెడన,జూలై 30 (వార్తాప్రభ) :** జిల్లా వి హెచ్ పి ఆధ్వర్యంలో బంటుమిల్లి ప్రఖండ కృత్తివెన్ను మండలం సంగముడి గ్రామంలో గురువారం నాడు రామాలయం లో సామూహిక కుంకుమార్చన రుద్రాక్ష అర్చన నిర్వహించారు. దుర్గవాహిని,మాతృశక్తి ఆధ్వర్యంలో సుమారు వందమంది హిందూ బంధువులు పాల్గొనగా అంగ రంగ వైభవంగా జరిగింది. గ్రామ దేవత గంగనమ్మ తల్లి కీ మారెమ్మ తల్లి కీ రామాలయం లో సారి సమర్పించడం జరిగింది. కృష్ణ జిల్లా కార్యదర్శి వర్రే రాజశేఖర్ మాతృ శక్తి సంయోజక గొట్టుముక్కల సాయి లత బంటుమిల్లి దుర్గా వాహిని సంయోజక జన్యావుల ఝాన్సీ ధర్మ ప్రచార ప్రసార సహప్రముఖ బసవాని నీలాజలం కరసేవక్ చీడే బాబురావు నాయుడు ధర్మాప్రాసారా ప్రముఖ్ ఆరవ నాగేశ్వరావు సర్పంచ్ కూనసాని బాబురావు పాశం శ్రీనివాస్ గ్రామ పెద్దలు ఆలయ కమిటీపెద్దలు భజన బృందం మహిళలు యువకులు పాల్గొన్నారు. కృష్ణాజిల్లా అధ్యక్షులు డా.బూరగడ్డ శ్రీనాథ్ జిల్లా ప్రభారి. పి .వి ఎస్ నాయుడు అభినందనలు తెలియజేశారు.

# నౌకాదళం యుద్ధనౌకకు మచిలీపట్నం నామకరణం..

**ఇది చారిత్రక నిర్ణయం అన్న మాజీ డిప్యూటీ స్పీకర్ బూరగడ్డ వేదవ్యాస్**



**పెడన,జూలై 30 (వార్తాప్రభ) :** సముద్ర వాణిజ్య వారసత్వానికి ప్రతీక అయిన మచిలీపట్నం పేరును భారత నౌకాదళం అత్యాధునిక యుద్ధ నౌకకు పెట్టడం చరిత్రలో నిలిచిపోయే నిర్ణయమని టీడీపీ జాతీయ ఉపాధ్యక్షులు మాజీ డిప్యూటీ స్పీకర్ బూరగడ్డ వేద వ్యాస్ అభిప్రాయ పడ్డారు. ఈ మేరకు ఆయన శుక్రవారం నాడు పత్రికా ప్రకటన విడుదల చేసారు.ప్రతి కృష్ణా జిల్లా లోని ప్రతి ఒక్కరికీ గర్వకారణం అన్నారు. నౌకాదళం కోసం నిర్మిస్తున్న 'మచిలీపట్నం' సబ్ మరైన్ వార్ఫేర్ షాల్లో వాటర్ క్రాఫ్ట్ ప్రారంభం కావడం దేశ తీర భద్రతను మరింత బలోపేతం చేసే ఆలోచన అని వ్యాస్ ప్రసంశించారు. ఎనభై శాతానికి పైగా స్వదేశీ సాంకేతికతతో రూపొందుతున్న ఈ నౌక ఆత్మనిర్భర్ భారత్ దిశగా భారత రక్షణ రంగం సాధిస్తున్న పురోగతికి నిదర్శనం అని బూరగడ్డ పేర్కొన్నారు. మచిలీపట్నం పేరును జాతీయ స్థాయిలో మరింత గర్వంగా నిలబెట్టిన భారత నౌకాదళానికి రక్షణ మం త్రిత్వ శాఖకు వేద వ్యాస్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

# మెగా డీఎస్సీపై దుష్ప్రచారం రుజువు చేస్తే రాజీనామా

**● సున్నా స్థాయికి వైసీపీ పతనం ● ఎమ్మెల్సీ పేరాబత్తుల**



**కాకినాడ రూరల్, జూలై 30 (వార్తాప్రభ) :** కూటమి ప్రభుత్వం నిర్వహించిన మెగా డీఎస్సీ నియామక ప్రక్రియపై వైసీపీ అసత్య ప్రచారాలు చేస్తుందని దానిని నిరూపిస్తే తాను రాజీనామా చేస్తానని ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గురువారం కాకినాడ రూరల్ సర్పవరంలోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ డీఎస్సీ నియామకాల వ్యవహారంలో ఎలాంటి తప్పు జరగలేదని, ఒకవేళ లొసుగులు గానీ, అక్రమాలు గానీ జరిగినట్లు వైసీపీ నాయకులు నిరూపిస్తే తాను తక్షణమే తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయడానికి సిద్ధమని బహిరంగ సవాల్ విసిరారు. కూటమి ప్రభుత్వానికి వస్తున్న మంచి పేరును చూసి ఓర్వలేకే ప్రతిపక్ష వైసీపీ నిందలు వేస్తున్నాయని మండిపడ్డారు. హామీల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఈ ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి ఇచ్చిన హామీల అమలుకు పూర్తిగా కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఒకవేళ పొరపాట్లు జరిగితే నైతిక బాధ్యత వహించడానికి ప్రభుత్వం ఎప్పుడూ వెనుకాడదని పేర్కొన్నారు. నిరుద్యోగ భృతి అంశాన్ని ప్రభుత్వం మర్చిపోలేదని, అయితే కేవలం భృతి ఇవ్వడం కంటే యువతకు విస్తృత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. రాష్ట్రంలో భారీగా పెట్టుబడులను ఆకర్షించి, పరిశ్రమల స్థాపన ద్వారా యువత భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేరాబత్తుల చెప్పారు. నిరుద్యోగ భృతితో పాటు వివిధ హామీలపై సీఎం నారా చంద్రబాబు త్వరలోనే స్పష్టత ఇస్తారని వెల్లడించారు. సంక్షేమ పథకాలను మరింత విస్తరిస్తున్నామని, కొత్తగా అర్హత సాధించిన లబ్ధిదారులకు వచ్చే నెల నుండి గృహ సంబంధిత ప్రయోజనాలను అందించేలా నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఇప్పటికే వైసీపీ ప్రజా విశ్వాసం కోల్పోయిందని డీఎస్సీ అంశం నుంచి సున్నా స్థాయికి గ్రాఫ్ పడిపోయిందని చెప్పారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ ఇచ్చిన ప్రతి హామీని దశలవారీగా నెరవేరుస్తామని రాజశేఖర్ తెలిపారు.

# జిల్లాలో రైతు బజార్ మార్కెట్లలోని సన్న బియ్యం పంపిణీ ఏర్పాట్లు చేయాలి: జెసి వై.ఖోమ్.నైడియా.దేవి

ఆగస్టు 3న సన్న బియ్యం ప్రత్యేక కౌంటర్లో విక్రయించాలి



**అమలాపురం,జూలై 30 (వార్తాప్రభ) :** జిల్లాలో రైతు బజార్ మార్కెట్లలోని సన్న బియ్యం పంపిణీపై ఏర్పాట్లు చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ వై. ఖోమ్. నైడియా దేవి పేర్కొన్నారు.జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నందు రైస్ మిల్లర్లు యజమాన్యం పౌరు సరఫరాల శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టరు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతుబజార్లలో రాయితీపై బియ్యం విక్రయం ఆగస్టు 3 నుంచి సన్నాలు ?50, స్టీమ్ రైస్ ?52కే లభ్యం అవుతాయని రైస్ మిల్లర్ల యాజమాన్యంతో జిల్లా జాయింట్ కలెక్టర్ వైఖోమ్ నైదియా దేవి తెలియజేశారు.బహిరంగ మార్కెట్‌లో బియ్యం ధరలను నియంత్రించి, సామాన్య ప్రజలకు నాణ్యమైన బియ్యాన్ని అందుబాటు ధర‌ల్లో అందించేందుకు ఆగస్టు 3 నుంచి జిల్లాలోని రైతుబజార్లలో ప్రత్యేక కౌంటర్ల ద్వారా బియ్యం విక్రయాలు చేపట్టనున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.ప్రజల రద్దీ అధికంగా ఉండే రైతుబజార్లలో ప్రత్యేక విక్రయ కౌంటర్లు ఏర్పాటు చేసి వినియోగదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టాలి.రైస్ మిల్లర్లు తగినంత బియ్యం నిల్వలను సిద్ధంగా ఉంచి, నాణ్యతా ప్రమాణాల్లో ఎలాంటి రాజీ పడకుండా సరఫరా చేయాలి.ప్రతి కౌంటర్‌లో రోజువారీ విక్రయాల వివరాలు,ప్రారంభ మరియు ముగింపు నిల్వల వివరాలను రిజిస్టర్లలో తప్పనిసరిగా నమోదు చేయాలి.బియ్యం కొరత తలెత్తకుండా పౌరసరఫరాల శాఖ అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ నిర్వహించాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి అడపా ఉదయ భాస్కర్ సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి సిహెచ్ శ్రీనివాస్, కోనసీమ జిల్లా రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షుడు డి. లక్ష్మీనారాయణ, కొత్తపేట రైస్ మిల్లర్ అధ్యక్షుడు ఓ పాపారావు రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులు, రైతుబజార్ ఎస్టేట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తక్కువ ధరకు సన్న బియ్యం

**● ఆగస్టు 1 నుంచి జిల్లాలో అమలు ● జేసీ అపూర్వ భరత్**



**కాకినాడ,జూలై 30 (వార్తాప్రభ) :** బహిరంగ మార్కెట్‌లో బియ్యం ధరలను నియంత్రించి పేద, మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన సన్న బియ్యాన్ని అందుబాటు ధరలో అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మార్కెట్ ఇంటర్వెన్షన్ ప్రోగ్రామ్ (ఎంఐపీ)ను ఆగస్టు 1 నుంచి కాకినాడ జిల్లాలో అమలు చేయనున్నట్లు కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎంఐపీ కింద ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే బియ్యం విక్రయిస్తామని తెలిపారు. సూపర్ ఫైన్ రైస్, స్టీమ్ (బీపీటీ) రైస్ కిలో రూ. 52, రా (బీపీటీ) రైస్ కిలో రూ. 50కు అందుబాటులో ఉంటాయని చెప్పారు. పంపిణీలో పారదర్శకత, సరుకు నాణ్యత, సరైన తూకాలు, నిర్ణీత ధరల అమలుపై ప్రత్యేక పర్యవేక్షణ ఉంటుందని వెల్లడించారు. బియ్యం సేకరణ, రవాణా, పంపిణీ ప్రక్రియలను పౌర సరఫరాల శాఖ, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ, రైస్ మిల్లర్లతో సమన్వయం చేస్తూ ఎలాంటి ఆటంకం లేకుండా నిర్వహిస్తామని పేర్కొన్నారు. జిల్లాలోని రైతు బజార్లు, ప్రత్యేక విక్రయ కేంద్రాలకు అవసరమైన సన్న బియ్యాన్ని నిరంతరం సరఫరా చేయాలని రైస్ మిల్లర్లకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. అధిక ధరలకు విక్రయించడం, నిల్వలను దుర్వినియోగం చేయడం, తూకాల్లో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి రోజు విక్రయ కేంద్రాల వద్ద స్టాక్, అమ్మకాలు, వినియోగదారుల వివరాలను జిల్లా యంత్రాంగం పర్యవేక్షిస్తుందని, ప్రజలు ప్రభుత్వం గుర్తించిన అధికారిక విక్రయ కేంద్రాల నుంచే నిర్ణీత ధరలకు బియ్యం కొనుగోలు చేయాలని జాయింట్ కలెక్టర్ కోరారు. సమావేశంలో డీఎస్‌వో (ఎఫ్ఏసీ) టి ప్రసన్న లక్ష్మీదేవి పాల్గొన్నారు.

# సొంత ఇంటి కలల సహకారానికి అడ్డంకి ఎవరు?



**విస్సన్నపేట,జూలై 30 (వార్తాప్రభ) :** నాటి వైసిపి ప్రభుత్వం లో రాష్ట్రవ్యాప్తంగా జగనన్న కాలనీలలో ఇంటి నిర్మాణాలు జరిగితే తిరువూరు నియోజకవర్గంలో శ్రీకారం చుట్టకపోవడం అభివృద్ధినిరోధకంగా మారిందని సర్వత్రా వినిపిస్తుంది. ఆనాడు మంజూరైన వాటర్ ట్యాంకులలో కాలనీ స్థలంలో ఒకే ఒక్కటైన కట్టి ఉన్న నీటి సరఫరా ఉండేదని ఆనాటి ప్రభుత్వం గృహ నిర్మాణ సంబంధిత నిధులు మంజూరు చేయకపోయినా స్వశక్తితో కొందరు ఇంటి నిర్మాణాలు చేసుకునేవారని పలువురు అనుకుంటున్నారు. నాడు స్థానికేతరులకు పక్క రాష్ట్రాలలో నివసించే వారికి కొందరు గ్రామ వాలంటీర్లు మరికొందరు అధికారుల సమన్వయంతో ఆనాడు ఇంటి స్థలాలు మంజూరు చేశారని పుకార్లు షికార్లు చేయడంతో కుక్కడపు మోహనరావు ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో డ్రా ఏర్పాటు చేసి లబ్ధిదారులకు నాటి వైసీపీ ప్రజా ప్రతినిధులచే పంపిణీ చేసిన కూపన్ లను రద్దు చేయడం జరిగింది. తర్వాత రీ వెరిఫికేషన్ పేరుతో కొన్ని పేర్లు తొలగించి మరికొన్ని పేర్లు జతపరిచి పక్క రాష్ట్రాల్లో ఉన్న మరి కొందరిని అలానే ఉంచి రిజిస్ట్రేషన్ పట్టాల పేరుతో ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ఉన్న కళ్యాణ మండపంలో మలివిడత పట్టాల పంపిణీ జరిగినట్టు తెలుస్తోంది. నాడు పట్టాల పంపిణీలో చూపించిన ఆసక్తి చేసిన సంబరాలు ఇటు అధికారులు కానీ అటు ప్రజాప్రతినిధులు గాని ఇంటి నిర్మాణాలలో ఆసక్తి చూపకపోవడం విచారకరమైన చెప్పాలి. ఆనాడు పక్క జిల్లాలలో భారీగా ఇంటి నిర్మాణాల పనులు ప్రభుత్వ రుణాలతో జరుగుతున్న స్థానిక నియోజకవర్గంలో మంజూరు నిధులు తేలేకపోవటంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా జగనన్న కాలనీ ముళ్ళ కర్ర తుమ్మ చెట్లతో చీమలు దూరని చిట్టఅడివి కాకులు దూరని కారడి అన్న చందంగా నేటికీ నిలిచిపోయిందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఇటీవల విద్యుత్ స్తంభాలకు ఉన్న వైర్లతోపాటు ఇతర పనిముట్లను కొన్ని స్తంభాలకు ఉన్న మెటీరియల్ ను గుర్తు తెలియని వ్యక్తులు తీసుకు వెళ్లినట్లు సమాచారం అందుకున్న వైసీపీ నాయకులు విద్యుత్తు లోక్ అదాలత్ విస్సన్నపేట కమ్మ సేవా సమితి కళ్యాణ మండపంలో జరిగిన సమయంలో ఫిర్యాదు చేసినట్లుగా విశ్వాసనీయ వర్గాల సమాచారం అందుతుంది. నాటి వైసీపీ ప్రభుత్వంలో ప్రజా ప్రతినిధుల సిఫారసులతో పని లేకుండా ఆనాటి అధికారులే జిల్లా పట్టాల పంపిణీలో పేర్లు సేకరించినట్లు ఆనాడు పలు విమర్శలు వినిపించాయి. నాడు అధికారులు ప్రజాప్రతినిధులు స్థల సేకరణకు ప్లాట్లు వేసేందుకు రోడ్లు పోసేందుకు మొక్కలు నాటేందుకు పట్టాల పంపిణీ చేసేందుకు చూపించిన ఆసక్తి ఇంటి నిర్మాణాలకు నిధులు తేవడంలో విఫలమయ్యారని ఇప్పటికే పలుచోట్ల విమర్శించేవారు ఉండటం కోసమేరుపుగా చెప్పుకోవచ్చు. ఇటీవల సిపిఎం పార్టీకి చెందిన నాయకులు లబ్ధిదారులతో పాటు ముళ్ళ చెట్లను కొన్ని ప్లాట్ లో తొలగించినట్లు సమాచారం అందుతోంది. ప్రస్తుత కూటమి ప్రభుత్వ హయాంలో మిగిలి ఉన్న ప్లాట్లను మూడు సెంట్లుగా అందించేందుకు పథక రచన జరుగుతోందని కొందరు అనుకుంటూ ఉంటే మరికొందరు పూర్తిగా మూడు సెంట్లు ప్లాట్లుగా రీ మ్యాపింగ్ చేస్తారని మరికొందరు నోట వినిపిస్తూ ఉండగా యధావిధిగా ఉంచి ప్లాట్ల మధ్యలో ఉన్న సెంటున్నర స్థలాలను ఇష్టపడే అర్హత ఉన్న లబ్ధిదారులకు అందిస్తారని గ్రామపంచాయతీ ఎన్నికల సమయానికి తుది రూపం వస్తుందని ఊహ గానాలు వినిపిస్తున్నాయి.

# అంగనవాడీ కార్యకర్తలకు ప్రోత్సాహక చీరల పంపిణీ

**నాలుగు మండలాల కార్యకర్తలతో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సందడిగా**



**తిరువూరు,జూలై 30 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వం అంగనవాడీ కార్యకర్తలకు ప్రోత్సాహకంగా అందించిన చీరలను ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గ ఎమ్మెల్యే కొలికిపూడి శ్రీనివాసరావు గురువారం తన క్యాంపు కార్యాలయంలో ఘనంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి తిరువూరు నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాలకు చెందిన అంగనవాడీ కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, చిన్నారుల పోషణ, గర్భిణీలు, బాలింతల ఆరోగ్య పరిరక్షణ, ప్రీ-స్కూల్ విద్య అందించడంలో అంగనవాడీ కార్యకర్తలు సమాజానికి అందిస్తున్న సేవలు అమూల్యమైనవని కొనియాడారు. వారి సేవలను గుర్తిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహకంగా చీరలను అందజేస్తోందని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి మరింత సమర్థవంతంగా తీసుకెళ్లడంలో అంగనవాడీ కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న నాలుగు మండలాల అంగనవాడీ కార్యకర్తలు ఎమ్మెల్యే చేతుల మీదుగా చీరలు అందుకోవడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమ సంక్షేమం కోసం తీసుకుంటున్న చర్యలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారిణిని (సీడీపీఓ) ఎమ్మెల్యే కొలికిపూడి శ్రీనివాసరావు శాలువాతో ఘనంగా సన్మానించి, అంగనవాడీ వ్యవస్థ అభివృద్ధికి ఆమె చేస్తున్న సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ అధికారులు, అంగనవాడీ సూపర్వైజర్లు, నాలుగు మండలాలకు చెందిన వందలాది మంది అంగనవాడీ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, మహిళా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లవోలు లో ప్రభుత్వ నూతన భవనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కృష్ణప్రసాద్



**పెడన,జూలై 30 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గం గూడూరు మండలం మల్లవోలు గ్రామపంచాయతీలో వీబీ జీ రామ్ జీ నిధులతో రూ. 87.20 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామ సచివాలయం--1 గ్రామ సచివాలయం--2 భవనాలను అలాగే రూ. 14.50 లక్షల వ్యయంతో నిర్మించిన అంగన్‌వాడీ భవనాన్ని శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత వేగంగా పారదర్శకంగా సులభంగా అందించేందుకు గ్రామ సచివాలయ వ్యవస్థ కీలకంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. చిన్నారులకు మెరుగైన విద్యా పోషకాహార ఆరోగ్య సేవలు అందించేందుకు అంగన్‌వాడీ కేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ప్రారంభోత్సవం అనంతరం అధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి భవనాలను పరిశీలించి వాటి ద్వారా గ్రామ ప్రజలకు అందనున్న సేవలపై వివరాలు తెలుసుకున్నారు. గ్రామ ప్రజలు నాణ్యమైన భవనాల నిర్మాణం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులుమండలం టీడీపీ అధ్యక్షుడు గోపి నాగబాబుపి ఎ సి ఎస్ త్రిసభ్య కమిటీ చైర్మన్ ముద్దినేని వెంకటేశ్వరావు (కొండా )మాజీ సర్పంచ్ కూనపరెడ్డి పెద్దిరాజు పోతన రామోజీ అన్నం హరిరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మాది పనిచేసే ప్రభుత్వం - ఎమ్మెల్యే కాగిత



**పెడన,జూలై 30 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గం గూడూరు మండలం మల్లవోలు గ్రామంలో నిర్వహించిన "రెండేళ్ల నమ్మకం -- అభివృద్ధి, సంక్షేమం" ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ, ప్రభుత్వం చేసిన మంచి పనులను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గోపి నాగబాబు ప్రధాన కార్యదర్శి తోట వేణు కూటమి నాయకులు మాజీ సర్పంచ్ కూనపరెడ్డి పెద్దిరాజులు మల్లవోలు బ్యాంక్ చైర్మన్ ముదినేని వెంకటేశ్వరావు (కొండ) బాసం శెట్టి శ్రీనివాసరావు ఎన్ ఏ బేగ్ పడవల త్రినాథ్ మాజీ సర్పంచులు అన్నం హరి రామకృష్ణ, పోతన రామోజీ పుప్పాల సురేష్ రామన్నపేట పిఎసిఎస్ అధ్యక్షులు మురాల ధనుష్ రాయవరం పిఎసిఎస్ అధ్యక్షులు కొలపల్లి రజిని కాట్రగడ్డ సత్యనారాయణ రత్నబాబు కట్రెడ్డి నాగ మురళి కడవకొల్లు రామయ్య పాలగాని మహేష్ పూల నాగరాజు బత్తిన వీరబాబు బుజ్జి మురాల నాని పోతుల రాము కారుపర్తి మల్లి గుల్జార్ ఎమ్మార్వో రాజలక్ష్మి ఎంపీడీవో శైలజ ఈవోపీఆర్డి రాజేశ్వరి పి ఆర్ ఏ ఈ జవహర్లాల్ తదితరులు పాల్గొన్నారు

# రేమల్లి జడ్పీహెచ్ఎస్‌లో విద్యా కార్యక్రమాలపై అశోక్ లేలాండ్ అధికారుల ప్రశంసలు



**హనుమాన్ జంక్షన్,జూలై 30 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలంలోని జడ్పీహెచ్ఎస్ రేమల్లి, వీరవల్లి పాఠశాలలను అశోక్ లేలాండ్ ఫౌండేషన్, లర్నింగ్ లింక్స్ ఫౌండేషన్ ప్రతినిధులు సందర్శించారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్)లో భాగంగా అమలవుతున్న 'రోడ్డు టూ స్కూల్' కార్యక్రమం పురోగతిని వారు పరిశీలించారు. అశోక్ లేలాండ్ సీనియర్ మేనేజర్ (సీఎస్ఆర్) దామోదరన్, వైస్ ప్రెసిడెంట్ శశికుమార్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ బృందం విద్యార్థుల అభ్యాస పురోగతి, ఉపాధ్యాయుల పనితీరు, సమగ్ర అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. చదువులో వెనుకబడిన విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచేందుకు తమ సంస్థ సీఎస్ఆర్ నిధులతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలిపారు. రేమల్లి పాఠశాలలో ఆర్పీలుగా పనిచేస్తున్న చంద్రకుమారి, కుసుమ సింధు, ప్రీతి నిర్వహిస్తున్న విద్యా కార్యక్రమాలను పరిశీలించి అభినందించారు. బాపులపాడు, మంగళగిరి మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో ఎఫ్ఎల్ఎన్, క్రీడలు, కళలు, వెల్‌నెస్ వంటి అంశాల్లో రోడ్డు టూ స్కూల్ కార్యక్రమం సమర్థవంతంగా కొనసాగుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ మేనేజర్ మారంపూడి చిన్నబ్రహ్మయ్య, మండల స్పోర్ట్స్ కోఆర్డినేటర్ బొల్లెద్దు భాగ్యరాజు, సీనియర్ ఈఎస్‌డీ అశోక్ కుమార్, ఈఎస్‌డీ ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు. మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయుల సహకారం అభినందనీయమని ప్రతినిధులు పేర్కొన్నారు.

# జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలకుఎంపికైన లక్ష్య విద్యార్థులు



**కోడూరు, జూలై 30 (వార్తాప్రభ) :** అమరావతి ఛాంపియన్షిప్ క్రీడా పోటీల్లో అవనిగడ్డలో జరిగిన జిల్లాస్థాయి వాలీబాల్ పోటీల్లో కోడూరులోని లక్ష్య ఆంగ్ల మధ్య పాఠశాల విద్యార్థి అర్జా జ్ఞాన తేజ జిల్లాస్థాయి టీంకు ఎంపికైనట్లు పాఠశాల డైరెక్టర్ విస్సంశెట్టి శివ నాగరాజు తెలిపారు. తమ పాఠశాలలో చదువుతున్న మరో ఇద్దరు విద్యార్థులు పి డానియేలు, అయ్యప్పలు మచిలీపట్నంలో జరిగిన వాలీబాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచి జిల్లా టీంకు ఎంపికయ్యారన్నారు. వీరిని పాఠశాల డైరెక్టర్లు శివ నాగరాజు, నాగ సుబ్రహ్మణ్యం, అనూషా, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## అర్హులైన ప్రతి ఓటరు తమ ఓటు మార్పు చేర్పులు ఉంటే సరి చేసుకోండి

**-కాంగ్రెస్ నాయకులు మిరియాల ప్రీతమ్**



**శేరిలింగంపల్లి,జూలై 30 (వార్తాప్రభ):**చందానగర్ డివిజన్‌లో కొనసాగుతున్న తెలంగాణ ప్రత్యేక సమగ్ర ఓటర్ల సవరణ (ఎస్ఐఆర్ ) కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకుడు మిరియాల ప్రీతమ్ పరిశీలించారు.ఈ సందర్భంగా వివిధ బూత్‌లెవల్ అధికారులను (బీఎల్‌వోలు) కలిసి ఓటర్ల నమోదు,వివరాల సవరణ ప్రక్రియను సమీక్షించారు.ఓటర్లకు అవసరమైన సూచనలు చేసిన మిరియాల ప్రీతమ్,అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటరు వివరాలను పరిశీలించి అవసరమైన మార్పులు, చేర్పులు చేసుకోవాలని కోరారు.ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమానికి ప్రజలు సహకరించి తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు.తక్కువ గడువు ఉన్నందున ప్రజలు చురుకుగా పాల్గొని తమ ఓటరు వివరాలను ధృవీకరించుకోవడం ఎంతో ముఖ్యమని మిరియాల ప్రీతమ్ పేర్కొన్నారు.

## ప్రజల ఆస్తులు, ప్రాణాల రక్షణ ప్రభుత్వ ప్రథమ ధ్యేయం

**-కాంగ్రెస్ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్**



**శేరిలింగంపల్లి,జూలై 30 (వార్తాప్రభ):**మదీనాగూడ డివిజన్ పరిధిలోని వైశాలి నగర్‌లో నిర్మాణంలో ఉన్న కల్వర్టు వద్ద భారీ వర్షాల కారణంగా కాలువలో పడి గల్లంతైన వ్యక్తి ఘటన స్థలాన్ని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వి.జగదీశ్వర్ గౌడ్ కాంగ్రెస్ నాయకులు, సీఎంసీ అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా వి.జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ ప్రజల ప్రాణాలు,ఆస్తుల రక్షణే ప్రభుత్వ తొలి ప్రాధాన్యత అని అన్నారు.ప్రభుత్వం చేపడుతున్న ముందస్తు చర్యలకు ప్రజల సహకారం కూడా అవసరమని, అధికారులు జారీ చేసే సూచనలను తప్పనిసరిగా పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.భారీ వర్షాల కారణంగా నిర్మాణ దశలో ఉన్న లోతట్టు ప్రాంతం పూర్తిగా నీటితో నిండిపోయిందని,ఇలాంటి దురదృష్టకర ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటోందని తెలిపారు.వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని శాఖలను అప్రమత్తం చేసి ముందస్తు చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాజు ముదిరాజ్,రవీందర్ రెడ్డి, మన్నేపల్లి సాంబశివరావు, కట్ల శేఖర్ రెడ్డి, నర్సింగ్ రావు, కృష్ణ గౌడ్, రామచందర్, భరత్, రవికుమార్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

### మిస్సింగ్ అయ్యి బిక్షాటన చేస్తున్న బాలున్ని గుర్తించి తల్లి దండ్రులకు అప్పగించిన పోలీసులు



**శేరిలింగంపల్లి,జూలై 30 (వార్తాప్రభ):**మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో బిక్షాటన చేస్తూ గుర్తించిన బాలుడిని ఆపరేషన్ ముస్కాన్–12 బృందం తల్లిదండ్రులకు అప్పగించింది.ఈ నెల 28న అనుమానాస్పదంగా తిరుగుతున్న బాలుడిని పోలీసులు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు రక్షించి రంగారెడ్డి జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీకి అప్పగించారు.బాలుడు కుటుంబ వివరాలు చెప్పలేకపోవడంతో ప్రభుత్వ బాలుర వసతి గృహంలో తాత్కాలిక ఆశ్రయం కల్పించారు.వివిధ పోలీస్ స్టేషన్లలో ఆరా తీయగా, మేడ్చల్––మల్కాజిగిరి జిల్లా అల్లాపూర్ పోలీస్ స్టేషన్‌లో జూలై 26న నమోదైన మిస్సింగ్ కేసులోని బాలుడేనని గుర్తించారు.అనంతరం కుటుంబ సభ్యులను గుర్తించి, చట్టపరమైన ప్రక్రియలు, కౌన్సెలింగ్ పూర్తి చేసి బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించారు.తమ కుమారుడిని క్షేమంగా అప్పగించిన పోలీసు అధికారులు, ఆపరేషన్ ముస్కాన్–12 బృందానికి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మియాపూర్ పోలీసులు, జిల్లా బాలల సంరక్షణ విభాగం అధికారులు, ఏహెచ్‌టీయూ సిబ్బంది పాల్గొన్నారు.

### గుడ్లవల్లేరులో రేపట్నించి ఉచిత మెగా వైద్య శిబిరం...



**గుడ్లవల్లేరు:జూలై 30: :(వార్తా ప్రభ ప్రతినిధి)**గుడ్లవల్లేరులోని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు, ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాజిలిస్ట్ డాక్టర్ సి.ఎల్. వెంకట్రావు ఆధ్వర్యంలో శని, ఆదివారాలు ఉచిత వైద్య శిబిరాల్ని నిర్వహించనున్నారు. ఈ శిబిరాల్లో ఎముకలు, కీళ్ళు, నడుము, దంత, గుండె, హోమియో, బీపీ, షుగర్, థైరాయిడ్, సాధారణ, మానసిక, నేత్ర వైద్య పరీక్షల వంటి వైద్యాన్ని ప్రముఖ కార్పోరేట్, మల్టీ స్పెషాలిటీ హాస్పటల్స్‌లోని వైద్య నిపుణులచే అందించనున్నారని డాక్టర్ వెంకట్రావు గురువారం తెలిపారు. ఈ పరీక్షల్లో అవసరమైన రోగులకు ఉచిత మందులను కూడా పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు.

## “అనురాగ్” మేధో వికలాంగుల ప్రత్యేక పాఠశాలలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు








**కాప్రా, జూలై 30: :(వార్తా ప్రభ ప్రతినిధి)** కాప్రా, ఎల్లారెడ్డిగూడ అనురాగ్ మేధో వికలాంగుల ప్రత్యేక పాఠశాల లో గురు పౌర్ణమి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమము ఉదయం 10:00 గంటలకు ప్రారంభమైంది. కింది అంతస్తులో అలీ మరియు వారి బృందం సంగీత వాయిద్యాలయిన కీ బోర్డు, తబలా మరియు ఇతర ఇన్స్ట్రుమెంట్స్ తో పిల్లలతో కలిసి భజనలు చేశారు. పిల్లలు ఉత్సాహంగా పాల్గొని భక్తి వాతావరణాన్ని నింపారు.అనంతరం అందరూ ప్రార్థన మందిరానికి తరలి వెళ్లారు. డా. రామ్ మరియు పి. బిందు లు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం పి. బిందు నేతృత్వంలో అరగంట పాటు ఆధ్యాత్మిక కాయక్రమము జరిగింది. గురువు యొక్క ప్రాముఖ్యత, జీవితంలో గురువు పాత్ర గురించి ఆమె వివరించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులందరూ పి. బిందు ని శాలువాతో సన్మానించి, గురువుకు గౌరవ చిహ్నంగా కృతజ్ఞతలు తెలిపారు.డా. రామ్ తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ, గురు పౌర్ణమి యొక్క ప్రాముఖ్యతను, ప్రత్యేక పిల్లలను పెంచడంలో ఉన్న కష్టాలను వివరించారు. “ఇదంతా మన అంకితభావం గల సిబ్బంది మరియు మేనేజ్మెంట్ వల్లే సాధ్యమైంది. ఈ విషయములో తల్లిదండ్రులు ఎంతో గర్వపడాలి మరియు మరింత సేవ చేయడానికి మా ప్రయత్నాలకు మద్దతు ఇవ్వాలి” అని అన్నారు.ఈ కార్యక్రమానికి కృష్ణవేణి, అతిథిగా హాజరై పిల్లలను మరియు సిబ్బందిని ఆశీర్వదించారు. ఈ సందర్భముగా అతిథికి మొమెంటోను బిందు, డైరెక్టర్ అందించారు.చివరగా అందరికీ అన్నప్రసాదం వడ్డించారు. కార్యక్రమంలో పాల్గొన్న తల్లిదండ్రులు, అతిథులు, సిబ్బంది మరియు పిల్లలు వేడుకను విజయవంతం చేశారు.

## అఖిల భారత యాదవ మహాసభ యువజన విభాగ జిల్లా ఇన్చార్జిల నియామకాలు

**-రాష్ట్ర యూత్ అధ్యక్షులు గొర్ల యశ్వంత్ రాజ్ ప్రకటన**



**హైదరాబాద్, జూలై 30: :(వార్తా ప్రభ ప్రతినిధి)**అఖిల భారత యాదవ మహాసభ తెలంగాణ రాష్ట్ర యువజన విభాగాన్ని గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర యువజన అధ్యక్షులు గొర్ల యశ్వంత్ రాజ్ యాదవ్ , రాష్ట్ర అధ్యక్షులు చింతల రవీంద్రనాథ్ యాదవ్ ఆమోదంతో రాష్ట్ర యువజన బాధ్యులను రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు యువజన ఇన్‌చార్జ్‌లు మరియు సహ ఇన్‌చార్జ్‌లను నియమిస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు.ఈ నియామకాల ద్వారా యువజన విభాగాన్ని క్షేత్రస్థాయిలో మరింత చైతన్యవంతం చేయడం, జిల్లా కార్యవర్గాలను బలోపేతం చేయడం, జిల్లా కార్యవర్గ విస్తరణ, యువతను సంఘటితం చేయడం, యాదవ సమాజ హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమాలను విస్తృత స్థాయిలో నిర్వహించడం, అలాగే సంస్థ చేపట్టే కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయడం ప్రధాన లక్ష్యమని తెలిపారు.

**నియమితులైన జిల్లా యువజన ఇన్‌చార్జ్‌లు – సహ ఇన్‌చార్జ్‌లు**

– ఆదిలాబాద్ , కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలు: బండి శివకుమార్ యాదవ్ – దేవన్న యాదవ్– మంచిర్యాల & నిర్మల్ జిల్లాలు: మారం తిరుపతి యాదవ్ – వరకల మహేష్ యాదవ్ – కరీంనగర్ & జగిత్యాల జిల్లాలు: చింతల కిరణ్ కుమార్ యాదవ్ – అంబటి సంతోష్ యాదవ్– పెద్దపల్లి & రాజన్న సిరిసిల్ల జిల్లాలు: పోచబోయిన గోవిందగిరి స్వామి యాదవ్ – పోటెల్ సాయిబాబా యాదవ్ – ఖమ్మం & భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలు: బొనగిరి ధనరాజ్ యాదవ్ – అవుల సురేష్ యాదవ్– మహబూబ్‌నగర్ ఢ నారాయణపేట జిల్లాలు: గజ్జి శుభాకర్ యాదవ్ – జి. కశ్యప్ యాదవ్– జోగులాంబ గద్వాల & వనపర్తి జిల్లాలు: కొత్తపల్లి తిరుపతి యాదవ్ – గొల్ల రాజేష్ యాదవ్ – నాగర్‌కర్నూలు జిల్లా: రాజాబోయిన సంతోష్ యాదవ్ – జానపాటి సైదయ్య యాదవ్ – మెదక్ & సంగారెడ్డి జిల్లాలు: యాతం పవన్ కుమార్ యాదవ్ –– యేశం మల్లేష్ యాదవ్– సిద్దిపేట జిల్లా: అవులగడ్డ మక్కర్ యాదవ్– నల్గొండ & సూర్యాపేట జిల్లాలు: పోచబోయిన వినోద్ యాదవ్ – గైరాబోయిన నితిన్ యాదవ్– యాదాద్రి భువనగిరి జిల్లా: కె. మనోహర్ యాదవ్ – నుచ్చు శివానంద్ యాదవ్ – నిజామాబాద్ ఢ కామారెడ్డి జిల్లాలు: బద్దుల మణి యాదవ్– రంగారెడ్డి & వికారాబాద్ జిల్లాలు: చిప్పిరి కుందన్ యాదవ్ – బత్తుల మనోజ్ యాదవ్ – మేడ్చల్––మల్కాజ్‌గిరి జిల్లా: ఆర్. శివ వర్ధన్ యాదవ్ –– చిట్టబోయిన బబ్లూ యాదవ్– మహబూబాబాద్ & జనగాం జిల్లాలు: పయ్యావుల ప్రవీణ్ కుమార్ యాదవ్– కన్నెమోని మల్లేష్ యాదవ్ – వరంగల్ & హనుమకొండ జిల్లాలు: సలంద్రి మహేంద్ర యాదవ్ – ఎం. శశి యాదవ్– జయశంకర్ భూపాలపల్లి ఢ ములుగు జిల్లాలు: ఆబోతు రాజు యాదవ్ – శీలం లింగయ్య యాదవ్ – గ్రేటర్ హైదరాబాద్: బండారి తన్మయి యాదవ్ ఈ సందర్భంగా రాష్ట్ర యువజన అధ్యక్షులు గొర్ల యశ్వంత్ రాజ్ యాదవ్ మాట్లాడుతూ, నియమితులైన జిల్లా యువజన ఇన్‌చార్జ్‌లు, సహ ఇన్‌చార్జ్‌లు తమ తమ జిల్లాల్లో గ్రామస్థాయి వరకు యువజన కమిటీలను బలోపేతం చేస్తూ సంస్థ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.అలాగే, రాబోయే 2027 జనాభా గణన (సెన్సస్–2027) యాదవ సమాజ భవిష్యత్తును నిర్ణయించే అత్యంత కీలకమైన ప్రక్రియ అని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రతి యాదవ కుటుంబం జనాభా గణన ఫారంలోని “కులం” కాలమ్‌లో తప్పనిసరిగా “యాదవ (గొల్ల)” అని నమోదు చేసేలా యువజన కమిటీలు ప్రత్యేక బాధ్యతతో పనిచేయాలని సూచించారు.ఈ లక్ష్యాన్ని సాధించేందుకు ప్రతి గ్రామం, మండలం, పట్టణం, నియోజకవర్గం స్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. గ్రామాల్లో ప్రధాన కూడళ్లలో వాల్ పోస్టర్లు, హోర్డింగ్స్, సోషల్ మీడియా ప్రచారం, కరపత్రాల పంపిణీ, ఇంటింటి ప్రచారం, బైక్ ర్యాలీలు, సమావేశాలు, ప్రచార యాత్రలు తదితర అన్ని మార్గాల ద్వారా ప్రతి యాదవ కుటుంబానికి ఈ సందేశం చేరేలా యువజన నాయకులు కార్యాచరణ రూపొందించాలని పిలుపునిచ్చారు.ఈ అవగాహన కార్యక్రమం కేవలం యాదవ సమాజానికే కాకుండా రాష్ట్రంలోని అన్ని బీసీ వర్గాలకు కూడా ప్రయోజనం చేకూర్చే సామాజిక ఉద్యమమని తెలిపారు. నేడు మన నిజమైన జనాభా వివరాలను ప్రభుత్వ రికార్డుల్లో నమోదు చేయించగలిగితే, భవిష్యత్ తరాలకు వారి జనాభా శాతానికి అనుగుణంగా రిజర్వేషన్లు, హక్కులు, అవకాశాల సాధనకు అది బలమైన ఆధారంగా నిలుస్తుందని పేర్కొన్నారు.1931 జనాభా గణన తరువాత తొలిసారిగా 2027 జనాభా గణనలో కుల వివరాలను నమోదు చేసే అవకాశం లభిస్తోంది. ఈ చారిత్రాత్మక అవకాశాన్ని ప్రతి యాదవ కుటుంబం సద్వినియోగం చేసుకునేలా రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయి పదాధికారులు, యువజన నాయకులు క్షేత్రస్థాయిలో విస్తృత ప్రచారం నిర్వహించి, ప్రతి కుటుంబం “యాదవ (గొల్ల)” అని నమోదు చేసేలా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.యువజన విభాగం చేపట్టే ఈ మహత్తర కార్యక్రమం యాదవ సమాజ భవిష్యత్తుకు బలమైన పునాది వేయడమే కాకుండా, రాష్ట్రంలోని అన్ని వెనుకబడిన తరగతుల సామాజిక న్యాయ సాధనకు దోహదపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ ను శాశ్వతంగా ఎత్తివేయాలి.

**భవిష్యత్తు పోరాటానికి సన్నద్ధమవుతున్న జవహర్ నగర్ డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాట కమిటి.**

**-కో కన్వీనర్ల సమావేశంలో నిర్ణయం.**




**జవహర్ నగర్, జూలై 30:(వార్తా ప్రభ):**జవహర్ నగర్ రాంకి చెత్త డంపింగ్ యార్డును శాస్త్రీయ పద్ధతిలో మూసివేయాలని డిమాండ్ చేస్తూ జవహర్ నగర్ డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాటకమిటి చైర్మన్ షేక్ షావలి, కన్వీనర్ ఉమామహేష్ అధ్యక్షతన కో కన్వీనర్ల సమావేశం జరిగింది. 2026, జూలై–30, గురువారంరోజు, కీసర సర్కిల్, జవహర్ నగర్ జీహెచ్ఎంసీ, ప్రగతినగర్, నీలం రాంచంద్రయ్య భవనంలో జూలై–26 న డంపింగ్ యార్డు పై జరిగిన సదస్సు సమీక్ష సమావేశం జరిగింది. ఈపై సమావేశంలో కమిటీలో ఉన్న అన్ని పార్టీలు, ప్రజా సంఘా లకు చెందిన గౌరవ సలహాదారులు, మాజీ ఉపసర్పంచ్ రావల్ కోల్ నర్సింహ్మా గౌడ్, మాజీ కార్పొరేటర్స్ గొడుగు వేణు, టిఆర్ఎస్(జాగృతి) మేకల లలిత యాదవ్, కాంగ్రెస్ మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, బీఆర్ఎస్ కొండల్ ముదిరాజ్, రాజశేఖర్, టియుజేఏసి తుమ్మల ప్రఫుల్ రాంరెడ్డి, టిజేఎస్ బద్రగామి అంజినేయులు, డ్వాక్రా మహిళిసంఘాల చైర్మన్ శోభ, సిపిఐ తోటపల్లి శంకర్, సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ అనురాధ, సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ గద్దం సదానందం, సిఎంఎస్ జయ, పిఓడబ్ల్యూ(విముక్తి) పెర్క సునీత, బహుజనసత్త బండకింది సింగరయ్య గౌడ్, బి.ఎన్.ఆర్.కె.ఎస్. సూర వెంకటయ్య, విఆర్ఆర్ కాలనీ సురేందర్, కోశాధికారి, ఐ.ఎఫ్.టి.యు. పి.శివబాబు, టియుసిఐ వి.ప్రవీణ్, జర్నలిస్ట్ కొన్నెవేణు, ఎస్.బి.ఎన్.కెఎస్. కుమార్, టివిఐవి మబ్బుబాలు తదితర మెజారిటీ కో కన్వీనర్లు పాల్గొన్నవారిలో ఉన్నారు. 26–07–2026 న స్వర్ణాంధ్ర యాప్రాల్ డివిఆర్ గార్డెన్ లో జరిగిన సదస్సుపై సమీక్షించ, అనంతరం భవిష్యత్ కార్యాచరణను ప్రకటించుకోవడం జరిగిందని షేక్ షావలి, ఉమామహేష్ పేర్కొన్నారు. డంపింగ్ యార్డు ఎత్తివేతకై ఎం.పి. ఈటెల రాజేందర్ కు సమస్యతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించడం, మేడ్చల్ కంటోన్మెంట్ ప్రాంతాలలో ఉన్న ఎమ్మెల్యేలను కలిసి డంపింగ్ యార్డు సమస్య తీవ్రతను తెలియ జేయాల్సిన అవసరాన్ని సమావేశం గుర్తించిందని అన్నారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ 28 మంది మాజీ కార్పొరేటర్లు కలిసి, డంపింగ్ యార్డు మూసివేతకు జరుగుతున్న కార్యక్రమంలో విధిగా పాల్గొనేలా చేయాలనే సూచనలు సమావేశంలో వచ్చాయని గుర్తుచేశారు. అదేవిధంగా డంపింగ్ యార్డు పరిసర బాధిత ప్రాంతాల ప్రజాప్రతినిదులను, సంఘాలను, పార్టీలను కలపుకొని, బలమైన డంపింగ్ యార్డు ప్రజావ్యతిరేక ఉద్యమ నిర్మాణంలో బాగస్వాములను చేయడానికి దమ్మాయిగూడ యాంటి డంపింగ్ యార్డు జేఏసితో కలిసి సంయుక్త కార్యచరణ చేపట్టాలనే సూచనలు కూడ వచ్చాయని తెలియజేశారు. తద్వారా డంపింగ్ యార్డు భాధిత గ్రామాలు, కాలనీలలో అఖిలపక్ష కమిటీలను ఏర్పాటు చేయాలని,డంపింగ్ యార్డు భాధితు లైన ప్రజలను పెద్ద ఎత్తున కలుపుకొని డంపింగ్ యార్డు ను శాశ్వతంగా ఎత్తివేసేంత ఎడతెగని పోరాటం చేయాల్సిన తదితర భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్ణయించుకోవడం జరిగిందని అన్నారు.

# హైదరాబాద్

### బంజారా తీజ్ పండుగ ఉత్సవాలకు నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాసరెడ్డికి ఆహ్వానం.



**కీసర, నాగారం, జూలై 30:(వార్తా ప్రభ):**నాగారం డివిజన్ తీజ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సత్యనారాయణ కాలనీ, రోడ్ నెం. 10లో ఈ ఆదివారం (02–08–2026) సాయంత్రం 6:00 గంటలకు వైభవంగా నిర్వహించనున్న బంజారా తీజ్ పండుగ ఉత్సవాల సందర్భంగా, నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డిని తీజ్ ఉత్సవాలకు మర్యాదపూర్వకంగా ఆహ్వానించడం జరిగింది.అదేవిధంగా కుర్మ సంఘం నాయకులు భాస్కర్, గణేష్, యాదగిరి ని ఆహ్వానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రెడ్యా నాయక్, భద్రు నాయక్, ప్రదీప్, జేత్రామ్, మరియు తీజ్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొని ఆహ్వానం అందజేశారు.

## ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వండి.

**ప్రమాదకర ప్రాంతాలలో వెంటనే రక్షణ చర్యలు చేపట్టండి**

**అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే గాంధీ**



**శేరిలింగంపల్లి,జూలై 30 (వార్తాప్రభ):**భారీ వర్షాల నేపథ్యంలో వరద పరిస్థితులు, ముందస్తు ఏర్పాట్లు, సహాయక చర్యలపై మియాపూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ మాలెంపాటి, డీసీలు సేవా ఇస్లావత్, శ్రీనివాస్, సీఎంసీ ఇంజినీరింగ్, హైడ్రా, పోలీసులు,ట్రాఫిక్, ఎన్‌డీఆర్ఎఫ్, జలమండలి తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇటీవల భారీ వర్షాల సమయంలో మ్యాన్‌హోల్‌లో పడి వ్యక్తి మృతి చెందిన ఘటన స్థలాన్ని పరిశీలించిన ఆరెకపూడి గాంధీ, ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రమాదకర ప్రాంతాల్లో వెంటనే రక్షణ చర్యలు చేపట్టాలని,అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు.గల్లంతైన బాలయ్య కోసం గాలింపు చర్యలను ముమ్మరం చేశామని, ప్రతి మ్యాన్‌హోల్‌ను క్షుణ్ణంగా పరిశీలిస్తూ అన్ని చర్యలు చేపడుతున్నామని తెలిపారు.ఆచూకీ లభించే వరకు గాలింపు కొనసాగిస్తామని స్పష్టం చేశారు.వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరం అయితే తప్ప బయటకు రావద్దని సూచించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, పనులు జరుగుతున్న ప్రాంతాల్లో భద్రతా చర్యలు తప్పనిసరిగా అమలు చేయాలని ఆరెకపూడి గాంధీ పేర్కొన్నారు.

## ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నూతన బోర్‌వెల్ ప్రారంభం

**ఎంపీలాడ్స్ నిధుల నుండి నీటి వసతి కల్పించిన మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్**

**చెరుకుపల్లి తారా చంద్రారెడ్డి వినతితో సమస్యకు శాశ్వత పరిష్కారం: చెరుకుపల్లి భరత్ సింహారెడ్డి**



**కుత్బుల్లాపూర్, జూలై 30, (వార్తాప్రభ) :** జీడిమెట్ల (కుత్బుల్లాపూర్) విభాగ పరిధిలోని కుత్బుల్లాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల తాగునీటి ఎద్దడిని తీర్చేందుకు నూతనంగా తవ్వించిన బోర్‌వెల్‌ను గురువారం నాడు ప్రారంభించారు. పాఠశాలలో నీటి సౌకర్యం లేక విద్యార్థులు పడుతున్న ఇబ్బందులపై మాజీ కార్పొరేటర్ చెరుకుపల్లి తారా చంద్రారెడ్డి అందించిన వినతిపత్రానికి మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ తక్షణమే సానుకూలంగా స్పందించారు. ఎంపీలాడ్స్ నిధుల నుండి నూతన బోర్‌వెల్ మంజూరు చేసి, నీటి వసతిని అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ ప్రారంభోత్సవ సందర్భంగా బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహారెడ్డి మాట్లాడారు. విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, పాఠశాలలో స్వచ్ఛమైన నీటి సౌకర్యం కల్పించేందుకు నిధులు మంజూరు చేసిన ఎంపీ ఈటల రాజేందర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ నూతన బోర్‌వెల్ ప్రారంభంతో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఇతర సిబ్బందికి తాగునీటి మరియు ఇతర అవసరాలకు తగిన నీటి సదుపాయం సమకూరిందని సంతోషం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడంలో భారతీయ జనతా పార్టీ నిరంతరం ముందంజలో ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పార్టీ ప్రతినిధులు క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## టీడీపీ లక్ష్మణ రేఖ... తమ్ముళ్ళకు అర్ధమైందిగా !

తెలుగుదేశం పార్టీ వైసీపీకి ప్రత్యర్ధిగా భావించడం లేదు, ఏపీకి ఆ పార్టీ వినాశనం అని ఒకటికి వంద సార్లు గట్టిగా చెబుతోంది. గొడ్డలి పార్టీ అంటోంది. ఆ పార్టీని మళ్ళీ అధికారంలోకి తీసుకుని రావద్దు అని జనాలకు టీడీపీ పెద్దలు పదే పదే కోరుతున్నారు. వైసీపీ రహిత ఏపీ అని బలమైన నినాదాలు ఇస్తున్నారు. అయితే మరో వైపు చూస్తే వైసీపీతో గ్రౌండ్ లెవెల్ లో చాలా మంది తమ్ముళ్ళు చెట్టాపట్టాలు వేస్తున్నారు అని ప్రచారం సాగుతోంది. అలాగే వారితో కలసి వ్యాపారాలు చేస్తున్నారు అని కూడా అంటున్నారు. ఇవన్నీ కూడా అధినాయకత్వం దృష్టిలో ఉన్నాయి. వేయి కళ్ళతో వాటిని కనిపెడుతోంది. తాము ఒక వైపు వైసీపీని ఏపీకి విధ్వంశకరమైన శక్తిగా అభివర్ణిస్తూంటే క్షేత్ర స్థాయిలో వారితోనే కలసి మెలసి ఉంటే జనాలకు తప్పుడు సంకేతాలు వెళ్తాయని హైకమాండ్ గట్టిగా భావిస్తోంది. అందుకే టెలి కాన్ఫరెన్స్ ద్వారా పార్టీ మీటింగుల ద్వారా తరచూ హెచ్చరికలు జారీ చేస్తూ వస్తోంది. ప్రత్యేకించి కొందరి విషయంలో క్లాస్ కూడా తీసుకుంటోంది. అయితే మరింత ఓపెన్ గా సీనియర్ ఎమ్మెల్యే బోండా ఉమా మహేశ్వరరావు వంటి వారు మాట్లాడడం అంతే కాదు వైసీపీ నేతలతో కలసి ముచ్చట్లు పెట్టడం అన్నది టీడీపీ అధినాయకత్వం తట్టుకోలేకపోతోంది అని అంటున్నారు. ఈ విషయంలో తమ్ముళ్లకు గట్టిగానే షాక్ ట్రీట్మెంట్ ఇవ్వాలని భావిస్తున్న నేపథయంలోనే బోండా ఎపిసోడ్ తెర మీదకు వచ్చింది అని అంటున్నారు. అందుకే క్షణం కూడా ఆలస్యం చేయకుండా ఆయన విషయంలో సీరియస్ యాక్షన్ కి దిగిపోయింది అని అంటున్నారు. త్రీ మెన్ కమిటీని ఏర్పాటు చేసి మరీ బోండా నుంచి వివరణ తీసుకుంది అని అంటున్నారు. బోండా సైతం పార్టీ లైన్ దాటేది లేదని స్పష్టం చేశారు. తాను ఇక మీదట పార్టీ ఏ విధంగా చెబితే అలాగే అంటూ ఆయన ఈ వ్యవహారం మీద సాగుతున్న రచ్చను ముగించారు. అయితే బోండాకు చెప్పడం అంటే ఆయనకు మాత్రమే కాదు మొత్తంగా పార్టీలోని తమ్ముళ్ళకే ఈ రకమైన సందేశం అని అంటున్నారు. అదే సమయంలో ఏపీ టీడీపీ ప్రెసిడెంట్ పల్లా శ్రీనివాసరావు కూడా స్ట్రాంగ్ వార్నింగ్ అయితే పార్టీ శ్రేణులకు పంపించారు. పార్టీ గీత దాటితే ఎంతటివారైనా సరే చూస్తూ ఊరుకునేది లేదని ఆయన స్పష్టం చేశారు. అతిక్రమించిన వారి మీద కఠిన చర్యలు తీసుకునేందుకు సైతం వెనకాడమని ఆయన గట్టిగానే హెచ్చరించారు. ఈ విషయమో ఎవరికైనా చంద్రబాబు తీసుకున్న నిర్ణయాలే శిరోధార్యం వాటిని పాటించి తీరాల్సిందే అని కూడా అన్నారు. పార్టీ లైన్ ప్రకారం చూస్తే ఏ నేత కూడా ఇతర రాజకీయ ప్రత్యర్థులు విపక్ష నేతలతో వేదికలు పంచుకోవద్దని స్పష్టమైన ఆదేశాలు టీడీపీ ఇచ్చింది అని ఆయన చెప్పుకొచ్చారు. అంతే కాదు ఓపెన్ గా వేదికల మీద పార్టీ ప్రతిష్టకు భంగం కలిగించే ప్రసంగాలు ప్రకటనలు చేయవద్దు అని కూడా సూచించారు. దాంతో ఎంతటి నాయకుడు అయినా తోక జాడిస్తే ఏమి జరుగుతుందో పార్టీ అయితే చెప్పేసింది. ఆ మీదట ఎవరికి వారుగా ఆలోచించుకోవాల్సిందే అంటున్నారు. ఈ పాటికే తమ్ముళ్ళకు మొత్తం మ్యాటర్ అర్థం అయి ఉంటుందని కూడా అంటున్నారు.

## కంపాక్టర్ బిన్లను క్రమం తప్పకుండా పరిశుభ్రపరచండి

**విజయవాడ నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ ఏ. రవీంద్రరావు**



**విజయవాడ పశ్చిమ జులై 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ ఏ. రవీంద్రరావు గురువారం ఉదయం తన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా కృష్ణలంక, రాణి గారి తోట ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలోని కంపాక్టర్ బిన్లను క్రమం తప్పకుండా పరిశుభ్రపరచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. బిన్లలో నిల్వ ఉన్న చెత్తను సకాలంలో తరలించడంతో పాటు, బిన్ల లోపల, బయట పూర్తిగా శుభ్రం చేసి దుర్వాసన, ఈగలు, దోమలు వ్యాపించకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. కంపాక్టర్ బిన్ల పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచాలని, చెత్త ఎక్కడా పేరుకుపోకుండా నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. నగర పరిశుభ్రతకు ఎలాంటి ఆటంకం కలగకుండా పారిశుద్ధ్య సిబ్బంది, కాంట్రాక్టర్లు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. అనంతరం రాణిగారితోటలోని అన్న క్యాంటీన్‌ను ఇంచార్జ్ కమిషనర్ ఏ. రవీంద్రరావు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. క్యాంటీన్‌లో ఆహార తయారీ, నాణ్యత, పరిశుభ్రత, తాగునీటి సౌకర్యం, వంటగది నిర్వహణ, భోజనం వడ్డించే విధానాన్ని పరిశీలించి లబ్ధిదారులకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం అందేలా అన్ని వేళలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ ఇన్ఛార్జ్ డాక్టర్ గోపాల నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్...

**మాజీ కార్పొరేటర్ బుల్లా విజయ కుమార్**



**విజయవాడ పశ్చిమ జులై 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాలతో భవానిపురం ,ఎన్డీయే కార్యాలయంలో గురువారం నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, మాజీ బీజేపీ కార్పొరేటర్ బుల్లా విజయ్ కుమార్, కూటమి నేతలతో కలిసి ప్రజల నుంచి వినతులను స్వీకరించారు.. పింఛన్లు , ఇళ్ల స్థలాలు, వైద్య సహాయం,ప్రభుత్వ పథకాలు,ఇతర స్థానిక సమస్యలకు సంబంధించిన అంశాలపై వినతులు స్వీకరించారు.. ఈ సందర్భంగా బుల్లా విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజా దర్బార్ ముఖ్య లక్ష్యం మన్నారు .. ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాలతో ప్రతి వినతిని క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేలా ఎమ్మెల్యే కార్యాలయం చర్యలు తీసుకుంటుందని ప్రభుత్వ సేవలు ప్రతి అర్హుడికి చేరేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు .సోమవారం నుండి శుక్రవారం వరకు ఎన్డీయే కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ ను పశ్చిమ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని మాజీ కార్పొరేటర్ బుల్లా విజయ్ కుమార్ తెలిపారు..బీజేపీ మైనార్టీ మోర్చా వైస్ ప్రెసిడెంట్ పటాన్ షమీలా ఖాతూర్, బీజేపీ నాయకులు పగిడిపల్లి రాజేశ్వరి, పోతిన భేసు కంటేశ్వరుడు, యర్రంశెట్టి విశ్వేశ్వరరావు, దేవిన హరి ప్రసాద్,చొక్కర పాపారావు, ప్రముఖ న్యాయవాది రాజశేఖర్ చాట్ల , ప్రసాద్ కొక్కిలి గడ్డ, భానుమూర్తి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు..

## వన్ టౌన్ చిట్టినగర్ 46 వ డివిజన్ కలర్ హాస్పిటల్ వద్ద ఇంటింటికీ తెలుగుదేశం

**కార్యక్రమం లో పాల్గొన్న పశ్చిమ నియోజకవర్గం ఇంచార్జ్ బుద్దా వెంకన్న**



**విజయవాడ పశ్చిమ జులై 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** 46 వ డివిజన్ అధ్యక్షులు పోతినేడి లోకేష్ ఆధ్వర్యంలో జరిగింది ఈ కార్యక్రమంలోబుద్దా వెంకన్నమాట్లాడుతూ ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమానికి వెళ్తే... ప్రతి చోట ప్రజలు నుంచి మంచి స్పందన వస్తుందిమమ్మలను రిసీవ్ చేసుకున్న విధానం, ప్రజలకు అందుతున్న పథకాల గురించి గానీ చాలా ఆనందంగా ఉందన్నారు. చంద్రబాబు అధికారం లోకి రాగానే నాలుగు వేలు ఇచ్చేశారు. కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలు ఆనందంగా ఉన్నారన్నారు. పెన్షన్లు పొందిన ఆ పేదలు, తల్లిదండ్రులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు. నిజంగా ప్రజల స్పందన చూస్తే కూటమి ప్రభుత్వానికి ఇక ఢోకా లేదుప్రజలే మమ్మల్ని స్వచ్ఛందంగా ఆహ్వానిస్తున్నారని బుద్దా వెంకన్న అన్నారు. ఎక్కడికి వెళ్లినా చాలా గౌరవంగా చూస్తున్నారు. తెలుగుదేశం పార్టీలో పదవుల్లో ఉన్నా సరే వాళ్లు కార్యకర్తలే. "కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి వెన్నుముక" అని చంద్రబాబు నాయుడు అంటుంటారు. తాము ఇంటింటికీ తిరుగుతుంటే వందలాది మంది నాయకులే కార్యకర్తలుగా పనిచేస్తున్నారు. ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం లార్జ్ స్కేల్లో సక్సెస్ అయింది. ఈ కూటమి ప్రభుత్వం ప్రజా బలంతో ఇంకొక 30 ఏళ్లు కొనసాగుతుందని ధీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గం అబ్జర్వర్, వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లెల ఈశ్వర్, గ్రంథాలయ చైర్మన్, ఎమ్ ఎస్ బెగ్, విజయ డైరీ చైర్మన్ చలసాని ఆంజనేయులు , మాజీ సగర కార్పొరేషన్ చైర్మన్ ఎస్ ఏడుకొండలు , తెలుగుదేశం పార్టీ నాయకులు గుర్రంకొండ, నాగోతి రామారావు, ధనాల శీను, పీతల హరి, శీను నాయక్, నంద కుమారి, దనేకుల సుబ్బారావు, కామా దేవరాజ్, నమ్మి భాను, బెవర సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రకీలాద్రిపై భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక క్యూలైన్, కొత్త ర్యాంప్ ఏర్పాటు



**విజయవాడ పశ్చిమ జులై 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానానికి విచ్చేసే భక్తులకు పూజా కార్యక్రమాలలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు సరికొత్త ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ ప్రత్యేక గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ మరియు ఈఓ సీనా నాయక్ తెలిపారు. గురువారం ఆయన ఆలయ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉన్న సమయంలో పూజా మండపాలకు చేరుకోవడానికి భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఈఓ గమనించారు. భక్తులకు మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రకటనలోని ముఖ్య అంశాలు ప్రత్యేక మార్గం: ఇకపై పూజలలో పాల్గొనే భక్తులు ప్రధాన ఆలయం గుండా వెళ్లాల్సిన అవసరం లేకుండా, లక్ష్మీ గణపతి ఆలయం నుండి సుబ్రహ్మణ్య స్వామి ఆలయం మీదుగా నేరుగా పూజా కార్యక్రమాలకు వెళ్లేలా ప్రత్యేక మార్గాన్ని కేటాయించారు. కొత్త ర్యాంప్, ఎగ్జిట్ లైన్ విస్తరణ: భక్తుల రాకపోకలు సులువుగా ఉండేందుకు వీలుగా కొత్త ర్యాంప్ నిర్మాణానికి మరియు ఎగ్జిట్ (బయటకు వెళ్లే) మార్గాన్ని మరింత వెడల్పు చేయాలని ఈఓ అధికారులను ఆదేశించారు. నేరుగా పూజా దర్శనం: ఈ నూతన ఏర్పాట్ల వల్ల అన్ని రకాల పూజలు, అర్చనలలో పాల్గొనే భక్తులు లక్ష్మీ గణపతి ఆలయం నుంచే నేరుగా పూజా వేదికలకు చేరుకోవచ్చు. ఈ తనిఖీ కార్యక్రమాల్లో ఈఓ సీనా నాయక్‌తో పాటు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (ఏ ఈ ఓ) రమేష్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈ ఈ) రామ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (డి ఈ) అశోక్ కుమార్, స్థానాచార్యులు శివప్రసాద్ శర్మ మరియు ఇతర ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నమయ్యే నా జీవితానికి దశ,దిశ

**పూర్వ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు కేబీఎన్ కళాశాలలో ఘనంగా 'జగద్గురు అన్నమాచార్య' కార్యక్రమం**





**విజయవాడ పశ్చిమ జులై 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** 300 మంది విద్యార్థులతో సామూహిక సంకీర్తనాగానం ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వెంకయ్య నాయుడు మాట్లాడుతూ"నా జీవితానికి దశ, దిశ నిర్దేశం చేసింది అన్నమయ్య సంకీర్తనలే. ప్రతిరోజూ ఉదయం 4.30 గంటలకు నిద్రలేచి వాటిని వింటాను. వాటి ద్వారా మానసిక ప్రశాంతత, ఉత్సాహం లభిస్తాయి. జీవితంలోని కష్టాలను అధిగమించే శక్తి వస్తుంది" అని భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు అన్నారు. రాష్ట్ర భాషా--సాంస్కృతిక శాఖ, కాకరపర్తి భావనారాయణ కళాశాల, అన్నమాచార్య భావనా వాహిని సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం విజయవాడ కేబీఎన్ కళాశాలలో నిర్వహించిన 'జగద్గురు అన్నమాచార్య' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. యువత అన్నమయ్య కీర్తనల అంతరార్థాన్ని గ్రహించి జీవితంలో ఆచరించాలని సూచించారు. ప్రతి సమస్యకు అన్నమయ్య సంకీర్తనల్లో మార్గదర్శకత్వం ఉందన్నారు. గురువు అంటే పాఠాలు చెప్పేవారే కాకుండా జీవితానికి దిశానిర్దేశం చేసే ప్రతి ఒక్కరని, గురు--శిష్య సంబంధాలు బలపడితే సమాజం కూడా ఆదర్శంగా మారుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర సృజనాత్మకత--సంస్కృతి సమితి చైర్‌పర్సన్ పొడపాటి తేజస్వి మాట్లాడుతూ సంగీతం, సాహిత్య సమ్మేళనంతో అన్నమయ్య పదకవిత్వానికి చిరస్థాయితనం లభించిందన్నారు. పద్మశ్రీ డాక్టర్ శోభారాజు మాట్లాడుతూ అన్నమయ్య కీర్తనలు మానవ విలువలకు ప్రతీకలని చెప్పారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. కృష్ణవేణి విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించడమే కార్యక్రమ లక్ష్యమని తెలిపారు. సెక్రటరీ డాక్టర్ టి. శ్రీనివాసు మాట్లాడుతూ అన్నమయ్య సంకీర్తనలు తెలుగు సాహిత్యానికి అమూల్య వారసత్వమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సాంస్కృతిక శాఖ సంచాలకులు రేగుళ్ల మల్లికార్జునరావు రచించిన 'పదకవితా వసంతం అన్నమయ్య' గ్రంథాన్ని వెంకయ్యనాయుడు ఆవిష్కరించారు. అనంతరం 300 మంది విద్యార్థులు సామూహికంగా అన్నమయ్య సంకీర్తనలు ఆలపించడం విశేషంగా ఆకట్టుకుంది. కార్యక్రమంలో హిందూ హైస్కూల్స్ కమిటీ జనరల్ సెక్రటరీ గోపిశెట్టి మల్లయ్య, పరిపాలనాధికారి డాక్టర్ వి. నారాయణరావు, కమిటీ అధ్యక్షుడు ఉసిరిక ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. రామకృష్ణ నిర్వహించారు.

## సామినేని ఉదయభాను జన్మదినం సందర్భంగా పోస్టర్ లాంచ్ ఆవిష్కరణ

**ముందస్తు పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న జనసేన పార్టీ సీనియర్ నాయకులు దోమకొండ అశోక్**





**విజయవాడ పశ్చిమ జులై 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ కార్యాలయంలో గురువారం ఉదయం జనసేన పార్టీ సీనియర్ నాయకులు దోమకొండ అశోక్ ఆధ్వర్యంలో పార్టీ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను జన్మదిన వేడుకలు ఆగస్టు 2వ తేదీన పురస్కరించుకొని పోస్టర్ లాంచ్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతినిత్యం ప్రజా సమస్యలపై స్పందించి ఆ సమస్యల పరిష్కార దిశగా కృషిచేసిన నాయకుడిగా పేరున్న ఏకైక వ్యక్తి ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను అని పేర్కొన్నారు. ఆగస్టు నెల 2 వ తేదీన ఆయన జన్మదినాన్నీ పురస్కరించుకొని ప్రజలకు ఉపయోగపడే పలు సేవా కార్యక్రమాలు జిల్లాలో జగ్గయ్యపేట, మైలవరం, నందిగామ, తిరువూరు, విజయవాడ పశ్చిమ, సెంట్రల్, తూర్పు నియోజకవర్గాల్లో ఉన్న జన సైనికులు అన్నారు ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ విప్ గా గతంలో పనిచేసినప్పుడు కృష్ణాజిల్లాను, జగ్గయ్యపేట నియోజకవర్గంను అభివృద్ధి పథంలో నడిపించడానికి పనిచేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర పీఏసీ సంయుక్త కార్యదర్శి పోతిరెడ్డి అనిత , కృష్ణ పెన్నా రీజియన్ కోఆర్డినేటర్ రావి సౌజన్య , సెంట్రల్ ఆంధ్ర జోన్ కన్వీనర్ బాడిత శంకర్ , సెంట్రల్ ఆంధ్ర జోన్ కో కన్వీనర్ కొప్పిరెడ్డి సూర్య నారాయణ మూర్తి , మాజీ కార్పొరేటర్లు మహాదేవపు అప్పాజీరావు , అత్తులూరి పెదబాబు , జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు వీర మహిళలు పాల్గొన్నారు.

## శ్రీ బాలాజీ కోలాట భక్త బృందం ఆధ్వర్యంలో అమ్మవారికి వైభవంగా "సారె" సమర్పణ



**విజయవాడ పశ్చిమ జులై 30 ;(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆషాడమాసాన్ని పురస్కరించుకుని శ్రీ బాలాజీ కోలాట భక్త బృందం ఆధ్వర్యంలో భవానీపురంలో టెలిఫోన్ కాలనీ,బాలాజీ టవర్స్ అపార్మెంట్ వద్ద అమ్మవారి సారె సమర్పణ కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. భవానీపురం టెలిఫోన్ కాలనీలోని బాలాజీ టవర్స్ నుండి ప్రారంభమై న ఈ శోభాయాత్రలో కోలాట బృంద భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మంగళవాయిద్యాలు, అమ్మవారి నామస్మరణలు, కీర్తనల నడుమ భక్తులు కాలినడకన ఆలయానికి చేరుకున్నారు. అనంతరం అమ్మవారికి ఆషాడమాస సాంప్రదాయ ప్రకారం పసుపు, కుంకుమ, గాజులు, పట్టువస్త్రాలు మరియు ఫలహారాలతో కూడిన ప్రత్యేక సారెను సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఊరేగింపులో స్థానిక భక్తులు, మహిళలు, శ్రీ బాలాజీ కోలాట భక్త బృందం ప్రతినిధులు విశేష సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపాకటాక్షాలు పొందారు.

## శ్రవణా నక్షత్రం సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి కళ్యాణం





**విజయవాడ పశ్చిమ జులై 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** శ్రవణా నక్షత్రం సందర్భంగా శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కి అభిషేకాలు కళ్యాణం నిర్వహించామని శ్రీ విజయ దుర్గ రామలింగేశ్వర పంచముఖ ఆంజనేయ స్వామి వారి దేవస్థానం ఆలయ అర్చకులు చింతలపాటి వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి, సహాయ అర్చకులు చింతలపాటి నాగ వెంకట పవన్ కుమార్ శర్మ తెలిపారు, గురువారం మిల్క్ ప్రాజెక్ట్ భీమన వారి పేటలో వేంచేసి ఉన్న శ్రీ విజయ దుర్గ రామలింగేశ్వర పంచముఖ ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో వారు మాట్లాడుతూ శ్రవణా నక్షత్రం సందర్భంగా స్వామివారికి ప్రాతఃకాలంలో ఉదయం ఏడు గంటల నుండి స్వామి వార్లకు పంచామృత అభిషేకం, కార్యక్రమాలు నిర్వహించామని అన్నారు, అనంతరం శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు, మధ్యాహ్నం సమయంలో స్వామివారి కళ్యాణ అనంతరం దాత అనపాల సోమశేఖర్ రెడ్డి, ధర్మపత్ని సౌజన్య, కుటుంబ సభ్యులచే భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు , ఈ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ వారి పర్యవేక్షణలో నిర్వహించారు.

## ఆలయంలో భద్రత, భక్తుల మర్యాదపై ఈ.ఓ. సీనా నాయక్ కీలక ఆదేశాలు



**విజయవాడ పశ్చిమ జులై 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** బెజవాడ కనకదుర్గమ్మఆలయ ప్రాంగణంలో ఈ.ఓ. సీనా నాయక్ నేడు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా, ఆలయంలోకి సెల్ ఫోన్ల నిషేధాన్ని సెక్యూరిటీ సిబ్బంది వంద శాతం అమలు చేయడం లేదని ఆయన గమనించారు. దీనిపై ఈ.ఓ. తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన భద్రతా సిబ్బందికి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు:సెల్ ఫోన్లపై కఠిన నిఘా: ఆలయ నిబంధనల ప్రకారం లోపలికి ఎలాంటి సెల్ ఫోన్లను అనుమతించకూడదని, ఈ విషయంలో భద్రతా సిబ్బంది అత్యంత కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు

**భక్తులకు గౌరవం:** ఆలయానికి వచ్చే భక్తుల పట్ల సిబ్బంది ఎంతో మర్యాదగా, వినయంగా నడుచుకోవాలని స్పష్టం చేశారు."జై భవాని" సంబోధన: భక్తులను పలకరించేటప్పుడు భక్తిపూర్వకంగా "జై భవాని" అనే పదంతో సంబోధించాలని భద్రతా సిబ్బందికి ఈ.ఓ. సీనా నాయక్ సూచించారు.

## మెరుగైన వైద్యం కోసం ఎల్ ఓ సీ పత్రాలు అందజేత



**విజయవాడ పశ్చిమ జులై 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎమ్మెల్యే సుజనా చౌదరి ప్రజల ఆరోగ్య భద్రతే లక్ష్యంగా నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్. ఓ. సి ) లను జారీ చేస్తున్నారు. ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాలతో కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్మాజీ కార్పొరేటర్ బుల్లా విజయ్ కుమార్ కూటమి నేతలతో కలిసి భవానిపురం, ఎన్డీయే కార్యాలయంలో బాధితులకు ఎల్ ఓ సీ పత్రాలను అందజేశారు...48 వ డివిజన్, చిట్టి నగర్ కు చెందిన అక్కిశెట్టి మురళి (63) హృద్రోగంతో బాధపడుతూ వైద్యం సాయం కోసం దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ 5 లక్షల విలువైన ఎల్ ఓ సీ ను అందజేశారు.. 35 వ డివిజన్, డేవిడ్ స్ట్రీట్ కు చెందిన జూపూడి జ్యోతి (44) అడెనోమయోసిస్ , గర్భాశయ సంబంధిత వ్యాధితో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం ఎల్ ఓ సీ కొరకు దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ 1 లక్ష 84 వేల విలువైన ఎల్ ఓ సీ ను అందజేశారు. త్వరితగతిన స్పందించి ఎల్ ఓ సీ ను అందజేసిన ఎమ్మెల్యే సుజనా చౌదరి కు బాధితుల కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు..కూటమి నేతలు పోతిన భేసు కంటేశ్వరుడు,దేవిన హరి ప్రసాద్, చొక్కర పాపారావు, ప్రముఖ న్యాయవాది చాట్ల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి కూటమి ప్రభుత్వం



**కంకిపాడు జులై 30 (వార్త ప్రభ, ప్రతినిధి)** మండల కేంద్రమైన కంకిపాడులో గ్రామ పార్టీ అధ్యక్షుడు చిట్టూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నియోజకవర్గ శాసనసభ్యులు బోడె ప్రసాద్ ఆదేశాలతో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఇంటింటికి కూటమి ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రతిగడపకు వెళ్లి గడిచిన రెండు సంవత్సరాల కూటమి ప్రభుత్వం ప్రజలకు అందజేసిన సంక్షేమ అభివృద్ధి పనులను తెలియపరుస్తూ కరపత్రాలు అందజేశారు. ప్రజలు తెలియజేసిన సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి ఎమ్మెల్యే దృష్టిలో పెడతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో యూనిట్ ఇన్చార్జి లు కాకమాను రమేష్, వీరంకి శ్యాము, బూత్ కన్వీనర్ బాజీ, నాగూర్ తదితరులు పాల్గొన్నారు.

# 'మచిలీపట్నం' పేరుతో జలాంతర్గామి విధ్వంసక నౌక నిర్మాణం గర్వకారణం

● బందరు ప్రజల ఆత్మగౌరవానికి జాతీయ స్థాయిలో గుర్తింపు - కేంద్ర ప్రభుత్వానికి మంత్రి కొల్లు రవీంద్ర కృతజ్ఞతలు. ● బందరు పేరుకు మరో అరుదైన గౌరవం:

**మచిలీపట్నం జూలై 30: :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం పేరుతో భారత నౌకాదళం కోసం అత్యాధునిక జలాంతర్గామి విధ్వంసక యుద్ధనౌకను నిర్మించనున్నట్లు ప్రకటించడం బందరు ప్రజలకు గర్వకారణమని రాష్ట్ర గనులు, భూగర్భ మైనింగ్, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. చారిత్రక ప్రాధాన్యం కలిగిన మచిలీపట్నం పేరును దేశ రక్షణ వ్యవస్థలో చిరస్థాయిగా నిలిపే ఈ నిర్ణయం ప్రతి బందరు వాసి ఆత్మగౌరవాన్ని మరింత పెంచిందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు.

**ఎనిమిది యుద్ధనౌకల్లో 'మచిలీపట్నం'కు చోటు:** భారత నౌకాదళం కోసం కేంద్ర ప్రభుత్వం నిర్మిస్తున్న ఎనిమిది ఆధునిక జలాంతర్గామి విధ్వంసక నౌకలలో ఒకదానికి 'మచిలీపట్నం' అనే పేరు ఖరారు చేయడం విశేషం అని మంత్రి రవీంద్ర అన్నారు. కొచ్చిన్ షిప్ యార్డ్ లిమిటెడ్ నిర్మిస్తున్న ఈ అత్యాధునిక యుద్ధనౌక దేశ సముద్ర రక్షణ సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు మచిలీపట్నం పేరును జాతీయ స్థాయిలో మరింత ప్రతిష్ఠాత్మకంగా నిలబెడుతుందని పేర్కొన్నారు.

**సముద్ర భద్రతలో కీలక పాత్ర:** ఈ యుద్ధనౌకను తూర్పు తీరంలో సముద్ర అంతర్భాగంలో నిఘా నిర్వహించేందుకు, శత్రు



జలాంతర్గాములను గుర్తించి ధ్వంసం చేసేందుకు, తక్కువ శ్రేణి సముద్ర యుద్ధ కార్యకలాపాలు నిర్వహించేందుకు వినియోగించనున్నట్లు మంత్రి తెలిపారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందుతున్న ఈ నౌక భారత నౌకాదళానికి మరింత బలాన్ని చేకూర్చనుందని అన్నారు.

**'గేట్‌వే ఆఫ్ అమరావతి'గా ఎదుగుతున్న మచిలీపట్నం:** గేట్‌వే ఆఫ్ అమరావతిగా రూపుదిద్దుకుంటున్న మచిలీపట్నం పోర్టు అభివృద్ధి ఒకవైపు వేగంగా కొనసాగుతుండగా, మరోవైపు మచిలీపట్నం పేరుతో యుద్ధనౌక నిర్మాణం చేపట్టడం ఈ ప్రాంత చారిత్రక వైభవానికి, సముద్ర వాణిజ్య వారసత్వానికి లభించిన మరో విశిష్ట గుర్తింపని మంత్రి పేర్కొన్నారు. ఇది బందరు ప్రాధాన్యాన్ని దేశవ్యాప్తంగా మరింత పెంచే పరిణామమని అన్నారు.

**కేంద్రానికి ప్రత్యేక ధన్యవాదాలు:** మచిలీపట్నం ప్రజల భావోద్వేగాలను గౌరవిస్తూ నగర పేరును యుద్ధనౌకకు నామకరణం చేసిన కేంద్ర ప్రభుత్వం, భారత నౌకాదళం, కొచ్చిన్ షిప్ యార్డ్ లిమిటెడ్ యాజమాన్యానికి మంత్రి కొల్లు రవీంద్ర ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇది బందరు ప్రజలకు దక్కిన అరుదైన గౌరవమని, తరతరాలు గుర్తుంచుకునే చారిత్రక ఘట్టమని పేర్కొన్నారు.

**బందరు ప్రజలకు చిరస్మరణీయ గౌరవం:**మచిలీపట్నం పేరు ఇకపై దేశ సముద్ర రక్షణలో కీలక పాత్ర పోషించే అత్యాధునిక యుద్ధనౌకపై చిరస్థాయిగా నిలిచిపోతుందని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. దేశ భద్రతకు సేవలందించే యుద్ధనౌకకు బందరు పేరు రావడం ప్రతి పౌరుడు గర్వపడే విషయమని, మచిలీపట్నం చరిత్రలో ఇది మరో స్వర్ణాక్షర ఘట్టంగా నిలిచిపోతుందని ఆయన పేర్కొన్నారు.

## బాటసారిని ఢీకొట్టిన ద్విచక్ర వాహనం.. మహిళకు గాయాలు



**మచిలీపట్నం జూలై 30: :(వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం జిల్లా కోర్టు సెంటర్‌లో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ గాయపడింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, విజయలక్ష్మి అనే మహిళ సాయిబాబా ఆలయానికి వెళ్లేందుకు రోడ్డు దాటుతుండగా, పల్సర్ ద్విచక్ర వాహనంపై వేగంగా వస్తున్న ఇద్దరు యువకులు ఆమెను ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో విజయలక్ష్మికి గాయాలయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. అనంతరం ఆమెను చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించారు.

## అదృశ్యమైన విద్యార్థుల ఆచూకీ లభ్యం..

**మచిలీపట్నం జూలై 30: :(వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నంలోని సెయింట్ ఫ్రాన్సిస్ పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు అదృశ్యమైన ఘటన సుఖాంతమైంది. బుధవారం సాయంత్రం పాఠశాల ముగిసిన అనంతరం ఇంటికి వెళ్లకుండా కనిపించకుండా పోయిన ఇద్దరు విద్యార్థుల కోసం తల్లిదండ్రులు, బంధువులు, స్నేహితులు విస్తృతంగా గాలించారు. అయినప్పటికీ వారి ఆచూకీ లభించకపోవడంతో చిలకలపూడి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వెంటనే కేసు నమోదు చేసిన చిలకలపూడి పోలీసులు ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టారు. మార్గమధ్యంలోని సీసీ కెమెరాల దృశ్యాలను పరిశీలించగా విద్యార్థులు విజయవాడ రైల్వే స్టేషన్ పరిసరాల్లో ఉన్నట్లు గుర్తించారు. వెంటనే అక్కడికి చేరుకున్న పోలీసులు ఇద్దరు విద్యార్థులను క్షేమంగా గుర్తించి అదుపులోకి తీసుకుని మచిలీపట్నానికి తీసుకువచ్చారు. అనంతరం విద్యార్థులను సురక్షితంగా వారి తల్లిదండ్రులకు అప్పగించారు. పిల్లలు క్షేమంగా తిరిగి రావడంతో కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. సకాలంలో స్పందించి విద్యార్థులను గుర్తించి సురక్షితంగా అప్పగించిన చిలకలపూడి పోలీసులకు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

## పేదలకు యాచకులకు అన్నదానం



**అనుమసముద్రంపేట జూలై 30 (వార్తాప్రభ)** స్థానిక బాయ్ చికెన్ ఓనర్ జమీర్ భాయ్ కుమారుడు ముజాహిద్ భాయ్ పుట్టినరోజు సందర్భంగా గ్రామంలోని యాచకులకు ఏదిక్కులేని మతిస్థిమితం తప్పిన మానసిక వికలాంగులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. పుట్టినరోజున కేకులు కట్ చేసి హంగామా కోసం దుబారా ఖర్చు చేస్తున్న ఈ రోజుల్లో అలా చేసుకోకుండా తల్లిదండ్రులు తన ఖర్చులకు ఇచ్చిన డబ్బులను పొదుపు చేసి సొంత నిధులతో పుట్టినరోజు సందర్భంగా చిన్నారి ముజాహిద్ భాయ్ నిరుపేదలకు అన్నదానం చేశాడు.

## ఘనంగా కళ్యాణ మహోత్సవం



**సంగం జూలై 30 (వార్తాప్రభ ప్రతినిది)** సంగం లోని స్థానిక సాయిబాబా ఆలయంలో గురు పౌర్ణమి మహోత్సవాలలో భాగంగా అశ్వద్ధ నారాయణ స్వామి కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భాగంగా రాగి చెట్టు వేప చెట్టును విశేషంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రాగి చెట్టు వేప చెట్టుకు వైభవంగా కళ్యాణాన్ని నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కళ్యాణాన్ని తలకించి తరించారు. భక్తులు స్వామివారి దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కళ్యాణానికి కామేపల్లి శ్రీహరి స్వాతి దంపతులు ఉభయకర్తలుగా వ్యవహరించారు.

## సైఫన్ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్



**సంగం జూలై 30 (వార్తాప్రభ ప్రతినిధి)** సంగం మండలంలోని మర్రిపాడు గ్రామంలో ఇటీవల దెబ్బతిన్న సైఫన్ ప్రాంతాన్ని రాష్ట్ర మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సూచనల మేరకు ఉదయగిరి శాసన సభ్యులు కాకర్ల సురేష్ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం ప్రస్తుతం అక్కడ శరవేగంగా జరుగుతున్న మరమ్మతు పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పనుల తీరుపై అధికారులతో సమీక్షించారు. వర్షాకాలం మరియు సాగు సమయం కావడం వల్ల రైతులకు ఎలాంటి నీటి ఇబ్బందులు కలగకుండా సైఫన్ మరమ్మతులను అత్యంత ప్రాధాన్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు. రైతాంగ ప్రయోజనాలే ప్రభుత్వ లక్ష్యమని పంట పొలాలకు నీరందించే విషయంలో ఎలాంటి జాప్యాన్ని సహించేది లేదని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పునరుద్ధరణ పనులను నాణ్యతతో వేగవంతం చేసి వీలైనంత త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు బాణా శ్రీనివాసులురెడ్డి సంగం సాగునీటి సంఘం అధ్యక్షులు షేక్ బాబు సంగం సొసైటీ డైరెక్టర్ పిట్టు పట్టాభిరామిరెడ్డి రైతు మేకల రమణయ్య అధికారులు పాల్గొన్నారు.

## వీధి కుక్కల పట్ల జాగ్రత్తలు పాటించాలి



**పోదూరు: జూలై 30: :(వార్తా ప్రభ ప్రతినిధి)**విద్యాసంస్థలలో వీధి కుక్కల వల్ల విద్యార్థులకు కలిగే ముప్పును నివారించి, వారి భద్రత పట్ల శ్రద్ధ చూపాలని, వీధి కుక్కల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలపై విద్యార్థులలో అవగాహన పెంపొందించాలని ఇటీవల గౌరవ సుప్రీంకోర్టు విడుదల చేసిన మార్గదర్శకాలను అనుసరించి, అధికారు సూచన మేరకు పోదూరు మండలం చింతలగరువులోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కొల్లాబత్తుల సూర్య కుమార్ గురువారం పాఠశాలలో విద్యార్థులకు, సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్య కుమార్ మాట్లాడుతూ వీధి కుక్కలు పాఠశాల ఆవరణలోనికి రానీయకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను, జంతువుల పట్ల ఎలా మెలగాలో మరియు కుక్క కాటుకి గురైనప్పుడు తీసుకోవాల్సిన ప్రథమ చికిత్స తదితర అంశాల గురించి వివరించారు ఈ కార్యక్రమంలో కె.లీలా వెంకటేశ్వరమ్మ యం.వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## విజయవాడ , పశ్చిమలో బీజేపీ సంస్థాగత సమావేశం..





**విజయవాడ పశ్చిమ జులై 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)**భారతీయ జనతా పార్టీ సంస్థాగత సమావేశం గురువారం భవానిపురం, ఆర్టీసీ వర్క్ షాప్ రోడ్డులోని యస్ కన్వెన్షన్ సెంటర్ లో జరిగింది.. ఈ కార్యక్రమంలో ఏపీ బీజేపీ హెడ్ క్వార్టర్స్ ఇన్చార్జ్ ఉప్పలపాటి శ్రీనివాసరాజు, ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ బాజీ, పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్,ఎన్టీఆర్ జిల్లా బీజేపీ ఇన్చార్జ్ నార్ని తాతాజీ , పశ్చిమ నియోజకవర్గ సర్ ప్రోగ్రాం కన్వీనర్ పచ్చిపులుసు వెంకట శివప్రసాద్ సంస్థాగత సమావేశంలో పాల్గొ న్నారు..ఈ సందర్భంగా ఉప్పలపాటి శ్రీనివాసరాజు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటరు జాబితాలో పేరు ఉండేలా చూడాలని తప్పులను సరిదిద్దాలన్నారు.. గ్రామీణ పట్టణ స్థాయిల్లో బీజేపీను మరింత బలోపేతం చేసేందుకు బి ఎల్ ఎ లు సిద్ధంగా ఉండాలన్నారు.. కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం అధికారులతో సమన్వయం చేసుకుంటూ పనిచేయాలన్నారు. రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ బాజీ , ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ఓటే ఆయుధమని పిలుపునిచ్చారు. త్వరలో ప్రచురితమయ్యే ముసాయిదా ఓటరు జాబితాను ప్రతి బి ఎల్ ఎ పరిశీలించాలన్నారు.. ఓటర్ నమోదు మార్పులు, చేర్పులపై బి ఎల్ ఏ లకు దిశా నిర్దేశం చేశారు..ఈ సమావేశంలో దుర్గమ్మ గుడి ట్రస్ట్ బోర్డు సభ్యులు అవ్వారు బుల్లబ్బాయి, ఎన్టీఆర్ జిల్లా బీజేపీ మైనార్టీ మోర్చా అధ్యక్షులు దుర్భేసుల మీరావలి, ఓ బీ సీ మోర్చ జిల్లా అధ్యక్షుడు కందుల సుబ్రమణ్యేశ్వరరావు, బీజేపీ సీనియర్ నేతలు పోతిన భేసు కంఠేశ్వరుడు, పైలా సురేష్ , బెన్నా భక్తుల సోమేశ్వరరావు,బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

## ఆదర్శ గ్రామాల్లో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

● పీఎంఏజీవై కింద మంజూరైన నిధులను సత్వరమే వినియోగించి పనులు పూర్తి చేయాలి
● ఎంపీడీవోలు, పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు జిల్లా కలెక్టర్ డా. లక్ష్మీశ ఆదేశాలు

**విజయవాడ: జూలై 30: :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన పథకం కింద ఎంపికైన ఆదర్శ గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి, మంజూరైన నిధులను సమర్థవంతంగా వినియోగించి నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా.లక్ష్మీశ సంబంధిత అధికారులను ఆదేశించారు. విజయవాడ కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో గురువారం నిర్వహించిన పీఎంఏజీవై పథకం సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల సమగ్రాభివృద్ధే ఈ పథకం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఎంపీడీవోలు, పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి గ్రామాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని సూచించారు. భారత ప్రభుత్వ సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ అమలు చేస్తున్న కేంద్ర ప్రాయోజిత పథకమైన ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన ద్వారా షెడ్యూల్డ్ కులాల జనాభా అధికంగా ఉన్న గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా అభివృద్ధి చేయడం జరుగుతోందన్నారు. ఈ పథకం కింద కేంద్ర ప్రభుత్వం 100 శాతం గ్రాంట్‌ను అందజేస్తుందని తెలిపారు. గ్రామాల్లో మౌలిక వసతులు, సామాజిక-ఆర్థిక అభివృద్ధి, విద్య, ఆరోగ్యం, పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్, డిజిటలైజేషన్, జీవనోపాధి, నైపుణ్యాభివృద్ధి వంటి పది కీలక రంగాల్లో సమగ్ర అభివృద్ధి చేపట్టడమే పథకం ఉద్దేశ్యమని వివరించారు. జిల్లాలోని 16 మండలాల్లో 2018-19 నుండి 2025-26 మధ్య (2021-22 మినహా) ఐదు దఫాలుగా మొత్తం 84 గ్రామాలను ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన కింద ఎంపిక చేసినట్లు కలెక్టర్ తెలిపారు. 2018-19 నుండి 2020-21 వరకు ఫేజ్-1లో ఎంపికైన 33 గ్రామాల అభివృద్ధి కోసం రూ.6,05,63,908 మంజూరు కాగా, ఇప్పటివరకు రూ.1,43,62,549 వ్యయం చేసినట్లు తెలిపారు. ఇంకా రూ.4,62,01,359 నిధులు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. అలాగే 2022 నుండి 2025-26 వరకు ఎంపికైన 51 గ్రామాలకు సంబంధించి మొత్తం 359 అభివృద్ధి పనులను ప్రారంభించినట్లు వెల్లడించారు. ప్రతి ఆదర్శ గ్రామానికి రూ.20 లక్షల చొప్పున మొత్తం రూ.1,020 లక్షల నిధులు అవసరమవుతాయని తెలిపారు. ఇప్పటికే పంచాయతీరాజ్ శాఖకు రూ.1,340.45 లక్షలు, గ్రామీణ నీటి



సరఫరా శాఖకు రూ.270.05 లక్షల నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు. నిధులను సకాలంలో వినియోగించి అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఆదర్శ గ్రామాల్లో సోలార్ లైట్ల ఏర్పాటుకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. అదేవిధంగా ఎస్సీ వర్గాల నివాస ప్రాంతాల్లో అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణం, అంతర్గత రహదారుల నిర్మాణం, తాగునీటి సౌకర్యాలు, పారిశుధ్య మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. గ్రామాల్లో ప్రజలకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి నిజమైన ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు శాఖల మధ్య సమన్వయం అత్యంత అవసరమని పేర్కొన్నారు. పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్, సాంఘిక సంక్షేమం తదితర శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రాధాన్యత క్రమంలో నిధులను వినియోగించి అన్ని పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గ్రామాభివృద్ధి ప్రణాళిక ప్రకారం పనుల అమలును క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని సూచించారు. ఈ సమావేశంలో జడ్పీ డిప్యూటీ సీఈవో ఆర్.సి. ఆనంద్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.శ్రావణ బాబు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి పి.జ్యోతిలక్ష్మి దేవి, జిల్లా పంచాయతీరాజ్ అధికారి, జిల్లా గ్రామీణ నీటి సరఫరా అధికారి, ఎంపీడీవోలు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పరిశోధన.. ఆవిష్కరణలపై విద్యార్థులు దృష్టి సారించాలి

అమరావతి క్వాంటమ్ వ్యాలీ సలహాదారు తాడికొండ వెంకటస్వామి



**విజయవాడ పశ్చిమ జూలై 30:(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రపంచాన్ని ప్రభావితం చేయబోయే క్వాంటమ్ టెక్నాలజీపై ఇప్పటి నుంచే పట్టు సాధించాలని, విద్యార్థులు ఉద్యోగాలకే పరిమితం కాకుండా పరిశోధన, ఆవిష్కరణల దిశగా అడు గులు వేయాలని అమరావతి క్వాంటమ్ వ్యాలీ సలహాదారు తాడికొండ వెంకటస్వామి సూచించారు. సైన్స్ సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, అమరావతి క్వాంటమ్ వ్యాలీ, కెబీఎన్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన 'క్వాంటమ్ టెక్నాలజీ' అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. డిగ్రీ స్థాయి నుంచే క్వాంటమ్ కంప్యూటింగ్, క్వాంటమ్ ఇన్ఫర్మేషన్, క్వాంటమ్ అల్గారిథమ్స్, క్వాంటమ్ కమ్యూనికేషన్, క్వాంటమ్ క్రిప్టోగ్రఫీ వంటి అంశాల్లో అవగాహన పెంపొందించుకోవడం ద్వారా భవిష్యత్ సాంకేతిక రంగాల్లో ముందంజలో నిలవవచ్చని తెలిపారు. సైబర్ భద్రత, ఔషధాల రూపకల్పన, కొత్త పదార్థాల ఆవిష్కరణ, వాతావరణ పరిశోధనలు, కృత్రిమ మేధస్సు, ఆప్టిమైజేషన్ వంటి రంగాల్లో క్వాంటమ్ కంప్యూ టింగ్ కీలక పాత్ర పోషించనున్నదని వివరించా రు.



సైన్స్ సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ముఖ్య కార్యనిర్వహ ణాధికారి కేశినేని వెంకటేశ్వర్లు మాట్లాడు తూ అమరావతి క్వాంటమ్ వ్యాలీ ద్వారా రాష్ట్రాన్ని క్వాంటమ్ పరిశోధనలు, ఆవిష్కరణలు, పరిశ్రమల అభివృద్ధికి జాతీయ స్థాయి కేంద్రంగా తీర్చిదిద్దే అవకాశం ఉందన్నారు. ఫిజిక్స్, గణితం, కంప్యూటర్ సైన్స్, ఇంజినీరింగ్, డేటా సైన్స్ విద్యార్థులకు ఉన్నత విద్య, పరిశోధన, స్టార్టప్‌లు, ఉద్యోగాల్లో విస్తృత అవకాశాలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. కెబీఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. కృష్ణవేణి మాట్లాడుతూ రాష్ట్ర ఉన్నత విద్యామండలి నిర్వహించిన 12 దశల క్వాంటమ్ టెక్నాలజీ శిక్షణను కళాశాల అధ్యాపకులు పూర్తి చేశారని తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు ఎ.హెచ్.డి. ప్రకాష్, కె. వనమాదేవి, డాక్టర్ జె. బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## నాగరాజుపాడు గ్రామంలో సివిల్ రైట్స్ డే



**మర్రిపాడు జూలై 30 (వార్తాప్రభ)** మండలంలోని చిన్నాసునూరు పంచాయతీ నాగరాజపాడు గ్రామంలో గురువారం సివిల్ రైట్స్ డే కార్యక్రమం స్థానిక తహశీల్దారు అనిల్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ హౌసింగ్ ఏఈ వివిధ శాఖ లు హాజరైనారు. పంచాయతీలోని ఎస్సీ ఎస్టీ కుటుంబాల నుంచి వివిధమైన సమస్యలు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. వాటిని స్వీకరించి శాఖల వారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి అధికారులు కాక మర్రిపాడు మండల ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ పరిరక్షణ కమిటీ అధ్యక్షులు ఆర్ల శ్రీనివాసులు మరియు పంచాయతీలోని ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోండి

-మండల వ్యవసాయ అధికారి కె. సంధ్యారాణి

పత్తి, పెసర, ఎర్ర మిరప, మొక్కజొన్న పంటలకు తుది గడువు జూలై 31

వరి పంటకు ఆగస్టు 15 లోగా ప్రీమియం చెల్లించాలి



**మైలవరం జూలై 30: :(వార్తా ప్రభ ప్రతినిధి):**ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన (పీఎంఎఫ్‌బీవై)పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మైలవరం మండల వ్యవసాయ అధికారి కె. సంధ్యారాణి గురువారం తెలిపారు. ఈ పథకం ద్వారా ఎన్టీఆర్ జిల్లాలో వాతావరణ ఆధారిత పంటల బీమా పత్తి పంటకు, దిగుబడి ఆధారిత పంటల బీమా వరి, పెసర, ఎర్ర మిరప, మొక్కజొన్న పంటలకు అమలు చేస్తున్నట్లు ఎంఏవో తెలియజేశారు. పత్తి, పెసర, ఎర్ర మిరప, మొక్కజొన్న పంటలకు బీమా ప్రీమియం చెల్లించేందుకు ఈ నెల 31వ తేదీ (శుక్రవారం)తో గడువు ముగుస్తుందని ఆమె పేర్కొన్నారు. బ్యాంకుల ద్వారా పంట రుణం తీసుకోని రైతులు తప్పనిసరిగా సమీపంలోని కామన్ సర్వీస్ సెంటర్ (సీఎస్సీ) లేదా మీ సేవా కేంద్రాలను సంప్రదించి ప్రీమియం చెల్లించి పంటల బీమా పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. వరి పంటకు బీమా ప్రీమియం చెల్లించేందుకు ఆగస్టు 15 వరకు గడువు ఉన్నట్లు తెలిపారు. ప్రస్తుతం నెలకొన్న వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని పంట సాగు చేసిన ప్రతి రైతు పంటల బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఎకరానికి పత్తి పంటకు రూ.1,923లు , వరి పంటకు రూ.850లు , ఎర్ర మిరపకు రూ.1,800లు , పెసర పంటకు రూ.360లు , మొక్కజొన్నకు రూ.370లుగా నిర్ణయించినట్లు తెలిపారు. పంటల బీమా పథకానికి సంబంధించిన వివరాలు లేదా సందేహాలు ఉంటే సంబంధిత రైతు సేవా కేంద్రాల్లోని గ్రామ వ్యవసాయ సహాయకులు లేదా ఉద్యానవన సహాయకులను సంప్రదించాలని కె.సంధ్యారాణి రైతులకు సూచించారు.

## తిరుమలలో వంగవీటి రాధాతో ఆర్కాట్ కృష్ణప్రసాద్ భేటీ



**తిరుపతి, జూలై 30: :(వార్తా ప్రభ ప్రతినిధి)** బడుగు, బలహీన వర్గాల నాయకుడు, దివంగత వంగవీటి మోహనరంగా కుమారుడు వంగవీటి రాధాకృష్ణ గురువారం ఉదయం తన కుటుంబ సభ్యులతో కలిసి కుమార్తె మొదటి తలనీలాల సమర్పణ కోసం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర బలిజసేన అధ్యక్షుడు, తిరుపతి జిల్లా రాధా--రంగా మిత్ర మండలి అధ్యక్షుడు ఆర్కాట్ కృష్ణప్రసాద్, బలిజసేన తిరుమల అధ్యక్షుడు హరిప్రసాద్ వంగవీటి రాధాకృష్ణను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పలువురు సామాజిక, ప్రజా సమస్యలపై వంగవీటి రాధాకృష్ణతో వారు చర్చించారు. రాధా--రంగా మిత్ర మండలి సభ్యులకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని వంగవీటి రాధాకృష్ణ హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. తదుపరి వంగవీటి రాధాకృష్ణ కుమార్తెను ఆశీర్వదించిన ఆర్కాట్ కృష్ణప్రసాద్, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వంగవీటి రాధాకృష్ణకు శాలువా కప్పి ఘనంగా సత్కరించి, శ్రీవేంకటేశ్వరస్వామి చిత్రపటాన్ని జ్ఞాపికగా అందజేశారు.

## కమనీయం చెన్నకేశవుని కళ్యాణం



**సంగం జూలై 30 (వార్తాప్రభ ప్రతినిధి)** సంగం మండలం మర్రిపాడు గ్రామంలోని శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా స్వామి అమ్మవార్ల దివ్య కల్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. వేద పండితులు వేదమంత్రో చ్చారణల నడుమ నిర్వహించిన ఈ కల్యాణ మహోత్సవం భక్తులను ఆధ్యాత్మిక ఆనందంలో ముంచెత్తింది. పెద్ద సంఖ్యలో హాజరైన భక్తులు స్వామివారి దివ్య కళ్యాణాన్ని తిలకించి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## కీ.శే. వెలగపూడి సీతారావమ్మ పెద్దకర్మకు హాజరైన ఎమ్మెల్యే యార్లగడ్డ



**గన్నవరం, జూలై 30: :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ రూరల్ మండలం, నిడమానూరు గ్రామంలో నిర్వహించిన కీ.శే. వెలగపూడి సీతారావమ్మ పెద్దకర్మ కార్యక్రమానికి ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు లి హాజరయ్యారు. ఈ సందర్భంగా దివంగత సీతారావమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. భగవంతుడు దివంగత సీతారావమ్మ ఆత్మకు శాంతి చేకూర్చాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పెనుగంచిప్రోలు మండలంలోఇంటింటికి తెలుగుదేశం



**పెనుగంచిప్రోలు, జులై 30 ( వార్త ప్రభ )** పెను గంచిప్రోలు మండలం లోని వెంకటా పురం ,పొన్నవరం, శనగపాడు, గ్రామాల్లో ఇంటింటికి తెలుగు దేశం, కార్యక్రమాని ,మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల వెంకట సీతారామయ్య ఆధ్వర్యంలో బుధవారం కార్యక్రమం ప్రారంభించారు. తెలుగుదేశశ్రీప్రభుత్వం పాలన రెండు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా సంక్షేమం అభివృద్ధి గురించి ఇంటింటికి వెళ్లి ఇంటి యజమానులకు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం పొన్నవరం శనగపాడు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...



గన్నవరం మండలం తెంపల్లి గ్రామానికి చెందిన చింతల పిచ్చయ్య ఇటీవలే మరణించగా నేడు జరిగిన కార్యక్రమంలో పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించిన డా. వల్లభనేని వంశీ - **వార్తా ప్రభ, గన్నవరం**

## నిర్దేశించిన లక్ష్యాలను పోటీతత్వంతో పనిచేసి, అధికారులు లక్ష్యాలను అధిగమించాలి.

**● అర్హులకు సంక్షేమ ఫలాలు, పౌరసేవలు అందించుటలో మనస్సుపెట్టి పనిచేస్తే మంచి ఫలితాలు వస్తాయి.● అలసత్వం, నిర్లక్ష్యం వహించే అధికారులకు శాఖా పరమైన చర్యలు తప్పవు. ● జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి...**



**ఏలూరు, జూలై 30: :(వార్తా ప్రభ ప్రతినిధి)** జిల్లా కలెక్టరేటు గోదావరీ సమావేశ మందిరంలో గురువారం రెవిన్యూ పరమైన పిజిఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్లు, లావాదేవీలు మరియు సవరణలు కోసం మ్యూటేషన్, పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ, అర్హులు అందరికీ గృహాలు, ఐవిఆర్ఎస్ పోనుకాల్స్, ఆర్ వోఆర్ కేసులు, 22 (ఏ) కేసులు, కోర్టుకేసులు, డిజిటలైజేషన్ రెవెన్యూ ఇన్వెంటరీ, వరద మరియు విపత్తునిర్వహణ తదితర 14 అంశాలుపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధ్యక్షతన సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టరుతో పాటు జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ, అసిస్టెంటు కలెక్టరు సి.హెచ్.శ్రావణ్ కుమార్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి యం.శ్రీదేవి లు పాల్గొన్నారు. ఒక్కొక్క అంశం మీద మండలాలు వారీగా సమీక్షించి, నిర్దేశించిన లక్ష్యాలను అధికారులు కలిసికట్టుగా పనిచేసి లక్ష్యాలను అధిగమించాలని ఆదేశించారు. లక్ష్యాలులో వెనుకబడిన అధికారులకు చర్యలు తప్పవని జిల్లా కలెక్టరు హెచ్చరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ నిర్దేశించిన లక్ష్యాలను అధికారులు కలిసికట్టుగా పనిచేసి లక్ష్యాలు అధిగమించాలని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పౌరసేవలు అందించుటలో మనస్సుపెట్టి పనిచేస్తే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. అలసత్వం, నిర్లక్ష్యం వహించే అధికారులకు చర్యలు తప్పవని హెచ్చరించారు. పిజిఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్లు అర్జీలు శాశ్వత పరిష్కారం చూపాలి అన్నారు. కొందరు అధికారులు మాశాఖకు సంబంధించింది కాదని, కాలయాపన చేస్తున్నారని అటువంటి వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. వివాదాలకు తావులేకుండా పట్టాదారు పాసుపుస్తకాలు రూపొందించాలని, అర్హులు అయిన వారందరికీ అందజేయ్యాలని అన్నారు. పౌరసేవలో ఎక్కడ కూడా ఒక్కఫిర్యాదు రాకుండా ప్రత్యేక దృష్టిపెట్టాలని అన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి గృహాలు మంజూరు చెయ్యాలని, నిర్మాణంలో ఉన్న గృహాలను వేగవంతం చేసి లబ్ధిదారులతో గృహప్రవేశాలు చేయించాలని అన్నారు. కొన్ని శాఖలు పనితీరుపై ఐవిఆర్ఎస్ రిపోర్టులు వివరిస్తూ, అసహనం వ్యక్తం చేస్తూ పనితీరును మరింత మెరుగుపరుచుకోవాలని అన్నారు. కోర్టుకేసులు పురోగతిపై ఎప్పటికప్పుడు పరిశీలన చేసుకోవాలని, కాలయాపనలు చేస్తే ఇబ్బందులు తలెత్తుతాయని అన్నారు. గత అనుభవాలను జోడిస్తూ వరదలుపై ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. మండలాలు వారీగా ప్రత్యేక అధికారులను నియమిస్తూ, కంట్రోల్ రూమ్ ఏర్పాటుకు సిద్ధం చెయ్యాలని అన్నారు. ప్రతి అంశాన్ని సీరియస్ గా తీసుకోవాలని, సమన్వయంతో పనిచేసి నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తిచెయ్యాలని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పెండింగులో ఉన్న ధరఖాస్తులు, ఫిర్యాదులు, కేసులను వేగంగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు, రెవెన్యూ సేవలు అందించుటలో పారదర్శకత, జవాబు దారీతనంతో పనిచెయ్యాలని సూచించారు. ఈ సమావేశంలో నూజివీడు సబ్ కలెక్టరు బొల్లిపల్లి వినూత్న,విజిలెన్స్ స్పెషల్ డిప్యూటీ కలెక్టరు ఎల్.దేవకిదేవి, ఆర్డీవోలు కె.లక్ష్మీప్రసన్న, యం.వి.రమణ, సంబంధిత జిల్లా అధికారులు, తహశీల్దార్లు, డిప్యూటీ తహశీల్దార్లు, మండల సర్వేయర్లు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సంఖ్య పెరుగుతుంటే ఉపాధ్యాయులను సర్ప్లస్‌గా చూపడం అన్యాయం

**● ఉపాధ్యాయుల వాస్తవ పనిభారం ఆధారంగా పోస్టులను పునఃలెక్కించాలి ● ప్రతి 5 మంది సబ్జెక్టు ఉపాధ్యాయులకు అదనంగా ఒక ఉపాధ్యాయుడు అవసరం ● 7,129 మంది సర్ప్లస్ ఉపాధ్యాయులపై ప్రభుత్వం పునఃపరిశీలన చేయాలి**

**అమరావతి: జూలై 30: :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరుగుతున్నప్పటికీ, వేలాది మంది ఉపాధ్యాయులను సర్ప్లస్‌గా చూపించడం అన్యాయమని నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కరణం హరికృష్ణ, మాగంటి శ్రీనివాసరావు అన్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో సుమారు ఒక లక్ష మంది విద్యార్థులు అదనంగా ప్రవేశాలు పొందిన నేపథ్యంలో, ఉపాధ్యాయుల సంఖ్యను తగ్గించడం లేదా వారిని సర్ప్లస్‌గా చూపించడం వల్ల భవిష్యత్తులో ప్రభుత్వ విద్యా వ్యవస్థపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం 7,129 మంది ఉపాధ్యాయులను సర్ప్లస్‌గా చూపిస్తున్నారని వారు తెలిపారు. ఇందులో ఎస్‌జిటి కేటగిరీలో 4,140 మంది, స్కూల్‌అసిస్టెంట్ కేటగిరీలో 2,989 మంది ఉన్నారని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల సిబ్బంది అవసరాన్ని కేవలం విద్యార్థుల సంఖ్య ఆధారంగా నిర్ణయించకుండా, వాస్తవ బోధనా పనిభారం ఆధారంగా నిర్ణయించాలని కరణం హరికృష్ణ, మాగంటి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ప్రతి సబ్జెక్టు ఉపాధ్యాయుడి బోధనా పనిభారం గతంలో ఉన్న విధంగానే వారానికి గరిష్టంగా 30 పీరియడ్లు, కనిష్టంగా 24 పీరియడ్ల పరిధిలో ఉండేలా చూడాలని వారు కోరారు. ఈ ప్రమాణాలను అమలు చేసి, పాఠశాలల్లో ఉన్న మొత్తం బోధనా పీరియడ్లను వాస్తవికంగా లెక్కిస్తే, ప్రస్తుతం ఉన్న ప్రతి 5 మంది సబ్జెక్టు ఉపాధ్యాయులకు అదనంగా మరో ఉపాధ్యాయుడు అవసరమయ్యే పరిస్థితి ఉందని వారు పేర్కొన్నారు. అంటే, 5:1 నిష్పత్తిలో అదనపు ఉపాధ్యాయ అవసరాన్ని పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. ఉపాధ్యాయులపై అధిక పనిభారం మోపుతూ, మరోవైపు వారిని సర్ప్లస్‌గా చూపించడం వల్ల విద్యా నాణ్యత దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వం వెంటనే వర్క్ లోడ్ బేస్డ్ స్టాఫింగ్ విధానాన్ని రూపొందించి, ప్రతి పాఠశాలలోని వాస్తవ బోధనా పీరియడ్లు, సబ్జెక్టు వారీ అవసరాలు, విద్యార్థుల సంఖ్య, తరగతులు మరియు సెక్షన్ల సంఖ్య ఆధారంగా ఉపాధ్యాయ పోస్టులను పునఃలెక్కించాలని వారు డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల పనిభారాన్ని గతంలో ఉన్న సహేతుకమైన ప్రమాణాల ప్రకారం పరిగణనలోకి తీసుకుంటే, రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 30,000 అదనపు ఉపాధ్యాయ పోస్టులు అవసరమయ్యే అవకాశం ఉందని వారు తెలిపారు. ఈ అంశంపై ప్రభుత్వం సమగ్ర అధ్యయనం నిర్వహించి వాస్తవ ఉపాధ్యాయ అవసరాన్ని గుర్తించాలని కోరారు. "విద్యార్థుల సంఖ్య పెరుగుతున్నప్పుడు ఉపాధ్యాయులను సర్ప్లస్‌గా చూపించడం కాదు; పెరుగుతున్న విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయుల సంఖ్యను పెంచాలి. ఉపాధ్యాయులపై పనిభారం పెంచి పోస్టులను తగ్గించే విధానం కాకుండా, విద్యార్థుల భవిష్యత్తు మరియు ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలోపేతమే లక్ష్యంగా ఉండాలి" అని వారు స్పష్టం చేశారు. అందువల్ల 7,129 మంది సర్ప్లస్ ఉపాధ్యాయుల అంశాన్ని తక్షణమే పునఃపరిశీలించి, వాస్తవ బోధనా పనిభారం ఆధారంగా కొత్త సిబ్బంది ప్రమాణాలను రూపొందించాలని నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కరణం హరికృష్ణ, మాగంటి శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని కోరారు.

## గ్రామాలలో ప్రజలకు, రైతులకు నాణ్యమైన విద్యుత్.

**- ఎమ్మెల్యే బోడె ప్రసాద్**



**కంకిపాడు జూలై 30(వార్త ప్రభ,ప్రతినిధి)** కంకిపాడు మండలంలోని ఏడు గ్రామాల అభివృద్ధిలో మరో కీలక ఘట్టానికి శ్రీకారం చుట్టాం,సుమారు 13.50 కోట్ల వ్యయంతో ఆయా గ్రామాల్లోని అన్ని గృహ విద్యుత్ కనెక్షన్లను సింగిల్ ఫేజ్ నుంచి త్రీ ఫేజ్‌గా మార్చే కార్యక్రమాని చేపడుతున్నట్లు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ తెలిపారు. కంకిపాడు మండలం, గొడవర్రు గ్రామంలో సుమారు ?1.40 కోట్లతో ప్రతి ఇంటికీ త్రీ ఫేజ్ విద్యుత్ అందించే పనులను శాసనసభ్యులు బోడె ప్రసాద్ ప్రారంభించారు. ఎమ్మెల్యే బోడె ప్రసాద్ మాట్లాడుతూ విజయవాడ నగరానికి ఆనుకుని ఉండటంతో ఈ ప్రాంతంలో విద్యుత్ వినియోగం రోజురోజుకూ పెరుగుతోంది, భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని, ప్రజలకు ఎలాంటి అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు పనులు చేపడుతున్నామన్నారు. ఇప్పటికే రెండు కొత్త సబ్‌స్టేషన్లను ప్రారంభించడంతో పాటు మరో రెండు సబ్‌స్టేషన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశాం,అలాగే 132 కేవీ సబ్‌స్టేషన్ కూడా త్వరలో ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. విద్యుత్ డిమాండ్ ఎంత పెరిగినా,రైతులకు, గృహాలకు,పరిశ్రమలకు ఎలాంటి విద్యుత్ అంతరాయం కలగకుండా శాశ్వత పరిష్కారం అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. పెనమలూరు నియోజకవర్గంలో విద్యుత్ సమస్యలకు పూర్తిస్థాయిలో చెక్ పెట్టే దిశగా సబ్‌స్టేషన్ల నిర్మాణం,త్రీ ఫేజ్ కన్వర్షన్ వంటి అభివృద్ధి పనులు ఎంతో కీలకంగా నిలుస్తాయి, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఈ.ఈ డి.విశ్వేశ్వర ప్రసాద్, ఏడి నవీన్ కుమార్, అశోక్ కుమార్, కూటమి నాయకులు, కార్యకర్తలు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో ప్రతి కార్యకర్త పాల్గొనాలి.



**అవనిగడ్డ: జూలై 30(వార్తాప్రభ ప్రతినిధి)** అవనిగడ్డ నియోజకవర్గంలో ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని నియోజకవర్గ టిడిపి ఇన్ ఛార్జ్ విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కూటమి ప్రభుత్వం సంక్షేమ విజయాలు, రెండు ఏళ్ల నమ్మకం అభివృద్ధి, సంక్షేమం. పేరుతో నిర్వహిస్తున్న ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో గురువారం విక్కుర్తి పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు ఆధ్వర్యంలో జరుగుతున్న ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో విక్కుర్తి పాల్గొని, కరపత్రాలను పంపిణీ చేశారు. అవనిగడ్డ పంచాయతీలోని ఒకటవ వార్డులో ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలను పంపిణీ చేయడంతో పాటు రెండు సంవత్సరాల నుంచి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, అభివృద్ధిని విక్కుర్తి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా విక్కుర్తి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు యువనేత నారా లోకేష్ సూచనల మేరకు అవనిగడ్డ నియోజకవర్గంలోని ఆరు మండలాలలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ల సారధ్యంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా ముందుకు సాగుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరంతరం రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్నారని కొనియాడారు. అవనిగడ్డ నియోజకవర్గంలో జరుగుతున్న ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ, విక్కుర్తి రాంబాబు, క్లస్టర్ ఇంచార్జ్ బండే రాఘవ, న్యాయవాది విక్కుర్తి రామకృష్ణ, అశ్వరావుపాలెం నీటి సంఘాల అధ్యక్షులు దాసినేని శ్రీనివాసరావు, పరుచూరి దుర్గాప్రసాద్, అవనిగడ్డ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కంచర్ల ఆనంద్, కొల్లూరి వాసు, దేగల రాఘవ, మెగావత్తు గోపి, లుక్కా శ్రీనివాసరావు, నాగిడి రాంబాబు, లింగం బాబురావు, జటావత్తు శ్రీను, పిరాటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**మ్యాన్ హోల్ లో పడి గల్లంతు అయినా బాలయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే గాంధీ**



**శేరిలింగంపల్లి,జూలై 30 (వార్తాప్రభ):** వైశాలి నగర్ రైల్వే అండర్‌పాస్ సమీపంలో మ్యాన్‌హోల్‌లో పడి గల్లంతైన బాలయ్య (70) కుటుంబ సభ్యులను పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ గురువారం పరామర్శించారు. జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ మాలెంపాటి,డీసీలు శ్రీనివాస్, సేవా ఇస్లావత్‌లతో కలిసి బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని,అవసరమైన సహాయ సహకారాలు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గల్లంతైన బాలయ్య ఆచూకీ కోసం పోలీసు, హైడ్రా, ఎన్‌డీఆర్‌ఎఫ్, సీఎంసీ ఇంజినీరింగ్, జలమండలి శాఖలు సమన్వయంతో ముమ్మరంగా గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయని తెలిపారు. అర్ధరాత్రి వరకు నాలా అవుట్‌లెట్లు, చెరువు ఇన్‌లెట్, అవుట్‌లెట్లను పరిశీలించామని, ప్రతి మ్యాన్‌హోల్‌ను తనిఖీ చేస్తూ కెమెరాల సహాయంతో గాలింపు కొనసాగుతోందన్నారు. ఆచూకీ లభించే వరకు శోధన చర్యలు ఆపబోమని స్పష్టం చేశారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరం అయితే తప్ప బయటకు రావద్దని సూచించారు. నిర్మాణ పనులు జరుగుతున్న ప్రాంతాల్లో భద్రతా చర్యలు కచ్చితంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.

## పెనుగంచిప్రోలు గ్రామంలో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు....



**పెనుగంచిప్రోలు, జులై 29( వార్త ప్రభ )** పెనుగంచిప్రోలు మండల కేంద్రంలో గురుపౌర్ణమి వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో, ఘనంగా జరిగాయి,గ్రామంలోని చెరువు కట్ట సాయిబాబా దేవాలయంలో మున్నేటి ఒడ్డు ఉన్న ఆధ్యాత్మిక కేంద్రాలు ప్రత్యేక అలంకరణలతో సర్వాంగసుందరంగాముస్తాబయ్యాయి, ప్రత్యేక పూజలు: ఉదయం నుంచే దేవాలయం లో సాయిబాబా స్వామి కి అభిషేకాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించారు,భక్తుల రాక: చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చి బాబాను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు,సేవా కార్యక్రమాలు: పలువురు భక్తులు అన్నప్రసాద వితరణ నిర్వహించి సాయిబాబా స్వామి ఆశీస్సులు తీసుకున్నారు,వేడుకల్లో పాల్గొన్న భక్తులకు ఎలాంటి అసౌకర్యంకలగకుండా ఆలయ కమిటీ సభ్యులు తగిన ఏర్పాట్లు చేశారు,పండుగ వాతావరణంతో గ్రామంలో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది.. ఈ కార్యక్రమంలో చెరువు కట్ట సాయిబాబా భక్త మండలి సభ్యులు పాల్గొన్నారు.

## మార్ఫింగ్ ఫోటోలతో బ్లాక్‌మెయిల్ నిందితుడి అరెస్ట్




**మైలవరం :జూలై 30: :(వార్తా ప్రభ ప్రతినిధి)** వివాహితతో ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పరిచయం పెంచుకొని, చాటింగ్ చేస్తూ ఆమెను తనతో శారీరక సంబంధం పెట్టుకోవాలని పదేపదే వేధిస్తున్న నిందితుడిని మైలవరం పోలీసులు అరెస్ట్ చేశారు. మైలవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.కిషోర్ బాబు తెలిపిన వివరాల ప్రకారం పశ్చిమ గోదావరి జిల్లా, పోడూరు మండలం, పండితవల్లూరు గ్రామానికి చెందిన తోట కృష్ణ అనే వ్యక్తి మైలవరానికి చెందిన ఓ వివాహితతో ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పరిచయం పెంచుకొని, చాటింగ్ చేస్తూ ఆమెను తనతో శారీరక సంబంధం పెట్టుకోవాలని పదేపదే వేధిస్తున్నాడు. బాధితురాలు అతని కోరికలకు లొంగకపోవడం తో, సోషల్ మీడియాలో అందుబాటులో ఉన్న ఆమె ఫోటోలను మార్ఫింగ్ చేసి, నకిలీ (ఫేక్) ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలు సృష్టించి, ఆమెను బ్లాక్‌మెయిల్ చేయడం ప్రారంభించాడు. ఆ మార్ఫింగ్ ఫోటోలను మైలవరం ప్రాంతానికి చెందిన పలు వ్యక్తులు, పబ్లిక్ సోషల్ మీడియా ఖాతాలు, గ్రూపులకు పంపిస్తూ బాధితురాలిని తీవ్ర మానసిక వేదనకు గురిచేయడమే కాకుండా ఆమెను తన కోరికలకు ఒప్పించేందుకు ప్రయత్నించాడు. ఇంతటితో ఆగకుండా నిందితుడు తోట కృష్ణ గత రెండు రోజులుగా బాధితురాలి కదలికలపై నిఘా ఉంచి, మరో నేరానికి పాల్పడే ఉద్దేశంతో మైలవరం ప్రాంతాని కి వచ్చినట్లు విశ్వసనీయ సమాచారం అందిందని సిఐ కిషోర్ బాబు వెల్లడించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం,డిజిటల్ ఎవిడెన్స్, సీసీటీవీ విశ్లేషణ తదితర సాంకేతిక ఆధారాలను వినియోగించి నిందితుడి కదలికలను గుర్తించి అతడిని అదుపులోకి తీసుకొని అరెస్టు చేశామని తెలిపారు. బాధితురాలిపై సంభవించే ప్రమాదాన్ని ముందుగానే నివారించగలిగామన్నారు. అయితే దర్యాప్తులో నిందితుడికి ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా సహకరించినట్లు, నేరాన్ని ప్రోత్సహించినట్లు లేదా ఏ రూపంలోనైనా సహాయం చేసినట్లు తేలితే, అటువంటి వ్యక్తుల పై కూడా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకొని క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఈ కేసును అత్యంత వేగంగా, సాంకేతిక ఆధారాలతో ఛేదించి బాధితురాలిని రక్షించడం తో పాటు నిందితుడిని అరెస్టు చేసిన మైలవరం పోలీసుల పనితీరును పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజశేఖర్ బాబు(ఐపీఎస్) అభినందించి న్నట్లు సిఐ తెలిపారు.

## గురుదేవులు వేల్పులు

కన్పించే దైవాలు
ఇలలోన గురుదేవులు
చూపిస్తారు మార్గము
సరిదిద్దుతారు బ్రతుకులు
ప్రసాదిస్తారు జ్ఞానము
మార్చుతారు యోధలా
చేకూరు వరకు విజయము
ఉంటారు కనుపాపలా
ఎంచుకున్న వృత్తిలోన
వెలుగొందే రవిచంద్రులు
ఉపాధ్యాయులు భువిలోన
అందరికి స్ఫూర్తిదాతలు
చేతులెత్తి మ్రొక్కాలి
నిరంతరం గురువులకు



ఉన్నతంగా ఎదగాలి
మనసులను మురిపించాలి

-గద్వాల సోమన్న,
ఎమ్మిగనూరు,
సెల్ :9966414580

# ఉమ్మడి ఏపీలో తొలి బహులార్థ వైద్యశాలను అభివృద్ధి చేస్తాం..

## ● గుడివాడ పశు వైద్యశాలను పరిశీలించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



**గుడివాడ,జూలై 30 (వార్తాప్రభ) :** రైతులు, పశుపోషకుల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. పట్టణంలోని రావి వీరభద్రయ్య మెమోరియల్ బహుళార్థ పశు వైద్యశాలను ఎమ్మెల్యే రాము గురువారం పరిశీలించారు. ఆస్పత్రిలోని లేబరేటరీ, శస్త్ర చికిత్స గదులు, ఫార్మసీ తదితర విభాగాలను ఎమ్మెల్యే రాము క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆస్పత్రిలోని పలు విభాగాలతో పాటు ప్రధాన భవనం శిథిలావస్థకు చేరడాన్ని ఎమ్మెల్యే రాము గుర్తించారు. అనంతరం రికార్డులను పరిశీలించిన ఎమ్మెల్యే రాముకు ఆస్పత్రి విస్తీర్ణం, ప్రస్తుతం నెలకొన్న సమస్యలను అధికారులు వివరించారు. భవన మరమ్మత్తులకు అవసరమైన నిధుల వివరాలను పంచాయతీరాజ్ ఇంజనీర్లు ఎమ్మెల్యేకు నివేదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ స్వర్గీయ ఎన్టీఆర్ సీఎంగా ఉండగా ఏడు దశాబ్దాల క్రితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తొలి బహుళార్థ పశు వైద్యశాల గుడివాడలో ఏర్పాటు కావడం గుడివాడకు గర్వకారణమని పేర్కొన్నారు. అంతటి విశిష్టత కలిగిన ఆస్పత్రి నేడు శిథిలావస్థకు చేరడం బాధాకరమని ఆయన అన్నారు. ఆస్పత్రి అభివృద్ధికి ఇప్పటికే 30 లక్షల రూపాయల నిధులు మంజూరయ్యాయని, అయితే సమస్యల పరిష్కారానికి ఆ నిధులు సరిపోవని దృష్ట్యా సీఎస్ఆర్ నిధుల ద్వారా మరిన్ని నిధులు తీసుకువచ్చి ఆస్పత్రిని ఆధునీకరిస్తానని ఎమ్మెల్యే రాము స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి డీడీ డా. ఏ. మురళీకృష్ణ, ఏడీ డా. శ్రీనివాస్, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాస్, పంచాయతీరాజ్ ఏఈ సూరిబాబు, వెటర్నరీ వైద్యులు డా. రాజశేఖర్ రెడ్డి, డా. రామకృష్ణ, డా. శ్రీనివాస్, డా. హనుమంతరావు, అభివృద్ధి కమిటీ సభ్యులు గొర్ల శ్రీలక్ష్మి, గూడపాటి ప్రశాంతి, టిడిపి నాయకులతో పాటు ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా గురుపౌర్ణమి మహోత్సవములు





**గుడివాడ,జూలై 30 (వార్తాప్రభ) :** గౌరీ శంకరపురం లో వేంచేసి ఉన్న శ్రీ గౌరీ శంకర్ స్వామి వారి దేవస్థాన ఉపాలయమైన శ్రీ షిరిడి సాయి బాబా వారి మందిరంలో వార్షిక గురుపౌర్ణమి మహోత్సవములు అంగరంగ వైభవముగా నిర్వహించారు. ఉదయం ఐదు గంటల నుండి కాగడ హారతి విఘ్నేశ్వర పూజ మరియు 108 కలశములతో శ్రీ సాయి బాబా వారికి క్షీరాభిషేకము.. తదుపరి పుష్పాలతో పుష్పార్చన నీరాజనం మంత్రపుష్పము తీర్థ ప్రసాదం వినియోగం జరిగినది అని కార్యనిర్వహణాధికారి కందుల వేణుగోపాలరావు తెలిపారు. ముఖ్యంగా గుడివాడ పట్టణం నుండి శ్రీ సాయిబాబా వారి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి శ్రీ స్వామివారికి స్వహస్తాలతో క్షీరాభిషేకం నిర్వహించి.. పూజా కార్యక్రమంలో పాల్గొన్నారని ఆలయ అర్చక స్వామి గూడూరు రాజేష్ శర్మ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి చైర్మన్ నెరసు సుభాష్ చంద్రబోస్, కోడూరి నాగేశ్వరరావు ధర్మకర్తల మండల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**అన్నదాన కార్యక్రమం.. :** ఎన్టీఆర్ స్టేడియం వాకర్స్ క్లబ్ గుడివాడ వాకర్స్ ఇంటర్నేషనల్ 204 డిస్టిక్ క్యాబినెట్ సెక్రటరీ అర్జా ప్రసాద్, శ్రీమతి లక్ష్మి, దంపతులు.. గౌరీశంకరపురము లోని చిన్న శివాలయం నందు (ఆఖరి) గురువారం రోజున అన్నదాన కార్యక్రమానికి 5,116/- & బొప్పన కుటుంబరావు 2,116/- లు ఈవో కందుల వేణుగోపాల్ అందజేశారు. ఈకార్యక్రమంలో.. శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ లింగం చిట్టిబాబు, ముఖ్య అతిథిగా వాకర్ ఇంటర్నేషనల్ 204 డిస్టిక్ గవర్నర్ లోయ ఈశ్వర వెంకటేశ్వరరావు, క్యాబినెట్ ట్రెజరర్ మెరుగుమాల శివరామకృష్ణ, చందన వేణు, పొన్నూరు సత్యనారాయణ, కొమరవోలు రామకృష్ణ తమ్మినేని రామ్మోహన్, కందిపల్లి సూర్యనారాయణ, ఎన్టీఆర్ స్టేడియం వాకర్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గుడివాడలో ఘనంగా 'చెన్నై లవ్ స్టోరీ' సక్సెస్ వేడుకలు..

## ● జీ3 థియేటర్లో సందడి చేసిన హీరో కిరణ్ అబ్బవరం.. చిత్ర యూనిట్



**గుడివాడ,జూలై 30 (వార్తాప్రభ) :** సినీ, రాజకీయ రంగాల్లో ఎంతో ప్రాముఖ్యత కలిగిన గుడివాడ రావడం తనకు సంతోషంగా ఉందని ప్రముఖ హీరో కిరణ్ అబ్బవరం అన్నారు. పట్టణం లో 'చెన్నై లవ్ స్టోరీ' చిత్ర యూనిట్ గురువారం సందడి చేసింది. చిత్రం ప్రదర్శితమవుతున్న జీ3 సింధూర థియేటర్ కు హీరో కిరణ్ అబ్బవరం ఇతర చిత్ర బృందం చేరుకోగానే అభిమానులు పెద్ద ఎత్తున కేరింతలు కొట్టారు. అనంతరం థియేటర్ స్క్రీన్ వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపైకి చేరుకున్న హీరో కిరణ్ అబ్బవరం, కథానాయిక గౌరీ ప్రియ, దర్శకుడు రవి అబ్బూరి ప్రేక్షకులకు, అభివాదాలు చేయగా, అభిమానులు గజమాలలతో హీరో, హీరోయిన్లను ఘనంగా సత్కరించారు. విజయోత్సవ వేడుకల్లో భాగంగా హీరో కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ మంచి చిత్రంతో వచ్చిన తమను ఆశీర్వదించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. రాయలసీమలో పుట్టిన తాను గుడివాడ గురించి సినీ, రాజకీయ పరంగా అనేకసార్లు విన్నానని, అలాంటి ప్రాముఖ్యత కలిగిన గుడివాడకు తొలిసారి రావడం ఆనందంగా ఉందని చెప్పారు. ఆప్యాయంగా స్వాగతం పలికిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. కథానాయిక గౌరీ ప్రియ మాట్లాడుతూ తాను చేసిన పాత్రను ఆదరించిన ప్రేక్షకులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. విజయోత్సవ వేడుకల్లో చిత్ర దర్శకుడు రవి అబ్బూరి, ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, థియేటర్ యజమాని నందిపాటి పద్మారెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్ రాజా, కూటమి నాయకులతో పాటు చిత్ర యూనిట్ సభ్యులు, పెద్ద సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

# గుడివాడ రూరల్ పాఠశాలల్లో అగ్ని భద్రత అవగాహన కార్యక్రమాలు

## ● గుడివాడ అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు మాక్‌డ్రిల్‌లు, ప్రాణరక్షణపై ప్రత్యేక శిక్షణ..




**గుడివాడ,జూలై 30 (వార్తాప్రభ) :** విద్యార్థుల్లో అగ్ని భద్రతపై అవగాహన పెంపొందించి, అత్యవసర పరిస్థితుల్లో ధైర్యంగా, సమయస్పూర్తితో వ్యవహరించే నైపుణ్యాలను పెంపొందించే లక్ష్యంతో గుడివాడ రూరల్ మండలంలోని మూడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో గుడివాడ అగ్నిమాపక కేంద్రం ఆధ్వర్యంలో గురువారం అగ్ని భద్రత అవగాహన కార్యక్రమాలు, మాక్‌డ్రిల్‌లు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మోటూరు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చౌటపల్లి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పర్నాస పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులకు అగ్నిప్రమాదాల కారణాలు, వాటి నివారణ చర్యలు, విద్యుత్ భద్రత, గ్యాస్ లీకేజీ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అత్యవసర పరిస్థితుల్లో సురక్షితంగా బయటపడే మార్గాలపై సమగ్ర అవగాహన కల్పించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని అగ్ని భద్రతకు సంబంధించిన పలు సందేహాలను అధికారులను అడిగి నివృత్తి చేసుకున్నారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థుల్లో ధైర్యం, అప్రమత్తత, సామాజిక బాధ్యతను పెంపొందించడంతో పాటు ప్రమాదాల సమయంలో ప్రాణాలను రక్షించే సామర్థ్యాన్ని పెంచుతాయని పాఠశాల ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు.

# మానవ అక్రమ రవాణా నిర్మూలన అందరి బాధ్యత



**గుడివాడ,జూలై 30 (వార్తాప్రభ) :** గురువారం మానవ అక్రమ రవాణా నివారణా దినోత్సవం సందర్భంగా గుడివాడ అడిషినల్ జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కుమారి అరుంధతి గారు స్థానిక గీతాభవన్ రోడ్డులోని గాంధీ మున్సిపల్ హై స్కూల్ నందు మండల లీగల్ సర్వీసెస్ ఆథారిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి అరుంధతి మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా గురించి విద్యార్థులందరూ తెలుసుకోవాలని, తెలియని వారు ఎవరైనా చాక్లెట్లు, బిస్కెట్లు మరియు మీకు బహుమతులు ఇసామని చెప్పి తీసుకెళ్ళినప్పుడు వారి వెంట వెళ్ళరాదని పూర్తి సమగ్రతతో ఉండాలని తెలియజేసారు. అలాగే సమాజంలో జరిగే బాల్య వివాహాలు ఆరికట్టాలనీ.. బాల్య కార్మిక వ్యవస్థ పట్ల కూడ ప్రత్యేక నిఘా ఉండాలనీ పేర్కొన్నారు. ప్రత్యేకంగా విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ చట్టాల పట్ల అవగాహన తప్పనిసరిగా ఉండాలని, ప్రతి ఒక్కరూ ఇప్పటి నుండే ఉన్నత స్థాయికెదగడానికి ప్రత్యేక కార్యాచరణ కలిగి ఏర్పరచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శివనాగేశ్వరీ, గుడివాడ వన్ టౌన్ ఎస్సై సత్యనారాయణ, న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# బిసిల హక్కుల సాధనకై పోరాడదాం.. ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద మహా ధర్నా..

## ● కృష్ణా జిల్లా నుంచి నాయకత్వం వహించిన గూడవల్లి



**పెడన,జూలై 30 (వార్తాప్రభ) :** ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద బీసీల హక్కుల సాధనకై జాతీయ బిసి సంక్షేమ సంఘంమహా ధర్నా నిర్వహించింది. ధర్నా కార్యక్రమానికి జాతీయ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య రాష్ట్ర అధ్యక్షుడు వై నాగేశ్వరరావు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వై నూకానమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ కుల గణన చేపట్టాలని,చట్ట సభల్లో బీసీలకు తగిన రిజర్వేషన్ లు కల్పించాలని పార్లమెంట్లో ప్రత్యేక బీసీ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించాలని దేశవ్యాప్తంగా సమగ్ర కులగణన ( జన గణన ) నిర్వహించాలని, బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జంతర్ మంతర్ వద్ద ధర్నా లోజాతీయ బిసి సంక్షేమ సంఘం కృష్ణా జిల్లా అధ్యక్షులు గూడవల్లి. కృష్ణార్జునరావు ఆధ్వర్యంలో జిల్లా నుండి 40 మంది పాల్గొన్నారు రాష్ట్ర ప్రచార కార్యదర్శి తాతా విట్టల్ జిల్లా నాయకులు బుర్ర కాశి వేముల వెంకట ప్రసాద్ వీరంకి శ్రీనివాసు పిచ్చుక ప్రసాద్ సాంబశివరావు సురగని బ్రహ్మం బంగార్రాజు తదితరులు పాల్గొన్నారు

# అక్రమ రవాణా ముఠాల లక్ష్యం ఇప్పుడు మన బాలల కలలు..

## ● ప్రతి కుటుంబం అప్రమత్తంగా ఉండాలి ● ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ వేటుకూరి ఎ.వి.ఎస్. సూర్యనారాయణ రాజు




**విజయవాడ,జూలై 30 (వార్తాప్రభ) :** "మానవ అక్రమ రవాణా అనేది ఇక సరిహద్దులు దాటి జరిగే నేరం మాత్రమే కాదు... మన ఇళ్లలోని మొబైల్ ఫోన్లలోకి, సోషల్ మీడియా ఖాతాల్లోకి, ఉద్యోగ ప్రకటనల రూపంలోకి చొరబడిన అత్యంత ప్రమాదకరమైన సంఘటిత నేరం. మన పిల్లల కలలు, యువత భవిష్యత్తు, కుటుంబాల విశ్వాసాన్ని లక్ష్యంగా చేసుకున్న ఈ ముఠాలను ఎదుర్కోవాలంటే ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి. ఒక చిన్నారిని లేదా యువకుడిని అక్రమ రవాణా నుంచి రక్షించడం అంటే ఒక జీవితాన్ని, ఒక కుటుంబాన్ని, ఒక భవిష్యత్తును కాపాడినట్టే" అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ వేటుకూరి ఏ.వి.ఎస్. సూర్యనారాయణ రాజు పేర్కొన్నారు. ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ మరియు హెల్ప్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో విజయవాడ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో కమిషన్ చైర్‌పర్సన్ వేటుకూరి ఎ.వి.ఎస్. సూర్యనారాయణ రాజు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా హెల్ప్ సంస్థ, మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సంయుక్తంగా మానవ అక్రమ రవాణా పై రూపొందించిన గోడ పత్రిక (వాల్ పోస్టర్స్) ను కమిషన్ చైర్‌పర్సన్ వేటుకూరి ఎ.వి.ఎస్. సూర్యనారాయణ రాజు, కమిషన్ సభ్యులు తో పాటు హెల్ప్ కార్యదర్శి నిమ్మరాజు రామ మోహన్ సంయుక్తంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్‌పర్సన్ వేటుకూరి ఎ.వి.ఎస్. సూర్యనారాయణ రాజు మాట్లాడుతూ, ప్రస్తుతం మానవ అక్రమ రవాణా పద్ధతులు పూర్తిగా మారిపోయాయని తెలిపారు. ఒకప్పుడు ప్రత్యక్షంగా జరిగే అక్రమ రవాణా ఇప్పుడు నకిలీ ఉద్యోగ ప్రకటనలు, అధిక వేతనాల హామీలు, సోషల్ మీడియా పరిచయాలు, ఆన్‌లైన్ ప్రేమ ఉచ్చులు, విదేశీ ఉద్యోగ అవకాశాల పేరుతో జరిగే సైబర్ ఆధారిత నేరంగా మారిందన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆయుధంగా మార్చుకున్న అక్రమ రవాణా ముఠాలను ఎదుర్కోవాలంటే డిజిటల్ అవగాహన, సైబర్ భద్రతపై ప్రజల్లో చైతన్యం అత్యంత అవసరమని పేర్కొన్నారు. భారత రాజ్యాంగం ప్రతి చిన్నారికి కల్పించిన హక్కులు రాష్ట్రంలోని ప్రతి బిడ్డకు అందేలా చేయడంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ పూర్తిగా కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ లక్ష్యంతో రాష్ట్ర వ్యాప్తంగా నిరంతరం పర్యవేక్షణ, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. "బాల సంవాద్" కార్యక్రమాల ద్వారా పిల్లల అభిప్రాయాలను తెలుసుకుంటూ, జిల్లా మరియు గ్రామ స్థాయిలో బాలల రక్షణ వ్యవస్థలను మరింత బలోపేతం చేస్తున్నామని చెప్పారు. అలాగే బాలల సంక్షేమ పథకాల అమలును పర్యవేక్షిస్తూ, బాలల అక్రమ రవాణా, బాల కార్మిక వ్యవస్థ, బాల్య వివాహాలు, బాలలపై లైంగిక దాడుల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. ప్రభుత్వ శాఖలు, పోలీసు శాఖ, బాలల సంక్షేమ కమిటీలు, జువెనైల్ జస్టిస్ బోర్డులు , జిల్లా బాలల రక్షణ విభాగాలు , విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలతో సమన్వయంగా పనిచేస్తూ ప్రతి చిన్నారి సురక్షితమైన, గౌరవప్రదమైన బాల్యాన్ని అనుభవించేలా కమిషన్ కృషి కొనసాగిస్తోందని ఆయన పేర్కొన్నారు. హెల్ప్ సంస్థ కార్యదర్శి నిమ్మరాజు రామమోహన్ మాట్లాడుతూ ఇటీవల సింగపూర్‌లో ఉద్యోగాలు కల్పిస్తామని నమ్మించి ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పలువురు యువతను మయన్మార్‌కు తరలించి, అక్కడ సైబర్ స్కామ్ కేంద్రాల్లో బలవంతంగా పనిచేయించిన సంఘటనను ప్రస్తావిస్తూ, అది కేవలం సైబర్ నేరం మాత్రమే కాదని, అంతర్జాతీయ మానవ అక్రమ రవాణా ముఠాలు అమాయక యువత కలలను ఎలా దోపిడీ చేస్తున్నాయో చూపించే అత్యంత విషాదకర ఉదాహరణ అని పేర్కొన్నారు. "మంచి భవిష్యత్తు కోసం ప్రారంభమైన ప్రయాణం చివరకు భయం, బానిసత్వం, దోపిడీగా మారడం ప్రతి కుటుంబానికి గట్టి హెచ్చరిక" అని ఆయన అన్నారు. విదేశీ ఉద్యోగాలు, అధిక వేతనాలపై వచ్చే ప్రకటనలను నమ్మే ముందు పూర్తి స్థాయిలో ధృవీకరించుకోవాలని యువతకు సూచించారు. ఈ కార్యక్రంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు ఉండవల్లి గాంధీ బాబు, వెంకట పద్మలత, చల్లా మధుసూధన రావు, హెల్ప్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ వి. భాస్కర రావు, కమ్యునికేషన్ ఆఫీసర్ అనురాధ తో పాటు షుమారు 60 మందికి పైగా యువత, మహిళలు, విముక్తి సభ్యులు, వివిధ స్వచ్ఛంద సంస్థ ల ప్రతినిధులు పాల్గొన్నారు....

# కాలానికి అనుగుణంగా గర్భిణీ (బాలింతలు) తగు జాగ్రత్తలు తీసుకోవాలి..



**గుడివాడ,జూలై 30 (వార్తాప్రభ) :** మారుతున్న కాలానికి అనుగుణంగా గర్భిణీ బాలింతలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని డా. గోర్జి (బొడ్డకాయల) రమ సత్య దివ్య పేర్కొన్నారు. గుడివాడ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గర్భిణీ స్త్రీలు, బాలింతలకు పోషకాహార అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆమె పాల్గొని ప్రసంగించారు. స్థానిక నాగవంపాడు అప్పర్ ప్రైమరీ పాఠశాలలో గర్భిణీ స్త్రీలు, బాలింతలకు పోషకాహార అవగాహన కార్యక్రమంలో డా. దివ్య మాట్లాడుతూ ప్రస్తుత కాలమాన పరిస్థితులను బట్టి ఆహార నియమాలను పాటిస్తూ తల్లికి, శిశువుకు అవసరమైన విటమిన్లతో కూడిన మందులు వాడుకుంటూ, పోషక విలువలో ఆహారాన్ని తీసుకోవాలన్నారు. ప్రోటీన్, కార్బోహైడ్రేట్, విటమిన్లు, ఖనిజాలు, జీర్ణ క్రియకు సహాయపడే పీచు పదార్థాలు అనగా కూరగాయలు, పండ్లు, తృణదాన్యాలను తప్పనిసరిగా వాడాలి అన్నారు. అవగాహనలో పాల్గొన్న గర్భిణీ బాలింతలకు పప్పు ఉండలు, పాలు, గుడ్లు, రసుకులతో కూడిన కిట్లను పంచారు. రోటరీ అధ్యక్షులు గుళ్లపల్లి కిరణ్ బాబు, కార్యదర్శి గండు నరేష్, కోశాధికారి కొల్లి శ్రీనివాసరావు, రొటేరియన్లు డా. గోర్జి పృధ్వి, అడుసుమిల్లి సుబ్రమణ్యం, ఏ జే ప్రసాద్, బాలవికాస అభివృద్ధి ప్రాజెక్టు ఇన్చార్జి అధికారి ఏ. జయంతి అంగన్వాడీ ఉపాధ్యాయినులు వాణిశ్రీ, వి దివ్య, ఎస్ సక్కుబాయి, ఎస్ మాలతి తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ టెట్‌కు కాకినాడ జిల్లాలో పకడ్బందీ ఏర్పాట్లు

## ● 10,620 మంది అభ్యర్థులకు 5 పరీక్షా కేంద్రాలు ● కలెక్టర్ హరేంధిర ప్రసాద్



**కాకినాడ, జూలై 30 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ అర్హత పరీక్ష (ఏపీ టెట్)ను జిల్లాలో ఎలాంటి అవాంతరాలు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. ఆగస్టు 5 నుంచి 21 వరకు జరిగే టెట్ పరీక్షల ఏర్పాట్లపై గురువారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా 10,620 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకానుండగా, కంప్యూటర్ ఆధారిత పరీక్షల కోసం ఐదు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కాకినాడ అచ్చుతాపురంలోని ఐయాన్ డిజిటల్ జోన్‌లో 4,300 మంది, రాయుడుపాలెం జంక్షన్‌లోని సాఫ్ట్ టెక్నాలజీస్‌లో 4,400 మంది, సూరంపాలెంలోని ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌లో 530 మంది, ఆదిత్య యూనివర్సిటీలో 540 మంది, ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో 850 మంది పరీక్షలు రాయనున్నారని వెల్లడించారు. ప్రతిరోజూ రెండు సెషన్లలో పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మొదటి సెషన్ ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, రెండో సెషన్ మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతుందని చెప్పారు. ప్రతి పరీక్షా కేంద్రంలో నిరంతర విద్యుత్ సరఫరా, ప్రతి కంప్యూటర్‌కు యూపీఎస్, ప్రత్యామ్నాయంగా జనరేటర్ తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 163 అమలు చేయడంతో పాటు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి శాంతిభద్రతలు కట్టుదిట్టంగా నిర్వహించాలని సూచించారు. ఫ్లయింగ్ స్క్వాడ్లు పరీక్షల నిర్వహణను నిరంతరం పర్యవేక్షించాలని పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాలకు మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించబోమని తెలిపారు. ప్రతి కేంద్రంలో ప్రథమ చికిత్స సదుపాయం, అంబులెన్స్ ఏర్పాటు చేయాలని వైద్యశాఖకు, అభ్యర్థుల రాకపోకలకు అనుగుణంగా ప్రత్యేక బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. అభ్యర్థులు తప్పనిసరిగా ఒరిజినల్ గుర్తింపు కార్డు వెంట తీసుకురావాలని తెలిపారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి పిల్లి రమేష్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అమరావతి ఛాంపియన్ షిప్ నియోజకవర్గ స్థాయిలో బిజికె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల



**పెడన,జూలై 30 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గం గూడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుచున్న అమరావతి ఛాంపియన్ షిప్ 2026 అండర్ 17 బాల బాలికల అథ్లెటిక్స్ పోటిలలో బాలురు విభాగంలో పెడన బి.జి.కె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10 వ తరగతి విద్యార్థి వి లోకేష్ 100 మీటర్ల పరుగు పందెంలో మొదటి స్థానం 10 వ తరగతి విద్యార్థి వై.కె.టి . అరవింద్ రెండవ స్థానం సాధించారు.బాలికల విభాగంలో 10వ తరగతి విద్యార్థిని వి. సిరి హై జంప్ నందు రెండవ స్థానం,800 మీటర్ల పరుగు పందెంలో 8వ తరగతి విద్యార్థిని కీర్తి రెండవ స్థానం సాధించి గుడివాడ నందు జరగబోయే జిల్లా ఆటలు పోటిలకు పెడన నియోజకవర్గ తరుపున ఎంపికైనారు. వీరే కాకుండా గుడివాడ నందు జరగబోయే అండర్ 17 ఆటల పోటీలకు ఈ పాఠశాల విద్యార్థులు వాలీబాల్ టిం నకు ఒకరు షటిల్ బ్యాడ్మింటన్ నకు ముగ్గురు కబడ్డీ టీం నకు నలుగురు, ఖో ఖో టీం నందు 8 మంది బాలురు తోమ్మిది మంది బాలికలు ఎంపికైనారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు లంకా ఇందిర విద్యార్థులను మరియు వీరికి శిక్షణనిచ్చిన వ్యాయామోపాధ్యాయులు ఇస్మాయిల్ ఉషశ్రీ ని అభినందించారు.

# ముచ్చర్ల పి ఎ పి ఎస్ లో డి ఎ పి ఎరువుల పంపిణీ



**పెడన,జూలై 30 (వార్తాప్రభ) :** రైతులకు సాగు సీజన్‌లో అవసరమైన డి ఎ పి ఎరువులను సకాలంలో అందించాలనే లక్ష్యంతో పెడన మండలం ముచ్చర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో డి ఎ పి ఎరువుల పంపిణీ కార్యక్రమం పి ఎ సి ఎస్ చైర్‌పర్సన్ మోటేపల్లి సురేష్ ఆధ్వర్యంలో గురువారం జరిగింది. కూటమి ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా సకాలంలో ఎరువులు అందుబాటులో ఉంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టిందని సురేష్ అన్నారు. రైతు సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తూ అవసరమైన సహకారం అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు సభ్యులు రైతులు సహకార సంఘం సిబ్బంది పాల్గొన్నారు.

# వెట్టి చాకిరి నిర్మూలన ప్రచారం ప్రారంభం




**కాకినాడ,జూలై 30 (వార్తాప్రభ) :** వెట్టిచాకిరి నిర్మూలనకు చేంజెస్ స్వచ్ఛంద సంస్థ ఎంతో పని చేస్తుందని ఆ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్లు కె.పుష్ప కుమార్, పి. దుర్గా భవానిలు తెలిపారు.ఈ సందర్భంగా వారు కాకినాడలో జిల్లా కలెక్టరు కార్యాలయంలో కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి సిహెచ్.వెంకటలక్ష్మి చాంబర్లో వెట్టిచాకిరి నిర్మూలన సంబంధించిన ప్రచార పత్రం, బ్యానర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పుష్ప కుమార్ దుర్గాభవాని మాట్లాడుతూ వెట్టిచాకిరి నిర్మూలనకు ప్రభుత్వం కృషి చేస్తుందని అందులో భాగంగా తన వంతు సహకరిస్తున్నట్లు చెప్పారు. గురువారం నుంచి వెట్టి చాకిరి నిర్మూలనపై ఉధృతస్థాయిలో ప్రచారం చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అకౌంటెంట్ సూరాడ శివ,ఎగ్జిక్యూటివ్ కార్యదర్శి జి. రాంబాబు, కె .సరళ కుమారి, ఎం. నాగదుర్గ, పి.సరోజ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు చట్టాలపై అవగాహన అవసరం

**- ట్రిబుల్ ఐటీ లో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఓ అనూష**





**నూజివీడు,జూలై 30 (వార్తాప్రభ) :** విద్యార్థి దశ నుంచే విద్యార్థులు చట్టాలపై, న్యాయ వ్యవస్థపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని నూజివీడు మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఒ. అనూష గారు పిలుపునిచ్చారు. ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని నూజివీడు ట్రిపుల్ ఐటీ కళాశాలలో బుధవారం సాక్ ఆడిటోరియంలో ప్రత్యేక న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన న్యాయమూర్తి ఒ. అనూష గారు మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా నిరోధక చట్టాలు, పోక్సో చట్టం, మరియు 'గుడ్ టచ్ – బ్యాడ్ టచ్' లపై విద్యార్థులకు వివరంగా అవగాహన కల్పించారు. సమాజంలో జరుగుతున్న నేరాల పట్ల విద్యార్థులు, ముఖ్యంగా బాలికలు అప్రమత్తంగా ఉండాలని, చట్టపరమైన హక్కులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ న్యాయవాది ఎస్.కే.డి. ప్రసాద్ విద్యార్థులకు అవసరమైన వివిధ చట్టపరమైన అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసీసీ ప్రిసైడింగ్ ఆఫీసర్ డాక్టర్ డి. నాగర్జున దేవి, డిఎస్డబ్ల్యూ & ఐసీసీ కన్వీనర్ డాక్టర్ టి. దుర్గా భవాని, డిఎస్డబ్ల్యూ & ఐసీసీ మెంబర్ డాక్టర్ ఎల్. రాజేష్, కాలేజీ అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు విశేషంగా పాల్గొన్నారు.

# నూజివీడులో వైభవంగా గురుపూర్ణిమ మహోత్సవం: సీనియర్ న్యాయవాదులకు ఘన సత్కారం..



**నూజివీడు,జూలై 30 (వార్తాప్రభ) :** న్యాయవాది పరిషద్ నూజివీడు 15వ అదనపు జిల్లా కోర్టు యూనిట్, కృష్ణా జిల్లా యూనిట్ సంయుక్త ఆధ్వర్యంలో గురుపూర్ణిమ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించబడింది. ఈ వేడుకల్లో భాగంగా న్యాయ రంగంలో సుదీర్ఘకాలంగా సేవలు అందిస్తూ, ఆదర్శప్రాయంగా నిలిచిన నూజివీడు బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాదులు పరిమిశెట్టి కరుణాకర్, గంగవల్లి రాంబాబు లను దుశ్శాలువాలతో, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ గురుపూర్ణిమ ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులకు గురువు ఎంత ముఖ్యమో, జూనియర్ న్యాయవాదులకు సీనియర్ లాయర్లు అంతటి మార్గదర్శకులని పేర్కొన్నారు. సీనియర్ల అనుభవాలు, వారు అందించిన దిశానిర్దేశం న్యాయ వృత్తిలో ఎంతో ఉపయోగపడతాయని కొనియాడారు. ఈ కార్యక్రమం ద్వారా సీనియర్ల సేవలను గౌరవించడంతో పాటు, న్యాయవాద వృత్తిలోని విలువలు, ఐక్యతను చాటిచెప్పారని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా న్యాయవాది పరిషద్ అధ్యక్షుడు వై. హరిబాబు, నూజివీడు న్యాయవాది పరిషద్ అధ్యక్షుడు రామినేని రామకృష్ణ, నూజివీడు న్యాయవాది పరిషద్ జనరల్ సెక్రెటరీ చింత తేజచంద్, కృష్ణా జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ పి. అనిరుధ్, నూజివీడు బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాది పరిషద్ ప్రతినిధులు, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# యాదవ కుల పర్యాయ పదాల తో ఉన్న వారిని జన గణన లో "యాదవ్" గా నమోదు చేయాలి..

**● అఖిల భారత యాదవ మహాసభ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలు ఎస్ మహేశ్వరి**







**హైదరాబాద్,జూలై 30 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ లో"యాదవ" కుల పర్యాయ పదాలతో ఉన్నవారిని జనగణలో "యాదవ్"గా నమోదు చేయమని అఖిలభారత యాదవ మహాసభ డిమాండ్ చేస్తుంది. ఈ మేరకు సెన్సస్ ఆపరేషన్స్ ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ జె.నివాస్ కు అఖిల భారత యాదవ మహాసభ నాయకులు గురువారం ఉదయం హైదరాబాద్, కోఠీ కేంద్రీయ సదన్ లోనీ ఆంధ్రప్రదేశ్ జన గణన నిర్వహణ కార్యాలయం లో డైరెక్టర్ జే నివాస్ ను అఖిల భారత యాదవ మహాసభ ప్రతినిధి బృందం రాష్ట్ర అధ్యక్షురాలు ఎస్ మహేశ్వరి నేతృత్వంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. జనగణన లో భాగమైన కులగణన లో వివిధ పేర్లతో ఉన్న యాదవుల ను ఒకే పేరు తో "యాదవ్" గా నమోదు చేయాలని జాతీయ నాయకత్వం ఆదేశాల మేరకు అఖిల భారత యాదవ మహాసభ నాయకులు డైరెక్టర్ ను కోరారు. భారతదేశంలో పురాతన కాలం నుంచి పేరెన్నికగన్న కులాలలో యాదవ జాతి చాలా ముఖ్యమైనదనీ వారు తెలిపారు. యాదవులు వివిధ ప్రాంతాలలో, వివిధ పేర్ల తో పిలవబడుతూ, నేటికీ సంచార జాతులు గా, అర్ధ సంచార జాతులుగా పశు పోషణ, వ్యవసాయం పాల ఉత్పత్తి జీవనధారం గా కలిగి కుల వృత్తి ని సంప్రదాయం గా కొనసాగిస్తున్నారని వారు వివరించారు. గొల్ల కురుబ, గంగిరెడ్డుల, కటిక కాడు గొల్ల, మందడి వంటి పేర్లతో పిలవబడుచున్న యదవులను ఒకే పదం గా "యాదవ్" ఉండేటట్లు, పిలవబడే పేరును బ్రాకెట్ లో ఉండేటట్లు గా జనగణన ఫార్మాట్ ను రూపొందించుటకు తగు చర్యలు గైకొనాలని, ఈ విషయం జాతీయ జన గణన అధికారులతో చర్చించాలని వారు కోరారు. 1931 లో మద్రాస్ ప్రెసిడెన్సీ వారు ఇచ్చిన జీవో 5240 ననుసరించి యాదవులను ఒకే పేరు తో గుర్తించాలన్నారు. స్వాతంత్ర్యానంతరం భారత ప్రభుత్వం దేశ వ్యాప్తం గా గుర్తించిన విధంగా 29 భాగాలు గా ఉన్న యాదవుల ను ఒకే పదం తో ఈ కులగణన లో యాదవ్ గా మాత్రమే పరిగణించాలని అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ మహేశ్వరి యాదవ్ కోరారు. ఈ కార్యక్రమం లో అఖిల భారత యాదవ మహాసభ శతాబ్ది ఉత్సవముల రాష్ట్ర అధ్యక్షులు బొట్లా రామారావు యాదవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దొడ్డక ఆంజనేయ మూర్తి యాదవ్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఎన్ నాగ మల్లేశ్వరి యాదవ్, యువజన నాయకులు డాక్టర్ ఉమాపతి యాదవ్ తదితరులు లు పాల్గొన్నారు.

# ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తాం-ఎమ్మెల్యే గద్దె రామమోహన్..



**విజయవాడ కృష్ణలంక,జూలై 30 (వార్తాప్రభ) :** ఎన్నికలకు ముందు కూటమి పార్టీ నాయకులు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేస్తామని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామ మోహన్ చెప్పారు. తూర్పు నియోజకవర్గ పరిధిలోని 3 వ డివిజన్ కరెన్సీనగర్ ఆంజనేయ స్వామి గుడి ఏరియాలో 'డోర్–టు–డోర్' టీడీపీ కార్యక్రమం గురువారం ఉదయం జరిగింది. తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ హాజరై ఇంటింటికి వెళ్ళి కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి తెలియ జేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామ మోహన్ మాట్లాడుతూ తూర్పు నియోజకవర్గంలో చాలా ఉత్సాహపూరిత వాతావరణంలో డోర్–టు–డోర్ తెలుగుదేశం పార్టీ కార్యక్రమం జరుగుతోందని అన్నారు. ప్రతి ఇంటికి వెళ్ళి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి ఒక్కొక్క ఇంటి దగ్గర మూడు నిమిషాల సమయం కేటాయించి ప్రజలకు వివరిస్తున్నామన్నారు. సూపర్ సిక్స్ పథకాల్లో ఇప్పటికే ఐదు పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని చెప్పారు. ఆడ పిల్లలకు నెలకు రూ.1500 ఇచ్చే పథకం ప్రభుత్వం నిధులు సమీకరించుకుని త్వరలో అమలు చేస్తామన్నారు. ఈ విషయాలను కూడా ప్రజలకు అర్థం అయ్యేలా వివరిస్తున్నామని చెప్పారు. ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని జిల్లాకు పరిమితం కాకుండా రాష్ట్రం మొత్తం ప్రయాణించే అవకాశం కల్పించామన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలు ఉచితంగా రాష్ట్రం మొత్తం ప్రయాణిస్తున్నారని, ఇప్పటికే 97 కోట్ల టికెట్ల ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచితంగా అందచేసినట్లు లెక్కలు తెలియజేస్తున్నాయన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం హయంలో చేసిన ఆర్థిక విధ్వంసం వల్ల సంక్షేమ పథకాల అమలు కొంత కష్టంగా మారినా, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లు సమర్థవంతంగా పాలన చేస్తూ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన చెప్పారు. ప్రభుత్వం నిధులు సమీకరించుకుంటూ అన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ముందుకు వెళుతున్నామని చెప్పారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామ మోహన్ చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గద్దె రమేష్, తాడి బాబూరావు, యలమంచిలి పండు, దయాల శీరీషా గాంధీ, గుళ్లపల్లి నారాయణరావు, వి.కృష్ణప్రసాద్, గుత్తికొండ కృష్ణ మోహన్, బండి సాయి కొమలి,. గల్లా రవి రవి.శివలక్ష్మి, రాగాని సాయి, గుంజా ఏసు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువత బంగారు భవిష్యత్తుకు భరోసా

**కె.వి.ఆర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్మెంట్ కరస్పాండెంట్ కె.వి.ఆర్**





**విస్సన్నపేట,జూలై 30 (వార్తాప్రభ) :** విద్యాసంస్థల సముదాయాల పేట విస్సన్నపేట శిఖలో మరియొక సౌగంధికా పుష్పం( హోటల్ మేనేజ్మెంట్) తురుముకోవడం జరిగిందని కెవిఆర్ విద్యాసంస్థల అధినేత కే వెంకటేశ్వరరావు అలియాస్ కెవిఆర్ మీడియా సమావేశంలో తెలియజేశారు. నిరుద్యోగ యువత బంగారు భవిష్యత్తుకు మహోన్నతమైన భరోసా హోటల్ మేనేజ్మెంట్ అని ఆయన అన్నారు. పదో తరగతి ఉత్తీర్ణతతో హోటల్ మేనేజ్మెంట్ శిక్షణ ద్వారా జాబు సాధించవచ్చని చెప్పారు. అడ్వాన్సుడ్ డిప్లమా ఇన్ హోటల్ మేనేజ్మెంట్ (ఏ డి హెచ్ ఎం ), డిప్లమా ఇన్ హోటల్ మేనేజ్మెంట్ (డిహెచ్ఎం ), డిప్లమా ఇన్ ఫుడ్ ప్రొడక్షన్( డి ఎఫ్ పి ) పీజీ డిప్లమా ఇన్ హోటల్ మేనేజ్మెంట్( పి జి హెచ్ ఎం ) తదితర కోర్సుల ద్వారా దేశ విదేశాలలో ఉద్యోగాలు సాధించవచ్చని ఆర్థిక ఎదుగుదలకు బంగారు భవిష్యత్తుకు కె.వి.ఆర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్మెంట్ వారధిగా గ్రాండ్ వెల్కమ్ చెబుతుందని ఆయన చెప్పారు. పదవ తరగతి ఇంటర్మీడియట్ డిగ్రీ పాస్ ఆర్ ఫెయిల్ క్వాలిఫికేషన్ అనుసంధానంగా తమ వద్ద హోటల్ మేనేజ్మెంట్ కోర్సులు ఉన్నాయని ఆయన తెలియజేశారు. మరిన్ని వివరాలకు 9912468775, 958183 665 5, 99124 68658 నంబర్లకు సంప్రదించవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులతో పాటు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# "అభివృద్ధి--సంక్షేమం" కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

**● ప్రజల ముంగిటకు రెండేళ్ల పాలన విజయాలు**

**● 9వ వార్డులో ఇంటింటా కరపత్రాల పంపిణీ చేసిన ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**



**నందిగామ,జూలై 30 (వార్తాప్రభ) :** అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. గురువారం పట్టణ పరిధిలోని 9వ వార్డు ముక్కపాటి కాలనీలో కూటమి నేతలతో కలిసి 'అభివృద్ధి––సంక్షేమానికి రెండేళ్ల నమ్మకం.. కూటమి ప్రభుత్వం' కార్యక్రమంలో భాగంగా కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో సాధించిన సంక్షేమ విజయాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ రూపొందించిన కరపత్రాలను ఎమ్మెల్యే సౌమ్య ఇంటింటికీ తిరిగి ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రజలను నేరుగా కలుసుకుని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ప్రజలకు అందుతున్న ప్రయోజనాలు, రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రజల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. గత పాలకుల నిర్వాకంతో రాష్ట్రం అన్ని రంగాల్లో వెనుకబడిపోయిందని, అభివృద్ధి కుంటుపడి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఎమ్మెల్యే విమర్శించారు. రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి పథంలో నడిపించేందుకు విజనరీ లీడర్ నారా చంద్రబాబు నాయుడు నాయక త్వంలో కూటమి ప్రభుత్వం సమర్థవంతంగా పనిచేస్తోందన్నారు. రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని అభివృద్ధి, సంక్షేమం, మౌలిక వసతులకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, రాబోయే రోజుల్లో నవ్యాంధ్రప్రదేశ్‌ను మరింత అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిదిద్దే దిశగా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వం ముందుకు సాగుతుందని తంగిరాల సౌమ్య ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని, ప్రజల ఆశీస్సులతో నందిగామను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# యస్.ఆర్.ఆర్. జిల్లాపరిషత్ హైస్కూల్లో నియోజకవర్గ స్థాయి వాలీబాల్ సెలక్షన్స్..





**నూజివీడు,జూలై 30 (వార్తాప్రభ) :** ఏలూరు జిల్లా నూజివీడు మండల పరిధిలోని యస్.ఆర్.ఆర్. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అమరావతి ఛాంపియన్‌షిప్‌లో భాగంగా నియోజకవర్గ స్థాయి వాలీబాల్ ఎంపిక పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మున్సిపల్ కమిషనర్ కె. పీరయ్య వాలీబాల్ కోర్టును ప్రారంభించారు. అనంతరం కమిషనర్ క్రీడాకారులను పరిచయం చేసుకుని, వారితో కాసేపు వాలీబాల్ ఆడి ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నూజివీడు నియోజకవర్గ స్థాయి సెలక్షన్స్ లో ఎంపికైన క్రీడాకారులు జిల్లా స్థాయి–ంలో ప్రతిభ చాటి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నూజివీడు నియోజకవర్గ ఇన్చార్జి అన్నామణి మాట్లాడుతూ... ఈ రోజు అండర్–17, అండర్–23 విభాగాల్లో క్రీడాకారులకు ఎంపిక పోటీలు నిర్వహించామని, ఇక్కడ ఎంపికైన ప్రతిభావంతులు రాబోయే జిల్లా స్థాయి పోటీల్లో నియోజకవర్గం తరఫున ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు వల్లభనేని పద్మ మాట్లాడుతూ... తమ పాఠశాల తరఫున విచ్చేసిన క్రీడాకారులకు, అధికారులకు అన్ని రకాల వసతులు, సౌకర్యాలు ఏర్పాటు చేశామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు నాగరాజు, లక్ష్మి, బాలభాస్కర్, రవీంద్ర, సుగుణ రావు, శివ నాగేంద్రం, సుకుమార్, ఆలీఖాన్, వనజ, స్వప్న, నాగేశ్వరరావు, రాణి, సరళ, ప్రభాకర్, వాసు, సతీష్, అన్నపూర్ణ, హేమ, నారాయణ, శ్రీహరి, ఉమామహేశ్వరి, సాయి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు కమాండ్ కంట్రోల్ కేంద్రానికి రూ.10 లక్షల విరాళం

**● దీపక్ నెక్స్ జెన్ యాజమాన్యాన్ని అభినందించిన జిల్లా ఎస్ పి విద్యాసాగర్ నాయుడు**



**హనుమాన్ జంక్షన్, జూలై 30 (వార్తాప్రభ) :** మచిలీపట్నంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేస్తున్న జిల్లా కమాండ్ కంట్రోల్ కేంద్రం అభివృద్ధికి బొమ్ములూరుకు చెందిన దీపక్ నెక్స్ జెన్ ఫీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ తన సంస్థ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధుల నుంచి రూ.10 లక్షలు విరాళంగా అందించింది. హనుమాన్ జంక్షన్ పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ లొద్దాని రమేష్ చేసిన విజ్ఞప్తికి స్పందించిన సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ అడుసుమిల్లి వెంకట సుబ్రహ్మణ్యం, కమాండ్ కంట్రోల్ కేంద్రంలో యాక్టివ్ ఎల్ఈడీ స్క్రీన్ల కొనుగోలు కోసం ఈ నిధులను మంజూరు చేశారు. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ అడుసుమిల్లి చైతన్య వాసు (మున్నా బాబు) గురువారం మచిలీపట్నంలో జిల్లా పోలీసు సూపరింటెండెంట్ వి. విద్యాసాగర్ నాయుడును కలిసి రూ.10 లక్షల చెక్కును అందజేశారు. ఆధునిక సాంకేతిక సదుపాయాలతో జిల్లా కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని మరింత బలోపేతం చేయడంలో ఈ విరాళం ఉపయోగపడుతుందని ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు తెలిపారు. పోలీసు శాఖ ఆధునికీకరణకు ప్రైవేటు సంస్థలు సీఎస్ఆర్ నిధుల ద్వారా అందిస్తున్న సహకారం అభినందనీయమని పేర్కొంటూ దీపక్ నెక్స్ జెన్ ఫీడ్స్ సంస్థ యాజమాన్యాన్ని ఆయన అభినందించారు.

# ఏవో పై మండిపడ్డ - ఎమ్మెల్యే బోడె



**కంకిపాడు,జూలై 30 (వార్తాప్రభ) :** రైతులు సమస్యలతో నా దగ్గరికి వచ్చేలోపు మీరు సమస్యలు తెలియచేయాలంటూ వ్యవసాయ శాఖ అధికారి పై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే బోడె ప్రసాద్ కంకిపాడు మండలం, గొడవర్రు గ్రామంలో విద్యుత్ పనులు ప్రారంభోత్సవానికి వచ్చిన ఎమ్మెల్యే బోడె ప్రసాద్ దృష్టికి స్థానిక రైతులు ఎరువులు సమస్య ఉందని, సకాలంలో అందట్లేదని వ్యవసాయ శాఖ అధికారికి చెప్పిన పట్టించుకోవటం లేదని తెలియజేశారు. రైతుల సమస్యలు ఉంటే ముందుగా నా దృష్టికి తీసుకురావాలని వ్యవసాయ శాఖ అధికారి పై ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులను ఇబ్బంది పెట్టకుండ వారికి కావాల్సిన ఎరువులు అందే విధంగా చూడాలని సూచించారు. రాష్ట్రంలో ఎరువులు కొరత లేదు, రైతులు ఆందోళన చెందనవసరం లేదని తెలిపారు.

# ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన సద్వినియోగం చేసుకోండి

**-మండల వ్యవసాయ అధికారి ఎం .శ్రీధర్**



**కోడూరు, జూలై 30 (వార్తాప్రభ) :** కోడూరు మండల పరిధిలోని ఉల్లిపాలెం మరియు పిట్టల్లంక గ్రామాలలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) భాగంగా వరిలో యాజమాన్య పద్ధతులపై రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు ప్రధానంగా ఖరీఫ్ 2026 కు సంబంధించి ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన పథకం క్రింద పంటల భీమా ప్రవేశ పెట్టడం జరిగిందని,వరి పంటకు ఎకరాకు రూ.830/- కట్టి ఇన్సూరెన్స్ నమోదు చేసుకోవాలని. కాలువ నీరు, మరియు వర్ష బావ పరిస్థితులను బట్టి మాత్రమే ఖరీఫ్2026–2027 పంట పనులు చేపట్టాలని, ప్రత్యామ్నాయ పంటలుగా వేసే విధంగా రైతులు ఆలోచన చేయాలని,ఒకవేళ పంట నష్టం వస్తే, వరి ఎకరాకు రూ.41500/– వరకు నష్ట పరిహారం పొందే అవకాశం ఉందని, ఈ ఖరీఫ్ 2026 లో పంట రుణాలు తీసుకున్న రైతులు, మీ బ్యాంకు లోను, కామన్ సర్వీస్ సెంటర్ లో( సి ఎస్ సి) లో నునమోదు చేసుకొనవచ్చును అలాగే పంట రుణాలు పొందని రైతులు , మీసేవ సెంటర్లలోను లేదా రైతు సేవా కేంద్రంలోను నమోదు చేసుకొనవచ్చు అని తెలిపారు ఈ పద్దతులలో కచ్చితంగా ఈపంట నమోదు చేసుకుంటేనే, నష్టం వాటిల్లి నప్పుడు, నియమనిబంధనలు బట్టి పరిహారం సొమ్ము జమ అవుతుందని ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన పథకం నమోదుకు చివరి తేదీ వరి పంటకు 15.08.2026 వరకు గా నిర్ణయించడం అయినదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు రైతులు పాల్గొన్నారు.

# మారుతున్న కాలానికి అనుగుణంగా గర్భిణీ బాలింతలు తగు జాగ్రత్తలు తీసుకోవాలి - డా. గోర్జి రమ సత్య





**గుడివాడ,జూలై 30 (వార్తాప్రభ) :** గుడివాడ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గర్భిణీ స్త్రీలు, బాలింతలకు పోషకాహార అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆమె పాల్గొని డా గోర్జీ రామ సత్య ప్రసంగించారు. స్థానిక నాగవరపాడు అప్పర్ ప్రైమరీ పాఠశాలలో గర్భిణీ స్త్రీలు, బాలింతలకు పోషకాహార అవగాహన కార్యక్రమంలో డా. దివ్య మాట్లాడుతూ ప్రస్తుత కాలమాన పరిస్థితులను బట్టి ఆహార నియమాలను పాటిస్తూ తల్లికి, శిశువుకు అవసరమైన విటమిన్లతో కూడిన మందులు వాడుకుంటూ, పోషక విలువలో ఆహారాన్ని తీసుకోవాలన్నారు. ప్రోటీన్, కార్బోహైడ్రేట్, విటమిన్లు, ఖనిజాలు, జీర్ణ క్రియకు సహాయపడే పీచు పదార్థాలు అనగా కూరగాయలు, పండ్లు, తృణదాన్యాలను తప్పనిసరిగా వాడాలి అన్నారు. అవగాహనలో పాల్గొన్న గర్భిణీ బాలింతలకు పప్పు ఉండలు, పాలు, గుడ్లు, రసుకులతో కూడిన కిట్లను పంచారు. రోటరీ అధ్యక్షులు గుళ్లపల్లి కిరణ్ బాబు, కార్యదర్శి గండు నరేష్, కోశాధికారి కొల్లి శ్రీనివాసరావు, రొటేరియన్లు డా. గోర్జి పృధ్వి, అడుసుమిల్లి సుబ్రమణ్యం, ఏ జే ప్రసాద్, బాలవికాస అభివృద్ధి ప్రాజెక్టు ఇన్చార్జి అధికారి ఏ. జయంతి అంగన్వాడీ ఉపాధ్యాయినులు వాణిశ్రీ, వి దివ్య, ఎస్ సక్కుబాయి, ఎస్ మాలతి తదితరులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188